# భగవాన్ శ్రీ సత్యసాయిబాబా సూక్ష్మరూప సందేశాలలో ఆణిముత్యాలు

అనువాదం

**ఉల్లగంటి వాణిశ్రీ**

ఆంగ్ల మూలం

**Lord Satya Sai Baba speaks from His Light Body Selected Messages**

Channeled by

**Catherine Kapahi**

**లార్డ్ సత్యసాయిబాబా స్పీక్స్ ఫ్రమ్ లైట్ బాడీ వాల్యూం 1**
భగవాన్ శ్రీ సత్యసాయిబాబా సూక్ష్మరూప సందేశాలలో ఆణిముత్యాలు


**ప్రచురణకర్త**
శ్రీ సత్యసాయి ప్రేమామృత ప్రకాశన, బి 103, సాయిసన్నిధి, సత్యసాయిగ్రామ
ముద్దనహళ్ళి – చిక్కబళ్ళాపూర్ జిల్లా, కర్నాటక – 572101 – భారతదేశం



| మూలం | తెలుగు అనువాదము | రూప నిరూపణ–పర్యవేక్షణ |
|---|---|---|
| **కేథరిన్ కపాహి** | **ఉల్లగంటి వాణిశ్రీ** | **ఉల్లగంటి రఘుకుమార్** |

**సంకలనం**
**పందూరి విజయలక్ష్మి**


**భక్తిపూర్వక సమర్పణ**
**శ్రీమతి వాడపల్లి శారదాదేవీ కృష్ణమోహన్**


ఈ అనువాదం యొక్క సర్వహక్కులు ప్రచురణకర్తవి మాత్రమే. ప్రచురణకర్త నుండి వ్రాతపూర్వక అంగీకారం లేకుండా ఈ ప్రచురణలో ఏ భాగం అయినా ఏ రూపంలోనైనా ఏ విధముగా అంటే ఎలక్ట్రానిక్, ఫోటోగ్రాఫిక్ లేదా ఫోటోకాపీతో గానీ ఇంకా ఏ ఇతర విధానాలలో కానీ పునరుత్పత్తి చేయకూడదు. సమీక్షకులు ఈ గ్రంథములోని సూక్తుల వరకు ఉదహరించుటకు మాత్రము అవకాశము కలదు.



ముద్రణ:
Sai Print House
No 64, Mettu Street,
Vadapalani Chennai 600026

ఈ భువిపై నేను కాంతిరూపంలో ఉన్న ఆరు సంవత్సరాలలో ఎవరైతే నా సత్య వచనముల కోసం ఆర్తితో ఎదురుచూస్తున్నారో, ఎవరైతే తాము జ్ఞానోదయం పొందటంలో సహకరించే నిగూఢ సత్యతత్వాన్ని ప్రతిబింబించే నా సందేశాలతో స్ఫూర్తినొందగలరో వారంతా ఆత్మజ్ఞాన సాధనలో నా ప్రబోధతో స్పందించి కాలమును సద్వినియోగం చేసుకుంటారని భావిస్తూ, ఈ విధంగా మీతో సంభాషించగలుగుతున్నందుకు అత్యున్నతమైన ఆనందమును అనుభవిస్తూ నా ప్రబోధాత్మక సందేశాలను ప్రారంభిస్తున్నాను.

భగవాన్ సత్యసాయిబాబా



# ఉపకారస్మృతి

ఓం శ్రీ సాయిరాం. నాకు అత్యంత ప్రియమైన సద్గురువు, దైవం అయిన సత్యసాయిబాబా దివ్య పాదపద్మసన్నిధికి ప్రేమపూర్వక నమస్కారములను సమర్పిస్తున్నాను. వారి కరుణాపూర్ణ సందేశాలను, వాత్సల్య భరిత ఆశీర్వచనాలను వారి అనుగ్రహం వలన సాధనమై అందుకొనే మహద్భాగ్యమును పొందినందుకు, ఈ జన్మలోనే ప్రపంచమంతటా ఉన్న ఎందరో సాయిభక్తులకు స్వామిసారధ్యంలో జ్ఞానోదయం, ఆత్మవిముక్తి కలిగేలా సహకరించగలిగినందుకు, అటువంటి జిజ్ఞాసతో ఉన్న భక్తులకు భగవంతునికి మధ్యవర్తిగా మారి మన్ననలందుకోగలగినందుకు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారికి నా హృదయపూర్ణ ప్రేమతో కృతజ్ఞతలు తెలియజేసుకోవాలని కోరుకుంటున్నాను. ప్రత్యక్ష దైవము అయిన భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారు తన నిత్య, సత్య, నిర్గుణ చైతన్యంతో కొన్ని సంవత్సరాల నుండి అద్భుతమైన స్ఫూర్తినందిస్తూ, నాకు శక్తిని కలిగిస్తూ, నాలోని చైతన్యానికి దివ్యత్వాన్ని కలిగించి ఉన్నత స్థాయికి చేర్చుతూ, సూక్ష్మరూప దర్శనంతో భగవంతుని గుర్తించేలా చేస్తూ, భగవన్నిరూపణా ప్రచారానికి నాకు అవకాశం ఇస్తూ నన్ను కరుణిస్తున్నారు. ఈ వాల్యూమ్ 1లో ప్రతి పదమూ వారి ప్రసాదమే. నేను ఒక సాధనముగా వారి దివ్యసందేశాలను స్వీకరించి అక్షరగ్రస్తం చేస్తున్నాను కానీ కర్త స్వామియే. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారిలో నా ఆత్మ లీనమై పరమాత్మ భావనలో తల్లీనమై, ఆ దివ్యచైతన్యంలో మమేకమైపోతూ, ఆ పరమాత్మ శక్తిపాతాన్ని అనుభూతమవుతూ ధన్యమవటమన్నది నాకు భగవత్ప్రసాదముగా కలిగిన అపూర్వ అవకాశంగా భగవదనుగ్రహముతో కావిస్తున్న దివ్య సాధనగా నేను భావిస్తున్నాను.



# విషయ సూచిక


1. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా తన సూక్ష్మరూప సాక్షాత్కారం మూలంగా భక్తులకు కలిగిన సంశయాలను, సందిగ్ధతలను ఉద్దేశించి సంభాషించుట 09
2. వినూత్న సాధన 51
3. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా తన గురించి తన భక్తులకు ఏమని చెప్పాలని అభిలషిస్తున్నారు? 75
4. ప్రియమైన బాబా వారికి ప్రీతి కలిగించి హృదయంలోనుండి ఆత్మపరంగా పరమాత్మ సాయిలో లీనం చేసే వివిధ విధానాలు 85
5. భగవంతుని అవ్యాజప్రేమ లక్షణాలు 103
6. నా భక్తులతో హృదయసంబంధ బాంధవ్యం 117
7. మీరు నాతో ఆత్మ శోధన సాధనలో పరిపూర్ణత సాధించడానికి తెలుసుకొనవలసిన విషయాలు 131
8. ఆత్మశోధన సాగించటానికి మరిన్ని మార్గాలు 141
9. ఆత్మసాధనలో, స్వాత్మశోధనలో ఇతర భక్తులకు సహాయపడవలసిన మార్గదర్శక విధానాలు 157



# 1

# భగవాన్ శ్రీ సత్యసాయిబాబా
# తనసూక్ష్మరూప సాక్షాత్కారం మూలంగా
# భక్తులకు కలిగిన సంశయాలను, సందిగ్ధతలను
# ఉద్దేశించి సంభాషించుట



## 1

నా భక్తురాలైన కేథరిన్ ద్వారా మరలా మీతో సంభాషించే సమయం వచ్చియున్నది. నా సేవ చేయవలెనని ఆమె ఎంతో ఉత్సుకతతో ఎదురుచూస్తున్నది. మరలా తనని ఒక సాధనముగా ఉపయోగించుకోవడానికి కేథరిన్ అంగీకరించినందులకు తనకు నా కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను. నేను కొందరితో సంభాషిచవలసి ఉంది. వాళ్ళు తమ హృదయవాసిగా ఉన్ననా వాణిని వినలేని స్థితిలో ఉన్నారు. ఇంకొక కారణమేమిటంటే నా ఆధ్యాత్మికోద్యమములో రెండు ముఖ్య అంశాలున్నాయి. మానవజాతి మనోకంధరాలను దీప్తివంతము చేయటము, వారంతట వారే ఆత్మశోధన ద్వారా వారి నిత్యత్వమును, అమృతత్వమును గుర్తించేలా చేసి భువిలో ఉన్నపుడే వారిలోని దివ్యతను సాధన ద్వారా, అభ్యున్నతి ద్వారా ఆత్మసాక్షాత్కారపు వేదికపై పరిపూర్ణంగా దర్శింపచేయటము. ఈ రెండింటి మధ్య ఉన్న అవరోధములను అగాధములను మూసివేసి జ్ఞానద్వారములు తెరిచి విశాలవిశ్వప్రేమమందిరం లోనికి ప్రవేశించేలా చేయటం. వివరంగా చెప్పాలంటే–

1. స్వామి మహాసమాధి మూలంగా భక్త హృదయాలకు కలిగిన మనోవేదనను మాయం చేయటము.
2. వారిని అంతర్గతంగా ఉన్నతస్థానానికి తీసుకొనిపోయి వారంతట వారే యదార్థమును తెలుసుకొనేలాచేసి భూమి మీద ఉన్నపుడే తమలోని దివ్యత్వాన్ని అనుభూతము గావించుకునేలా చేయటం.

ఈ రెండు అంశాల గురించి భక్తులకు అవగాహన కలిగించి విపులంగా వివరించే ప్రయత్నము కావిస్తూ సూక్ష్మరూపం ద్వారా సాయిభక్తులందరికీ స్వాంతన కలిగేలా చేసి వారందరి సాధనను కొనసాగింపచేయటం. తద్వారా అంచెలంచెలుగా ఆత్మదర్శనం కావించటం. ఈ రెండు మహత్తర అంశాల మధ్య దూరం స్వామి సూక్ష్మరూపం ద్వారా అందించే సందేశాల ద్వారా క్రమక్రమంగా తగ్గిపోయేలా చేయటం నా పునఃదర్శన కార్యక్రమంలో ప్రధానలక్ష్యముగా మీరంతా తెలుసుకోవాలని నా కోరిక.

నా అవతార కార్యక్రమంలో మొదటి ఎనభై అయిదు సంవత్సరములు ఒక భాగమై ఉంటే, తదుపరి పదకొండు సంవత్సరములు రెండవ భాగముగా చేరి నా తొంబదిఆరేళ్ళ

జీవనచరిత్రలో నా ఆశయదీక్షకు ప్రాకారంగా నిలువబోతున్నాయి. మానవజాతి మనోస్థితిని దివ్యత్వపు అంచులకు చేర్చేలా చేయటానికి, ఈ తొంబదిఆరు సంవత్సరములలో గడచినకాలంలో కానీ రాబోయే పదకొండు సంవత్సరములలో కానీ నిరంతరకృషి చేస్తూ నా అవతారధ్యేయమును సంపూర్ణంగా నెరవేర్చుడానికి బహుముఖప్రయత్నం కావిస్తున్నాను. అజ్ఞానదృక్పథం మూలంగా ఎవరైతే వారిని భౌతికదేహముగా భావించుకొని కారణదేహమును ఉపాధిగా చేసుకొని, భ్రాంతిలో బ్రతుకు సాగిస్తూ ఉంటారో వాళ్ళు నన్ను కూడ మనోకల్పిత భావనాధార దేహమని భ్రమించి, నా దేహము భౌతికజగత్తు నుండి నిష్క్రమించినదన్న భావనలో ఉన్నారు. నేను దేహమును కాదు దేహినన్న యదార్థము నెరుగక వారందరూ నేను నా అవతారదీక్షను నూత్నప్రదేశములో విభిన్నపథంలో కొనసాగింపలేననుకొంటున్నారు. నేను సర్వాంతర్యామినైనప్పటికీ, సర్వకాలాలలో కర్మలకు సాక్షీభూతుడనైనప్పటికీ, అమరుడనైనప్పటికీ ఇంకనూ సత్యసాయిబాబారూపంలో భౌతికంగా నన్నుదర్శించుకొన్నారు కాబట్టి చాలామంది మహాసమాధి అనంతరం నేను భువి నుండి దివికి చేరిపోయానని విశ్వసిస్తున్నారు. ఇటువంటి అజ్ఞానజనితమైన మనోభావాలతో అపరిమితమైన నా ఆకృతికి, పరిమితుల కందని నా ప్రకృతికి పరిమితులను ఆపాదించాలనుకుంటున్నారు. అయినా నా సంకల్పానుసారం ఎప్పుడు ఎక్కడ ఎలా నన్ను సృష్టించుకోవాలంటే అలా అక్కడ నేను ప్రత్యక్షం కాగలను. మీరు నన్ను విశ్వసిస్తే సంపూర్ణంగా విశ్వసించండి. నా సంకల్పం దివ్యసంకల్పం. నా ఇచ్ఛాశక్తిని ఎవ్వరూ ఎదిరించలేరు. ఏవిధముగా సత్యసాయిబాబా వినూత్నపథంలో నూతనప్రదేశములో తన అవతారదీక్షను కొనసాగించగలరు అని ప్రశ్నించేవారు నన్ను బలంగా నమ్మినవారు కారు. వాళ్ళు నన్ను గురించి పూర్ణంగా తెలుసుకున్నవారు కాదు. నా దారిలో రావాలనుకున్నవారు కాదు.

వారి మనస్సు వాళ్ళని ఎలా నడిపిస్తున్నదో ఆ విధంగా అహంకారపూరితమైన మనసుతో చరిస్తూ మనసుకు నచ్చినట్లు వాళ్ళు ప్రవర్తించెదరు. అహంభావమయమైన మనసు దివ్యమైన బుద్ధిసందేశాన్ని లక్ష్యపెట్టకుండా ఉంటుంది. కావున వాళ్ళు సత్యసాయిబాబా సత్యతత్వమును కానీ భారతదేశం మొదలు సర్వప్రపంచములో కొనసాగవలసిన స్వామి నిరంతర దీక్ష గురించి కానీ అణుమాత్రమైనా అవగాహన లేనటువంటివారని చెప్పవచ్చును. కొందరి అహంకారం వాళ్ళను నిత్యసత్యాలను గురించి

తెలుసుకోనీయక, భౌతికవిషయముల గురించి వారికి ఉన్న కోరికలు, వాళ్ళ సంరక్షణ మాత్రమే దృష్టిలో పెట్టుకునేలా చేస్తోంది. వారి అహం వల్ల సత్యాన్ని ఎరుగక ప్రత్యక్ష సాక్ష్యాలను ఖండిస్తూ వారంతట వారే స్వయంనిర్ణయాలు చేస్తూ అపూర్వ సత్యస్వరూపమును అవగతం చేసుకోలేని పరిస్థితిలో ఉంటారు. నా భౌతికశరీరము ప్రశాంతినిలయము నందు మహాసమాధి పొందినప్పటికీ నేను నా సూక్ష్మరూపంతో ఇప్పటికీ చైతన్యంతోనే ఉన్నాను. భువిపైనున్నవారిలో కొద్దిమంది మాత్రమే ఈ విషయమును తెలుసుకొని ఉన్నారు. చాలామంది భక్తులు నేను శాశ్వతముగా ఎక్కడికో వెళ్ళిపోయానని భావిస్తున్నారు. నేను ఎక్కడికీ వెళ్ళిపోలేదు. నేను ఎప్పటివలెనే ఇప్పటికీ నా అవతారకార్యక్రమం కొనసాగిస్తూనే ఉన్నాను.

కేథరిన్, నరసింహమూర్తి, మధుసూదన్, ఐసాక్ టిగ్రెట్ ఇంకా చాలా మంది నా స్వరాన్ని వింటూ నా సన్నిధిని అనుభూతమౌతూనే ఉన్నారు. వారు నాపై ప్రేమ కలిగి ఉండి నాకు శరణాగతి చేసి నన్నే ప్రత్యక్షదైవముగా భావిస్తున్నారు. 2014లో కొడైకెనాల్లో మొట్టమొదటిసారిగా నేను సూక్ష్మరూపంతో నా అస్థిత్వాన్ని ప్రకటించినప్పుడు ఎంతోమంది ముందుకు వచ్చి నా నిరంతర భక్తోద్ధారణదీక్షలో భాగస్వాములై మానవజాతి చైతన్యాన్ని దివ్యస్థితి వైపుగా మరల్చి ఆత్మోన్నతి కలిగించటంలో పరిపరివిధములుగా సహకరించి నా అనుగ్రహము పొందుతున్నారు.

2

నా మహాసమాధి అనంతరం ఎటువంటి సంఘటనలు జరిగినాయో మీకు వివరించాలని ఉంది. మీలో ఎవరైతే కేథరిన్ ద్వారా వెలువడిన నా చరితా సంచయమును చదివినారో వారందరికీ నేను మొదట భౌతికరూపంలో నా అవతారదీక్షను పునఃప్రారంభించాలని దీర్ఘంగా ఆలోచించానన్నది విదితమే. ఒకవేళ నేను భౌతికఆకృతిలో మరలా దర్శనమిచ్చినచో ఆత్మసందర్శనానికి నా భక్తులు అర్హతను సంపాదించగల స్థితిని పొందలేకపోవటమేకాక ఆత్మోన్నతి సాధించలేరన్న సంగతి నాకు తెలుసు. అందువలన భౌతిక స్వరూపంతో సాక్షాత్కరించటానికి నేను అంగీకరించలేకపోయాను. అంతేకాక నా సత్యసాయి అవతారదీక్షను సూక్ష్మరూపం ద్వారా పునఃప్రారంభింపచేయాలని

సంకల్పించినాను. కొందరు భక్తులు మాత్రమే సూక్ష్మరూపంలో ఉన్న నన్ను తిలకించగలుగుతున్నారు. నా వాక్కును వినగలుగుతున్నారు. వాళ్ళు కొద్దిమంది మాత్రమే అయిననూ నాకు పూర్ణ శరణాగతి చేసి, నాపై భక్తి కలిగి ఉండటమే కాక, నా అవతారదీక్షపై దృష్టిసారించి నాకు సంపూర్ణంగా అంకితమైనారు.

ఈ విధముగా 2014లో కొడైకెనాల్ యందు అంకితహృదయులైన కొద్దిమంది భక్తులతో నా అవతారదీక్షను పునఃప్రారంభము కావించినాను. నా భక్తోద్ధారణ దీక్షను కొనసాగించదలచినానని ఆ భక్తులకు తెలియజేసినాను. కొన్ని అద్భుతకార్యములను సాధించటానికి వారు సహకరించాలని ప్రబోధ చేసినాను. నా మాటలను వారంతా శ్రద్ధగా ఆలకించినారు. నా సూక్ష్మరూపాన్ని భక్తితో వీక్షించుకొన్నారు. నేనే తిరిగివచ్చానని మనస్ఫూర్తిగా విశ్వసించినారు. కొత్త ప్రణాళికలు రూపొందినాయి. ఆ సమయంలో కొడైకెనాల్లో ఉన్న ఆత్మీయభక్తులు నిరంతరం శ్రమించి, నా అవతార దీక్ష కొనసాగటానికి నేను రూపొందించిన ప్రణాళికలకు అనుగుణంగా నా సంకల్పానుసారం వర్తించి భారతదేశంలోనే కాక ఇతర దేశాలలో కూడా నాఅవతారకార్యక్రమాలు సఫలీకృతమయ్యేలా దీక్ష పూనారు. ఈ విధంగా నా సూక్ష్మరూప ప్రకటన గురించి జరిగిన సమావేశం, కొడైకెనాల్లో కాకుండా పుటపర్తిలోని ప్రశాంతినిలయంలోజరిగిఉంటే ఎలా ఉండేదో ఒకసారి ఊహించండి. పవిత్రతకు ఆలయమైన ప్రశాంతినిలయంలో హఠాత్తుగా ఆకస్మిక ఆందోళనలు కలిగించి ఉండేది. అటువంటి అశాంతిమయసంఘటనలు ప్రగాఢ శాంతినిలయమైన ప్రశాంతినిలయంలో జరగడమన్నది నాకు ఆమోదయోగ్యం కాదు. ఇప్పటికీ చిన్న చిన్న భక్త బృందాలలోని కొందరి మనసులలో కొంత అశాంతి కలిగిననూ, ప్రశాంతినిలయంలో చాలావరకు నా సూక్ష్మరూపం గురించిన వార్త వెలువడిన తరువాత స్థిరచిత్తంతో నన్ను విశ్వసిస్తూనే ఉన్నారు. ఈ విధముగా జరిగిన అనూహ్య సంఘటన కూడా నా పథకమే ఉన్నది.

వివిధ సత్యసాయిసంఘాలలో నా భక్తులందరికి శాంతి కలిగించాలన్న సంకల్పంతోనే నా ప్రణాళికలో ఇటువంటి ఘట్టాన్ని ప్రవేశ పెట్టాను. ప్రశాంతి నిలయం పవిత్రమైన స్వర్గప్రదేశంగా సర్వదా నిలిచి ఉండాలని ఎటువంటి అశాంతులకు, సందిగ్ధతలకు చోటీయక భక్తులందరికీ శాంతి నిలయమై ఈ ప్రశాంతినిలయంలోనే కాక పుటపర్తిలోని అన్ని ప్రదేశాలలో ప్రశాంతి నెలకొని ఉండాలన్నది నా తపన. ఈ పవిత్ర

ప్రశాంతినిలయ పరిసరాలలో ఎటువంటి అభిప్రాయ భేదాలు భక్తులలో కలగకూడదన్నది నా ఆకాంక్ష. భక్తులందరూ ఆరాధించే నా భౌతిక శరీరమును ఎటువంటి భగవంత భక్త అవినాభావ సంబంధములకు కట్టుపడకుండా వదలివైచి ఈవిధంగా నా లోకోద్ధరణ ఉద్యమంలో ఒక నూతనశకమును ఆరంభించుతున్నాను. నా భౌతికదేహమును వీడగానే నేను వెనువెంటనే ముద్దనహళ్ళి నూతన మందిరంలోనే నేను దేహిగానే నా సూక్ష్మరూపంతో నివాసం ఏర్పరచుకున్నానని చాలామంది భక్తులు తెలుసుకొన్నారు. నేను సూక్ష్మరూపినై ఉన్నానని అనుభూతమైనారు కాబట్టి గుంపులుగుంపులుగా భక్తులు ప్రశాంతినిలయం నుండి గురువారపు భజనలకు తామరతంపరగా విచ్చేస్తున్నారు. నా ప్రియమైన భక్తుడు శ్రీ నరసింహమూర్తి ఇంచుమించు ప్రతిరోజు నా నుండి వచ్చిన సూచనలను శిరోధార్యంగా భావించి భక్తి శ్రద్ధలతో విధేయతతో గ్రహించటమే కాకుండా అక్షరాలా పాటిస్తూ నేను సంకల్పించిన కార్యక్రమములు కార్యరూపందాల్చేలా శ్రమిస్తున్నాడు. నేను 2014లో కొడైకెనాల్లో కాంతిదేహంగా నా నిజరూపప్రకటన కావించక ముందునుండే మా సంభాషణా కార్యక్రమములు నిత్యమూ జరుగుతూ ఉండేవి.

2014, 2015 లో నా అవతార దీక్షా కార్యసాధన చాలావరకు సఫలీకృతం అయినప్పటికీ, ప్రారంభం నుండియే కొద్దిమంది మాత్రమే ఈ సూక్ష్మరూప సాన్నిహిత్యం గురించి అవగాహన కలిగి ఉన్నారు. అయినప్పటికీ నా దీక్ష కాంతిమయదేహంతో కొనసాగింపబడుట అన్నది విశేషంగా ప్రాచుర్యాన్నిపొందింది. నా సంకల్పానుసారము ఇప్పుడు వేలాది భక్తులు ప్రపంచములో అన్నిప్రదేశముల నుండి ఈ నా అవతార దీక్షాకార్యక్రమములలో పాల్గొంటున్నారు. సమాజమును దివ్య స్థితికి తీసుకొనిపోవుటకు నేనిచ్చిన పిలుపునందుకొని తమదాక వచ్చిన ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేయటానికి ఆత్మస్వరూపులెందరో ముందుకు వచ్చేకొద్దీ నా అవతార దీక్షా కార్యక్రమములు అంతకంతకూ విస్తరిస్తూ నా జనోద్ధరణ ఉద్యమం క్రమక్రమంగా ఆత్మోన్నతి దిశలో జీవాత్మలను నడిపిస్తూ వారిని చైతన్యవంతం చేస్తున్నది.

3

మీరు పరిశీలించి చూసినట్లైతే భగవంతుని ప్రణాళికలు సదా నిష్కామ హృదయంతో రూపొందటమే కాక మానవజాతి సమస్తానికి శ్రేయోదాయకమై ఉన్నట్లుగా తెలియగలదు. మానవులు వాళ్ళు అర్థం చేసుకోలేని విషయాన్ని గురించి విశ్లేషిస్తూ వాళ్ళకున్న సామాన్య దృక్పథంతో, పరిమిత దృష్టితో నిర్ణయిస్తూ తప్పులు పట్టటానికి మార్గాలు వెదుకుతూ విమర్శిస్తారు. భక్తులు నిజమైన భక్తులైతే ఈ విధముగా చేయకూడదు. నేను ఇదివరకు చెప్పినట్లుగా నిజమైనభక్తులు ఎల్లప్పుడూ భగవంతునితో కూడి ఉంటారు. దేహము చిత్తము అహంకారము అనే ఆవరణలలో చేరి భక్తులుగా చలామణీ అవుతున్న కొందరు వ్యక్తులు శరీరభ్రాంతి మూలంగా తమని తాము దేవునికంటే వేరుగా భావించుకొని తమ స్వరూపమును తాము తెలుసుకోలేని పరిస్థితిలో ఉన్నవారు సత్యసాయిబాబా హృదయమును కనుగొనలేరు. గత డెబ్బది సంవత్సరాలుగా నా మాటలను వింటూ ఉన్నవాళ్ళు సత్యసాయిబాబా మనసులోని ఆలోచనలను సంపూర్ణంగా తెలుసుకున్నామనే భావిస్తారు. నిజమే. ఏవిధముగా సత్యమును గ్రహించవలెనన్నది అనేక విధానములతో నేను వివరించాను. ఆనాడు, ఈనాడు నేను చేసిన బోధలు మీ దివ్యమైన ఆత్మప్రకృతిని మీరు గ్రహించుకోవాలన్న తపనతో మీకోసం చేసిన ప్రబోధాలేయని మీరు తెలుసుకొని తీరాలి.

ఏమైనప్పటికీ సత్యసాయి మనస్స్వరూపము అనంత విశ్వమంతటినీ ఆక్రమిస్తూ గత దిగంతాలకు చేరుకోవటమే కాక భవితవ్య హర్మ్యాల హద్దులను దాటి ప్రయాణించగలదు. ఏ ఒక్కరూ కూడా సత్యసాయిబాబా అను నామముతో ఉన్న ఆకృతి యొక్క జీవితకాలమును 85 సంవత్సరాలుగా పరిమితం చేయలేరు. నామములన్నియు నావే అని, అన్ని ఆకారములలో ఉన్నది నేనేనని నేను అనేక పర్యాయములు మీకు వివరించాను. స్వయంనిర్ణయాలకు పరిమితమైపోయిన నీ మస్తిష్కము వలన నన్ను నువ్వు అర్థం చేసుకోలేవు. నన్ను నీవు తెలుసుకోవాలంటే నాలో నీవు అంతర్భాగం కావలిసిఉంటుంది. సత్యసాయి అన్నటువంటి మానవజీవి 1926 నుండి పుటపర్తిలో నివసించి 2011లో మహాసమాధి అయినట్లుగా నీవు విశ్వసించినట్లయితే ఇప్పుడు నిర్జీవమైపోయిన భౌతిక ఆకారముగా నాకు పరిమితులను

ఆపాదించినట్లుగా భావించవచ్చును.నేను అమరరూపుడనై ఉన్నాను. మీరు తెలుసుకోవలసిన విషయమేమిటంటే ఈ సత్యసాయిబాబా ఆకృతి భగవంతుని యొక్క ప్రకృతికి నిదర్శనమై ఉండటమేకాక శాశ్వతంగా నిలిచే అలౌకికమైన కాంతిదేహం. ఎక్కడైనా ఎప్పుడైనా ప్రత్యక్షం కాగలదు. వెలుగు కంటే వేగంగా ప్రయాణించగలదు. ఎక్కడ నేను సాక్షాత్కరించాలని భావిస్తానో ఆ క్షణమే నేనక్కడ ఉండగలను.

నేను విదేశాలకు ప్రయాణము చేయటానికి ఏర్పాటులన్నీ జరిగినపుడు నా భక్తులు విమానములో ప్రయాణిస్తున్నప్పటికీ నేను తక్షణమే ప్రయాణించబోతున్న దేశములోని గమ్యానికి చేరుకోగలను. ప్రకృతిసిద్ధమైన మార్పుల వలన నా శరీరము క్షీణించటమే కాక నా భక్తుల దుష్ట కర్మల కారణంగా రావలిసిన వ్యాధులను స్వీకరించటం మూలంగా కూడ నా భౌతిక దేహము అనారోగ్యంతో శిధిలమైపోయిన కారణముగా నా దీక్షాకార్యక్రమ నిర్వహణకు అంతరాయం కలిగింది కావున నా లక్ష్యసాధన మందకొడిగా సాగవలసివచ్చింది. నేను ఇప్పుడు నా కాంతిరూపంతో చరించటం వలన సర్వకార్యములు సమర్ధవంతంగా మెరుపువేగంతో నిర్వహించటానికి స్వేచ్ఛను కలిగిఉన్నాను. ప్రపంచమంతటా విస్తరించి ఉన్న ఎన్నో దేశాలలో ఉన్న భక్తులు సహకరించటం వలన అన్నికార్యములు చాలా వేగంగా జరిగిపోతున్నాయి.

ఎన్నో దేశాలలో భక్తులు నా దీక్షాకార్యక్రమాల విషయంలో సహకరించటం వలన నా దీక్షాకార్యక్రమాలు సక్రమంగా నిర్వహింపబడుతూ ఎన్నో ఉత్తమకార్యాలు చిరకాలంలో జరుగుతూ సఫలీక ృతం అవటం వలన నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఉచిత వైద్య సదుపాయాలు అందించే హాస్పిటల్స్, ఉచితంగా ఆధ్యాత్మికపరమైన ఉత్తమ విలువలతో కూడిన కులాతీత, మతాతీత ధర్మములతో కలగలిసిఉన్న విద్యావిధానములనందించే పాఠశాలలు, కళాశాలలు, భారతదేశములోనే కాక అనేక ఇతర దేశాలలో నెలకొల్పబడిన, క్రొత్తగా రూపు సంతరించుకోబోతున్న ఆధ్యాత్మిక కేంద్రాలయిన ఆశ్రమములు నా అవతార దీక్షతో స్పందన పొంది మానవజాతి ఆత్మోద్ధరణ ధ్యేయంగా నిర్మాణాత్మకమైన కార్యక్రమములతో నిస్వార్ధంగా సేవ చేస్తున్నాయి.

4

నేను అన్నికాలాలలో సర్వాంతర్యామిగానే ఉంటాను. ఇది ఎప్పటికీ సాధ్యమే. నిరతమూ నేను ఈ జగతిలోనే నిండి ఉంటాను. నా ప్రకృతి సమస్త లోకాలలో వ్యాప్తమై ఉంటుంది. నేను మీతో పాటు ఉండినప్పటికీ మీరు నన్ను స్మరించినంతనే నాకు మీ పిలుపు అందగానే మీ అవసరాలను గుర్తించి మీ కోరికలు తీరటానికి సహకరిస్తాను. కాబట్టి నా విషయములో పెద్దగా మార్పులు జరగలేదు. నా భౌతికశరీరం అక్కడ లేనప్పటికీ నేను సర్వాంతర్యామిని. నేను పరమాత్మగా సర్వవ్యాపిని. ఎవరైతే నా పిలుపునందుకొని సూక్ష్మరూపం ద్వారా జరుగుతున్న నా అవతారదీక్షలోని నూత్నాంశాలలో చేరిన కార్యక్రమములలో భాగము పంచుకుంటారో వారికి నేను సూక్ష్మరూపం ద్వారా నా సన్నిధి అనుభూతమయ్యేలా చూస్తాను. ఆత్మద్వారా నన్ను ధ్యానించటమంటే మరలా సత్యసాయిబాబా మనసుతో సంబంధ బాంధవ్యములు పెంచుకోవటమే అని చెప్పవచ్చును. చాలా మంది సాయిభక్తులకు ఇదియే ప్రధానలక్ష్యం కనుక వారు అంతటితో తృప్తిచెంది సమాధానపడుతున్నారు. ఇంకొక విధమైన భక్తబృందములు ఇంకా నా సంరక్షణలోకి చేరుతున్నవారు ఉన్నారు. వాళ్ళు నా సూక్ష్మరూపం ద్వారా చైతన్యవంతంగా సదా సాకారమౌతున్న నా నిరంతరదీక్షకు స్పందించి మనసారా నన్ను ఆరాధిస్తూ తమ శక్త్యానుసారము నన్ను సేవిస్తూ నా దీక్షా కార్యక్రమములకోసం పాటుపడుతున్నారు. వాళ్ళు తమను తాము ఆత్మార్పణ కావించుకుంటున్నారు. సమిష్టిగా వారు ఏవిధంగా ఉత్తమసేవలు ఏవిభాగాలలో అందించవచ్చునో నేను నిర్ణయించి వాళ్ళను ఆయా కార్యములలో నియోగిస్తున్నాను. భారతదేశంలోని, ఇంకా ఇతర దేశాలలో, క్రొత్తగా మొదలైన ప్రాజెక్ట్స్ ఈవిధంగానే మొదలైనాయి. మానవజాతి ఉద్ధరణ లక్ష్యంగా కొనసాగుతున్న దీక్ష కొరకు సాధనోపేతంగా తమని తాము ఆత్మార్పణ కావించుకొంటున్న ఈ భక్తులందరికీ నా కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను.

5

నా దీక్షను కొనసాగించేందుకు నేను ఎందువలన సూక్ష్మ రూపం ఎంచుకొనవలసివచ్చినది అనే విషయమును గురించి మీకు ఈనాడు వివరించాలని ఉంది. ఈ భౌతికదేహము చాలావరకూ నా దీక్షకు సహకరించిననూ పరిపరి విధములైన అవరోధాలను కలిగించుతూ అపరిమితమైన నా మనోదీక్షకు పరిమితులు విధించుతున్నది. ఒకప్రాంతంనుండి ఇంకొక ప్రాంతానికి ప్రయాణం చేయాలంటే, సూక్ష్మరూపంలో అయితే తక్షణమే చేరిపోగలను. భౌతికదేహము కానీ, మస్తిష్కములోని జ్ఞానకేంద్రాలు కానీ సరిగా పనిచేయనపుడు ప్రపంచపరిజ్ఞానానికి సంబంధించినంతవరకూ కార్యసాధన స్వల్పంగానే జరుగుతుంది. నేను భగవంతుడినైనపుడు ఏకారణముల వలన ఈవిధంగా జరగటానికి నేను అంగీకరించవలసి వచ్చినది? నేను తలుచుకుంటే నా సంకల్పబలం వలన సంఘటనలు వేరొకవిధంగా జరిగి ఉండేవి కదా అని మీకు సందేహం కలిగి ఉండవచ్చును. నాలో ప్రకృతిసిద్ధమైన మార్పులు కలగటానికి అంగీకరించటానికి చాలా కారణములున్నాయి. నేను ప్రకృతిధర్మాలకు సదా బద్ధుడనై ఉన్నాను. నేను భగవంతుడిని. మీలో చాలా మంది అంగీకరించకపోయిననూ మీరు కూడా భగవంతుని రూపములే. మీరు కూడా భగవత్స్వరూపములే అను సత్యమును శోధించటమనే దుర్భేద్యమైన అంతరంగ సాధన కంటే, ఆత్మరూపులైన మీరు మీకంటే భిన్నంగా ఉండే దేహబంధం వలన బాహ్య ఆవరణలతో తాదాత్మ్యం చెందటం వలన భగవంతుని భిన్న స్వరూపంగా భావిస్తూ మీతో కూడిన దేహంతో దైవారాధన చేయటం మీకు సులభంగా అనిపించి ఉంటుంది.

కాలం సమీపించినప్పుడు మీరు మృత్యువును ఆహ్వానించటమెటువంటిదో వ్యాధి పీడితమైన నా దేహవిసర్జన కూడా అదే కాలధర్మమును పాటించవలసిందే, ఎటువంటి చింత లేకుండా, ఏవిధమైన ఆరోపణలు చేయకుండా జీసస్ క్రైస్ట్ కూడా దేహత్యాగము చేసి ఉండెను. తన తండ్రి అయిన యెహోవాతో ఏకాత్మ భావనలో ఉండిఉన్న కారణంగా 'అబ్బ' అని పిలుచుకొనే ఆ దైవంతో ఐక్యం చెందబోతున్నానన్న జ్ఞానం ముందు నుండీ తనలో నిండిఉండటం చేత నిర్వికారంగా ఆ దైవకుమారుడు

భగవదైక్యం చెందటం జరిగింది. భౌతికదేహ విసర్జనమనేది మీకు నేను అందించే బోధనాంశం. కేవలం నాశీభూతమైన సంభాషణ చేసే ఒక యంత్రంగా దేహమును భావించవచ్చును. నేను ప్రశాంతి నిలయంలో భౌతికరూపంలో ఉన్నట్లుగానే పుట్టపర్తిలో ప్రశాంతినిలయం ఆశ్రమంలో కార్యక్రమములన్నీ యదావిధిగా జరుగుతున్నాయన్న విషయం మీకు తెలిసే ఉంటుంది. ఇలా జరుగుతున్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. ఎన్నో భక్త బృందాలు అనేక దేశాల నుండి ప్రశాంతినిలయం ఆశ్రమానికి విచ్చేసి తమకు భగవంతునిపై గల భక్తిప్రపత్తులను తమకు భగవద్దత్తముగా బహూకరింపబడిన కళలైన భజనతో, నామస్మరణతో, నృత్యము, నాటకము వివిధ వాయిద్యవాదనములతో తమకున్న ప్రతిభను కలగలిపి ప్రకటించుకొంటున్నప్పుడు నాకు ఎంతో సంతోషంగా అనిపిస్తోంది. నేను ఎల్లప్పుడూ వారి ప్రదర్శనలను తిలకిస్తూ, వారిని ఆశీర్వదిస్తూ ఉన్నాను.

అంతేకాక ఎవరైతే నా మాటలను వినగలుగుతున్నారో వారితో సంభాషిస్తూ ఉన్నాను. ప్రశాంతినిలయానికి నేను పిలవకుండా వచ్చినవారు ఎవరూ లేరు. నేను వారి సేవలను స్వీకరిస్తూ, వారి ప్రార్థనలను ఆలకిస్తూ తగువిధంగా ప్రతిస్పందిస్తున్నాను. నేను సర్వాంతర్యామినని, సర్వజ్ఞుడనని సర్వకర్మలకు సాక్షీభూతుడనన్న భావన మీలో బలపడటానికి తద్వారా మీలో పరివర్తన కలిగి మీరు సదా జాగరూకులై ఉంటారన్న ఆశయంతో ఈ యదార్థమును మీకు వెల్లడి చేస్తున్నాను. ఇదేవిధంగా నేను భౌతికరూపంలో ఉన్నప్పుడు కానీ భౌతికరూపంలో కాక సూక్ష్మరూపంలో ప్రస్తుతం దీక్షను కొనసాగిస్తున్నప్పుడు కూడా మీతో కలసిఉండటం జరుగుతున్నది. తుదిదాకా నా భక్తులందరితో సదా చేరిఉంటూ నా సన్నిధిని అనుభూతం కావిస్తుంటాను.

## 6

నేను మొదట వివరించినట్లుగా సూక్ష్మరూపంలో నా దీక్ష కొనసాగించడానికి అనేక కారణాలు ఉన్నాయి. నా భౌతికదేహం దీక్షాకార్యక్రమ నిర్వహణకు అంతరాయం కలిగించడం మాత్రమే కాక నా భక్తుల ఆత్మవిముక్తికి కానీ, వాళ్ళకు కలగవలసిన జ్ఞానసిద్ధి విషయంలో కానీ ఉపయోగపడని స్థితికి రావటం జరిగింది. పైగా ఎంతోకాలం ముందే నా దీక్ష పూర్తి చేయాలనే నేను నిర్ణయించుకున్నాను. సత్యసాయిబాబా

మనసులోనున్న సత్య విషయమును మీకు వివరించాలని అనుకొంటున్నాను. నా భక్తులు విచారము నుండి వివాదాల నుండి విముక్తి పొంది ఎల్లప్పుడూ శాంతిగా ఉండవలెనని నా హృదయాభిలాష.నా దీక్షాకార్యక్రమములలోని నూతన విభాగాలలో పాలుపంచుకోలేకపోయిననూ మీరు బాధపడవద్దు. ముద్దనహళ్ళి వచ్చితీరాలని మీరు భావించవద్దు. ఆ విషయం అంత ముఖ్యమైనది కాదు. ఎక్కడ ఉన్నారో అక్కడే ఉండి మీ సాధన కొనసాగించండి. మీరు ఎక్కడ ఉన్నారో నేను అక్కడే మీతోపాటే ఉన్నాను. మీ సేవను సాధనను అక్కడే కొనసాగించండి. నువ్వు నాపై దృష్టిపెట్టినపుడు నా నామస్మరణ ప్రేమతో చేసినపుడు నేను నీతోనే ఉంటాను.

ముద్దనహళ్ళి వస్తున్న భక్తులలో వ్యత్యాసం ఉంది. కొందరు భక్తులు ఉత్సుకతతో ఇక్కడ ఏమీ జరుగుతున్నదో చూడటానికే వస్తారు. మరలా అక్కడకు రావటం కొనసాగించటమా లేదా అన్న విషయాన్ని స్వయముగా అంచనా వేసుకోవటానికి వస్తారు. మరికొందరు భక్తులు స్వామిని ఆరాధిస్తూ ఉండటము వలన మరి కొంత లబ్ధిని పొందాలని వస్తారు. మరికొందరు భక్తులు నా నిరంతర దీక్షాకార్యక్రమములలో ఒక సాధనంగా ఉపయోగించుకొమ్మని నన్ను భక్తితో ప్రార్ధిస్తూ తమను తాము ఆత్మార్పణ కావించుకోవటానికి వస్తూ ఉంటారు. ఎవరినైతే నేను ప్రేమగా నా శక్తితో నా వద్దకు రప్పించుకుంటానో వాళ్ళను స్వాగతించి వారికి నా ఆశీస్సులను అందజేసి వారు కోరిన కోరికలు తీర్చటానికి నేను వారిపై నా దృష్టి పెట్టి వాళ్ళచేత సాధనచేయించి వారి మనోభిలాష నెరవేరేటట్లు చూస్తాను. ఇది నా పద్ధతి. ఇదే మార్గంలో నేను కొనసాగుతాను. నేను నా భక్తుల నిస్వార్ధప్రేమను అటువంటి నిర్మలప్రేమతో నిండిన వారి సమర్పణలను స్వీకరిస్తాను కానీ వారి నుండి నేను కోరేదేమియూ లేదు. స్వచ్ఛమైన ప్రేమమయహృదయంతో పేదవారికి ఉచితంగా నీవు హాస్పిటల్ గానీ ఎడ్యూకేర్ నందించే స్కూల్ కానీ ఏ స్వార్ధమూ ఆశింపక వారికి కానుకగా ఇవ్వాలనుకున్నప్పుడు నేను ఆనందంగా నీకు అటువంటి అవకాశం ఇస్తాను. ఇసాక్ టిగ్రేట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ని కట్టటానికి ముందుకు వచ్చినపుడు నేను అంగీకరించాను. ఏ నిష్కామభక్తులు తన సహాయము కోరేవారితో తనవద్దనున్న ధనాన్ని పంచుకోవాలని అనుకొంటున్నారో అటువంటి వారి నుండి ఆ ధనసహకారం అందుతుంది. ఈనాడు ప్రపంచంలో ఉచితఎడ్యూకేర్ సౌకర్యాలు, ఉచితవైద్యం, ఉచితంగా అందించే నిర్మలమైన త్రాగే నీరు, ఉచితంగా అందించే ఆహారం అవసరం ఎంతైనా ఉంది.

దైవత్వం మీద మానవత్వం మీద ఉన్న ప్రేమతో అనేక దేశాల నుండి విచ్చేసే ఎందరో భక్తులు నా పధకం ప్రకారం రూపుదిద్దుకునే నా దీనజనోద్ధరణ దీక్షాకార్యక్రమములకు అవసరమైన ధనసహాయం చేస్తున్నారు. వారి ఉదారస్వభావానికి సంతసిస్తూ వారందరికీ నా ఆశీస్సులందజేస్తూ నా కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను. వారి నిస్వార్ధతత్వమునకు భగవంతుని ఉనికిని నిరూపించుకోవాలన్నవారి జిజ్ఞాసకు, ప్రేమకు మురిసిపోతూ పరిపరివిధాలుగా వారి సంకల్పం సాకారమవ్వాలని అభిలషిస్తూ నా ఆశీర్వచనములను అందజేస్తున్నాను.

7

ఎవరూ కూడా వ్యాకులత చెందవలసిన అవసరము లేదు. వాళ్ళ మానసికవ్యధ నాకు సంబంధించినది కాదు. నా గురించి కలిగినది కూడా కాదు. వాళ్ళ యొక్క దుర్గుణాలను వీడలేకపోవుటవలన వారికి సంప్రాప్తించినది మాత్రమే. ప్రతివ్యక్తి తనను తాను పరిశీలించుకుని పరీక్ష చేసుకొని మనో ప్రక ృతిని, బుద్ధి స్వభావమును సమీక్షించుకుని తప్పు ఎక్కడున్నదో తెలుసుకొని తాను చేసిన తప్పులు ఏమిటో గ్రహించుకొని ప్రవర్తనను సరిదిద్దుకొనవలెను. సాధారణంగా భక్తులు పొరపాటుగా ఆలోచించే విషయమేమిటంటే సత్యసాయిబాబా ప్రశాంతినిలయం ఆశ్రమమునకు చెందినవారు. అక్కడ నివసించే, కార్యనిర్వహణ కావించే భక్తులకు, అక్కడకు స్వామిదర్శనం కోసము విచ్చేసే భక్తులకు మాత్రమే సంబంధించినవారు. అటువంటి పరిస్థితులలో స్వామి ఏ విధంగా ప్రశాంతినిలయము ఆశ్రమమునకు దూరంగా ఉన్న కొత్తప్రదేశములో నివాసము ఏర్పరుచుకోగలరు? ఎందువలన సత్యసాయిబాబా ఇలా మమ్మల్ని తప్పుదోవ పట్టించారు? తప్పకుండా ముద్దనహళ్ళిలో అదృశ్యంగా మహిమలు కనబరుస్తున్న సూక్ష్మరూపం సత్యసాయిబాబావారిది కాదు. ఇచ్ఛాశక్తితో పరిపూర్ణ స్వేచ్ఛను కలిగి ఆద్యంతములు లేకుండా ఉన్న నన్ను భౌతికపరిధులకు పరిమితం చేస్తున్నారు. పరిమిత దృక్పధంతో ఆలోచించే అటువంటి వాళ్ళు నా ప్రజ్ఞను, సర్వజ్ఞతను కూడా అనుమానిస్తున్నారు. నా దీక్షాకార్యక్రమ నిర్వహణకు నేను ఎన్నుకున్న ఉత్తమమార్గాలను సహితం హర్షించలేకపోతున్నారు. మీరంతా నన్ను నిత్యమూ దర్శించినప్పుడు పొందిన ఆశీస్సులవలన, అనేక సందర్భాలలో నా నుండి పొందిన

ఆశీర్వచనముల మూలంగా నా అనుగ్రహమును అందుకున్నారు. మీరు నా అనుగ్రహాన్ని గుర్తు చేసుకొంటూ మీ సాధనను కొనసాగించాలి. నేను అంతకుముందు చెప్పి ఉన్నట్లుగా భౌతికరూపంలో నేనున్నప్పుడు ప్రశాంతినిలయం ఆశ్రమం, ఇంకా ఇతర ఆశ్రమాలలో ఉన్న భక్తులతో నాకున్న సంబంధబాంధవ్యాలతో వాళ్ళు నా నుండి నేర్చుకొన్న అంశాలు, నర్సరీలోనూ ఇంకా ఎలిమెంటరీ స్కూల్ లోనూ బాల్యావస్థలో అభ్యసించే ఆత్మవిద్యలో ప్రారంభ సూత్రాలకి, వేదాంత సిద్ధాంత ఆధారితమై ఉన్న ఆరంభ సాధనకు మాత్రమే సంబంధించినవి. నా సూక్ష్మరూపంతో ఒక ప్రణాళిక ప్రకారము నేను అందించవలసిన శిక్షణ విశ్వవిద్యాలయ విద్యాభ్యాసానికి సన్నిద్ధమైన విద్యార్థులకు వర్తించునదై ఉన్నది.

ఎవరైతే ముద్దనహళ్ళిలో ఉండి సేవ చేస్తున్నారో వారంతా విశ్వవిద్యాలయస్థాయిలో ఆత్మవిద్యను అభ్యసించగలుగుతున్నారని నేను పేర్కొనటంలేదు. అక్కడ ఉన్నవారిలో కొందరు విశ్వవిద్యాలయస్థాయిలోని ఆత్మవిద్య సాధనచేయటానికి, నాకు శిష్యులుగా వ్యవహరించటానికి అర్హులై ఉన్ననూ ఇంకా అందరూ అటువంటి స్థాయికి చేరుకొనలేదు. కానీ వాళ్ళకు నేను వాళ్ళ నుండి ఏమి కోరుకొంటున్నానో ఆ విషయంలో వాళ్ళు అవగాహన కలిగిఉన్నారు. నా కరుణపొందటం వలన నా సారథ్యంలో ఉండటం మూలంగా వారి అంతరంగ చైతన్యమును దివ్య స్థాయికి చేరుకునేలా చేయటంలో వాళ్ళు నిరంతరం కృషిచేస్తున్నారు. ముద్దనహళ్ళిలో సేవ చేస్తున్నవారిలో చాలామంది మనోపరిపక్వత కలిగిఉండటమేకాక విశాలదృక్పథంతో సేవాతత్పరతతో అక్కడ శాంతిమయవాతావరణాన్ని కల్పిస్తూ ఐక్యంగాఉన్నారు. అక్కడకు దర్శించుకోవటానికి వచ్చేవారిని ఎంతో గౌరవిస్తూ, వారికి సర్వ విధముల సౌకర్యములను అందిస్తూ, ఎంతో నిరాడంబరంగా ఉంటూ, అందరికీ చేయగలిగినంత సహాయం చేస్తూ అందరినీ ఆదరిస్తున్నారు. ఆ పరిసరాలు ప్రేమ, ఆనందాలతో నిండిపోయి ఉంటాయి.

అక్కడ విద్యార్థులు ఎప్పుడూ చెరగని చిరునవ్వుతో సంతోషంగా ఉంటూ స్వామికి చేరువలో ఉండగలిగామన్న తృప్తితో స్వామిసన్నిధిలో ఉండే గొప్ప అవకాశము వచ్చినందుకు ఆనందిస్తూ ఉంటారు నన్ను భౌతికశరీరముతో దర్శించలేకపోయిననూ నా ప్రేమను అనుభూతము కావించుకోగలుగుతారు. 2015 మహాశివరాత్రినాడు ప్రారంభోత్సవం జరుపుకొన్న అధునాతనమైన విశాలమైన సాయి అన్నపూర్ణ డైనింగ్

హాల్, కిచెన్, ఇన్ డోర్ కాన్ఫరెన్స్ హాల్ ప్రేమామృతం మరియు నిర్మాణంలో ఉన్న అవుట్ డోర్ స్టేడియం వంటి సుందరమైన హర్మ్యాలనూ చూస్తూ ముగ్ధులౌతున్నారు. సమయం సద్వినియోగం కావటం మూలంగా నా ప్రణాళికలు శరవేగంతో కార్యరూపం దాలుస్తున్నాయి. ఈ ప్రపంచంలో ఎన్నోకార్యాలు ఇంకా జరగవలసినవి ఉన్నాయి. నాకు పూర్ణంగా అంకితమైన విధేయులైన నా భక్తుల సహకారంతో నేను కార్యనిర్వహణ గావించి నా దీక్షను కొనసాగించాలని సంకల్పించుకున్నాను. నా భక్తులకు నేనే జీవితం. నేనే వారి రూపంలో సాయితత్వాన్ని ప్రబోధిస్తూ నా దీక్షాకార్యక్రమాలకు చైతన్యమౌతున్నాను.

8

నేను నీతో చెప్పవలసింది చాలా ఉన్నది కనుక నీవు నామీద దృష్టినిలిపి కేంద్రీకృతమైన మనసుతో నా సన్నిధిలో ఉంటావని ఆశిస్తున్నాను. నీవు మన మధ్యనున్న ఆత్మ పరమాత్మ అనుబంధాలు చెదరిపోయేలా చేసే సందేహాలకు తావీయకుండా భగవన్నిరూపణ స్థితి నుండి వైతొలగే పరిస్థితిలోకి రాకుండా ఉండాలని అభిలషిస్తున్నాను. మనము చాలాకాలం నుండి గురుశిష్యసంబంధం కలిగి ఉన్నాము. నీవు ఎంతో ఆధ్యాత్మికపురోగతి సాధించిఉన్నావు. కాబట్టి నీ ఆధ్యాత్మికప్రగతికి అవరోధాలు కలగకుండా జాగరూకత వహించడం అవసరం. జాగృతిపొందిన మీ ఆత్మలన్నియు ఒకటిగా చేరి ఒకే ఆత్మప్రకాశంగా మారి అభ్యుదయపథంలో సాగిపోతూ భువిమీదనే దివ్యత్వమును, దివ్య సౌందర్యమును, మానవత్వపు మహత్వమును దృశ్యీభూతము కావించవలసినది. మీరంతా ఈ సత్యసాయికి ప్రియ సంతానం. నా ఉద్దేశం ఏమిటంటే నా బోధన మీకు సాధనగా ఉపకరిస్తున్నది అంతేకాక మీ ప్రవర్తన నా సందేశాలను ప్రతిబింబించే విధంగా ఉండటం కూడ మీరంతా నా సందేశం అని ప్రేమగా నేనటానికి కారణం. ఇకముందు రాబోవుకాలంలో చాలామంది బోధకులను తయారుచేయాలని నా అభిలాష. బోధకులు అంటే భగవంతుని ప్రియ కుమారులు మరియు ప్రియ పుత్రికలే. ఇంకా చెప్పాలంటే ఆ పరమాత్ముని ప్రతినిధులైన ఆ భగవదాంశలే. బోధకుడు సాక్షాత్తూ భగవంతుని రూపమే. భగవంతుడు జగత్పితగా, జగన్మాతగా జగతి సృష్టికర్తగా సర్వమూ తానై తన విశ్వసంతానంతో సృష్టిని

విస్తరింపచేసిననూ బోధకుని ఆత్మ మాత్రమూ పరమాత్ముని ప్రతిబింబమే. ఎంతోమంది బోధకులుగా మారి నా జగదోద్ధారణదీక్షకు సాధనాలుగా చేరి సాధకులను చైతన్యవంతం చేయటం కూడా నా పథకమే. ఆత్మ పరమాత్మభావంలో లీనంకావటంకంటే పరిపూర్ణత, పరమానందం వేరొకటి లేదు. సృష్టిలో ప్రతి అంశం దైవముచే అంతకుముందే సృష్టించబడింది. ప్రతివిషయం భగవంతుని నిర్ణయంపై ఆధారపడి ఉంది అనే వివేకంతో వర్తించే జీవికి సంబంధించిన ప్రతి అంశం భగవంతుడే కనిపెట్టుకుని చూస్తుంటాడు. ఈ విధంగా భగవంతుని ప్రియ పుత్రికలు, ప్రియ కుమారులు దైవము పంపిన వార్తాహరులుగా కూడి మానవత్వమును అత్యున్నతమైన దివ్యత్వముగా మార్పుచేయుటకు కృషిచేసే విధంగా వారిని బోధకులుగా రూపొందించాలని నా తపన.

9

ఈ రోజు ఒక కొత్త రోజు. ఈ రోజు నిన్నటి లాగే ఉండాలని ఎందుకు అనుకొంటున్నారు? ప్రపంచము మారిపోతూ ఉంది, నేను గోచరించే తీరు కూడ మారిపోకుండా ఎట్లా ఉంటుంది? నిజమే. నాలో ఒక భాగం మార్పు చెందనిదై సర్వదా శాశ్వతంగా ఉంటుంది. నాలో మరియొక భాగం సదా మార్పుకు గురిఔతూ వినూత్న అంశాలను ప్రదర్శింపచేస్తూ ఉంటుంది. ఎవరైతే సత్యసాయిబాబా తనలీలలు ప్రదర్శించేటప్పుడు ఎటువంటి మార్పులులేకుండా అదే రూపంలో ఉంటారు అనుకుంటూ ఉంటారో వాళ్ళు తప్పకుండా నిరాశకు లోనుకావలిసిఉంటుంది. ఎందుకంటే నేను ఇప్పుడు సూక్ష్మరూపంలో ఉన్నాను. నా సూక్ష్మరూపమునే కేంద్రంగా చేసుకొని నా దీక్షను కొనసాగిస్తూ ఉన్నాను. అందువలన కలిగే సమస్య ఏముంది? భగవంతుని ఒక పేటికలో నియమితస్థానంలో ఉంచాలని భావించడం నీవు నిర్దేశించే స్థానంలోనే ఉండాలని స్థిరసంకల్పము చేయటం సంకుచితవైఖరియే కాదా? ముందుగా నీ అంతరసాధన సాగించి నీవవరో తెలుసుకో.

10

నేను నీకు చాలా చెప్పాలనుకుంటున్నాను బంగారూ! నేను కాంతిరూపంలో దీక్ష కొనసాగించడం విషయంలో నీతోపాటు చాలామందికి సందేహాలున్నాయి. నీవు నా సందేశాలను చదువుతున్నకొద్దీ నీకు కలిగే సంశయాలు, సందేహాలు మాయమైపోతాయి. నా భక్తులకు కలుగుతున్న సందేహాలకు నేను వివరంగా సమాధానములు ఇస్తాను. ఈ ప్రపంచంలో సత్యము తప్ప వేరేమియూ శిలాఫలకాలపై లిఖితమై ఉండలేదు. ఒక్క సత్యం మాత్రమే శాశ్వతంగా నిలిచి ఉండేది. నా పథకాలతో సహా అన్నిటిలో మార్పు చోటుచేసుకుంటూనే ఉంటుంది. నేను కూడా నా నిర్ణయాల విషయంలో కొంత వెసులుబాటు చూపించవలసిఉంటుంది.నేను భౌతిక రూపంలో భువిపై ఉన్నప్పుడు అప్పటి సందర్భం బట్టి ఆ కాలంలోని అవసరాలను బట్టి కొన్ని విషయములు చెప్పటం జరిగింది. ఆసమయంలో అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగినది. అప్పుడు తీసుకొన్న నిర్ణయాలు స్వయంనిర్ణయాలే. ప్రస్తుతపరిస్థితులలో ప్రపంచంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. చాలామంది భక్తులు ఒకప్పుడు అనేకవిధాలుగా నన్ను సేవించటమే కాక నా సేవ కోసము వారిని వారు సమర్పణ చేసుకొన్నవారు ఇప్పుడు నేను భౌతికరూపంలో ఉన్నప్పుడు ప్రవర్తించినట్లుగా కాక భిన్నంగా ప్రవర్తిస్తున్నారు. ఇప్పుడు మటుకు ఏ అపరాధం జరిగినది? ఏమీ జరగలేదు.

11

నేను మొదట నాకు నా భక్తులకు నడుమ ఏ మధ్యవర్తుల అవసరంలేదని, నేను నా భక్తుల వద్దకు నేరుగా వస్తానని గతంలో చెప్పి ఉన్నాను. కానీ చాలావరకు ఎవరూ కూడా వారి మనసులను కల్మషరహితం చేసుకొని సాధన కావించే విధంగా వృద్ధాప్యంలో ఉన్నపుడు నా భౌతికస్వరం ఆనాడు ఉపకరించలేకపోయింది. ఇప్పుడు నాకు ఆ భౌతికశరీరము లేదు. ఇప్పుడు నేను నా భక్తులతో సంభాషించటానికి ఇతర విధానాలను అనుసరించవలసివచ్చినది. నేను నా భౌతికశరీరములో ఉన్నప్పుడు మీతో

చెప్పిన ఆ విషయము అప్పుడు ఇప్పుడు కూడా సత్యమే. కానీ ప్రస్తుత పరిస్థితికి తగ్గట్టుగా కొత్తసత్యాలు వెలుగుచూడవలసిన సమయం వచ్చినది. నేను సూక్ష్మరూపంలో ఉండటంవలన మధ్యవర్తులను, మాధ్యమాలను ఎంచుకోవలసివచ్చినది. మానవుని శ్రవణేంద్రియములు నా స్వరమును వినలేవు. కనుక ఈ పరిస్థితులలో వేరొక విధంగా నా సందేశాలను వినగలగటం అవసరం. హృదయంలో నుంచి ఆత్మస్వరాన్ని మనసుతో వినగలగాలి. ఇక్కడ ఉపయోగించవలసినది జ్ఞానేంద్రియమైన మనసును కాదు, అహంకారమయమైన అంతరంగమూ కాదు. అత్యున్నతస్థాయిలో ఉన్న బుద్ధిని ఉపయోగించవలసి ఉంటుంది. ఇది కూడా ఆత్మలోని అంతర్భాగము మాత్రమే. నీవు ఆత్మతో సంబంధము కలిగి ఉండకపోతే, నీ హృదిలోనుండి నా స్వరమును వినగలగటం సాధ్యం అయ్యేదికాదు. అన్ని జీవాత్మలు ఒకే ఆత్మతో అనుసంధానం చేయబడి ఉంటాయన్న విషయం నీకు తెలిసే ఉంటుంది. కనుక అన్ని ఆత్మలకు సంబంధించిన మనసులు అంటే ఒక మనసుతో వేరొకరి మనసు సంభాషించటం సాధ్యమే, కానీ కుటుంబవ్యవస్థకు చెందిన కొన్ని నియమాలను పాటించవలసి ఉంటుంది. ఒక సున్నితమైన సన్నని పారదర్శకమైన పొర. వివిధ ప్రమాణాలకు సంబంధించిన అంశాలకు మధ్య ఒదిగి ఉంటుంది. ఆత్మప్రకృతిని, ప్రమాణాలను గురించి తెలుసుకోటానికి నీవు సూక్ష్మాతిసూక్ష్మమైన మనోప్రవృత్తితో వర్తించవలసి ఉంటుంది. ఆధ్యాత్మిక సాధనలు, దేవతోపాసనకు సంబంధించిన కొన్నినియమాలు కూడా ఈ కోవకు చెందినవే అని నేను ఎప్పటినుండియో మీకు వివరిస్తూనే ఉన్నాను.

12

నా నిర్ణయం ప్రకారం ఇక్కడ జరుగుతున్నవి ఇంకా నీకు చెప్పవలసినవి చాలా ఉన్నాయి బంగారూ! నేను నా భక్తబృందాలతో కలసి నా దీక్షానుసారము ప్రపంచపర్యటన చేయవలసిరావటంతో వివిధదేశాలకు ప్రయాణించవలసివస్తున్నది కనుక గురువారం, ఆదివారం భజనలకు సత్సంగానికి అవకాశమున్ననూ ప్రశాంతినిలయంలోలాగా ఇక్కడ ముద్దనహళ్ళిలో ప్రతిరోజూ భక్తులకు దర్శనం లభ్యం కావటంలేదు. నేను ఆత్మరూపంలో సదా ఇక్కడే ఉంటున్నాను. అంతేకాక నేను

ప్రతిరోజూ కాంతిరూపంలో అక్కడకువెళ్ళి నా స్థానంలో కొంతసేపుకూర్చొనివస్తున్నాను. పర్వదినములలోనూ, నా పుట్టినరోజున నేను నా సూక్ష్మరూపంలోనే ముద్దనహళ్ళిలో ఉంటానని మీకు తెలియజేస్తున్నాను. ప్రశాంతినిలయం ఆశ్రమంలో నేను నిర్వహించిన దీక్షాకార్యక్రమములకు, ఇప్పుడు ముద్దనహళ్ళిలో దీక్షా కార్యక్రమములను నిర్వహిస్తున్న పద్ధతికి సారూప్యమున్నది. ఏవిధంగా ఆ కార్యక్రమనిర్వహణ జరిగితే ఉత్తమఫలితాలు పొందటానికి ఆస్కారముంటుందో ఆ విధంగా సత్యసాయిబాబా అయిన నేను ఆ పథకాలను రూపొందించటం జరిగింది. నా మనోభావాలు, నేను నిర్దేశించిన ధర్మములు, భవననిర్మాణశైలిలో నాకున్నటువంటి అభిరుచులు, వేదోచ్చారణలో, భజనలో, ఉపన్యాసములలో చోటుచేసుకొనే విషయాలలో ముఖ్యంగా వివిధ మతాలకు చెందిన పర్వదినోత్సవ నిర్వహణకు సంబంధించిన ముఖ్య అంశాలలో, అన్నిటికి మించి ప్రధానంగా నా సన్నిధిలో నా భక్తులు అనుభూతమైన అనంతమైన ప్రేమావాత్సల్యములు, కరుణా కటాక్షములు ప్రశాంతినిలయం ఆశ్రమంలో ఏవిధంగా నా భక్తులు నానుండి పొందిఉన్నారో అదే రీతిగా నేడు కూడా ముద్దనహళ్ళిలో నా భక్తులు కూడా ఆ ప్రేమానుభూతులన్నీ అదే స్థాయిలో అందుకొంటున్నారు. సత్యసాయిబాబాను ఎవరూ అనుకరించలేరు. కనుక మీరు ఈ విషయంలో సంశయించవలసిన అవసరమే లేదు. నా దీక్షకు సంబంధించిన బృహత్కార్యాలన్నీ దివ్యసంకల్పం వలన దైవశక్తి వలన సఫలీకృతం అవటంవలన నాదీక్షా కార్యక్రమముల పరిధి ఇంతింతనిచెప్పలేనంత విస్తారంగా పెరిగిపోయింది. అయినప్పటికీ ఏ భక్తులైతే నాతో కలసి ఈ దీక్షాకార్యక్రమనిర్వహణలో నిమగ్నమైఉన్నారో వారికి కూడా నాతో పాటు ఆవిర్భవిస్తున్న దైవశక్తి, నా దివ్యసంకల్పం తోడై ఉండటంవలన అందరమూ కలసి సమిష్టిగా బహుళప్రయోజనాలు సాధించటానికి అనువైన భవనిర్మాణాలు కావిస్తూ మానవత్వంలోని దివ్యతను మానవాళి గుర్తించి వర్తించే విధంగా సేవాధర్మాలను బోధిస్తూ శాశ్వతపరివర్తన మానవజాతిలో తీసుకొనిరావటానికి మానవుల సాధనని ఉన్నత స్థితికి చేరుకొనే విధంగా శిక్షణనీయటం జరుగుతున్నది. మానవులలో పరివర్తన కలిగించి ప్రభావితం చేయటానికి ఉపయోగపడే విధంగా సత్య, ధర్మ, శాంతి, ప్రేమ, అహింసా సిద్ధాంతాల ప్రాధాన్యతను వివరిస్తూ ప్రశాంతవాతావరణంలో ఆధ్యాత్మికసౌందర్యంతో భాసించే పరిసరాలలో ప్రారంభించిన ఎన్నో పవిత్రధర్మాలను బోధించే ఉచిత విద్యాలయాలు, కళాశాలలు, ఎన్నో వైద్య సదుపాయాలతో ఉచిత

వైద్యము నందించే హాస్పిటల్స్ ప్రజలకు సర్వవిధాలా ఉపయోగపడుతున్నాయన్నది వాస్తవమే. నేను సత్యసుందరమైన, భవ్యమైన, ఉత్తమమైన అంశాలకు సంబంధించినవి సృష్టించుటకు నాకు దివిలో నుండి భువి నుండి కూడా దివ్యశక్తి నా సంకల్పానుసారము లభ్యమౌతుంది. దైవశక్తి సత్యమైనది. సర్వోత్తమమైనది. సర్వకళాశోభితమైనది. ఏబోధకులైతే నిస్వార్ధంగా విశ్వప్రేమాభావంతో సేవచేయాలన్న దృఢసంకల్పంతో ఉంటారో వారంతా ఈ మహత్కార్యనిర్వహణలో పాలుపంచుకోటానికి సిద్ధపడి నాతో చేరుతున్నారు

13

ఒకప్పుడు నా బాల్యంలో నాకు వచ్చిన ఒక స్వప్నంలో ఆత్మ సామ్రాజ్యాన్ని నేను సృష్టించినట్లు ఆ ఆత్మసామ్రాజ్యం భూగ్రహాన్ని, భూలోకవాసులను స్వర్ణయుగంలో ముందుగా ఎవరైతే ఉంటారో వారిగా మారిపోవటానికి సహకరించినట్లు ఆ కలలో నాకు కనిపించింది. ఆ కల ఇప్పుడు నెరవేరబోతోంది. చూసావా బంగారూ! ఆలోచనలు ఎంత శక్తివంతమైనవో. నీ సంపూర్ణచైతన్యంతో కూడిన నీలోని అంతఃశక్తిని నీవు అనుభూతమైనప్పుడు నీవు ఆలోచించినదైనా, నీవు కలలోచూసినదైనా సృష్టించగల సమర్ధత కలుగుతుంది. ఈ వసుధపై వివిధదేశాలకు చెందినటువంటి, అనేకసంస్థలను నిర్వహిస్తూ అద్భుతమైనప్రతిభను కలిగినటువంటి మేధావులు, ఉపకారగుణము కలిగినటువంటి ధర్మ హృదయులైన చక్రవర్తులు, పరిశోధకులు, శాస్త్రవేత్తలు, రాష్ట్రపతులు అనేకమంది సృజనాత్మకతతో ఎన్నో విజయాలు సాధించి ఎంతో మంది ప్రజలకు అనేక విధాలుగా ఉపయోగపడినారు. భగవంతుడైతే ఎన్నో సృష్టించగలిగిన సమర్ధత కలిగిఉన్ననూ, తనవారసులు పుత్రులు పుత్రికలైన తాను శిక్షణ ఇచ్చిన బోధకులతో ఎన్నో ప్రయోజనాలు సాధించేలా ఆశీర్వదిస్తూ ప్రపంచంలో జ్ఞానవ్యాప్తి జరిగేలా చూస్తూ ఉన్నాడు. ఈవిధముగా భగవంతుని పవిత్రత, దైవీసౌందర్యము, సర్వోత్తమశక్తి లోకానికి పరిపరివిధాలుగా అపూర్వతత్వాలతో విదితం అవుతున్నది. దైవం తన ఆత్మశక్తిని వివిధవిధానాలతో బోధకులలో నింపి వారిద్వారా లోకకల్యాణం జరుగుతున్నందుకు ఆనందిస్తూ ఉండటం సహజం. ఒక్కసారి మీరు మిమ్మల్ని ఆత్మపరిశీలన చేసుకోండి. మీ సంతానం ఉత్తమలక్షణాలతో, సత్యగుణం వంటి

సద్గుణాలతో, సత్వగుణం కలిగించే దైవీసౌందర్యంతో వృద్ధి అవుతున్నదా! బోధకుల సంభాషణ, ఆలోచనలు, ప్రవర్తన నిండుప్రేమను, కరుణను, గౌరవమును, పరోపకార ప్రవృత్తిని ప్రతిబింబిస్తూ ఉంటాయి. సర్వాత్మభావమును కలిగివుండి అందరూ ఒక్కటేనన్న నిత్య సత్య చైతన్యంలో ఉండటం చేత జ్ఞానస్వభావాన్ని వారు కలిగి ఉంటారు. తాను అహంకారంతో ఆత్మనాశనం చేసుకోవటమా లేక బోధకునిలా స్వాత్మాజ్ఞానమును కలిగిఉండటమా? అన్నది వ్యక్తిఇప్పుడు నిర్ణయించుకోవలసిన అంశం. సత్యదృశ్యమైన ఆత్మపథమేమిటంటే ఆత్మదృక్పథంతో చింతన చేసి అటువంటి వివేకవంతమైన ప్రవర్తనను ఆచరణలోకి తేవటమని తెలుసుకొనవలెను. ఈవిధమైన సాధన ప్రారంభించటానికి ఇది మంచి సమయం. నీలో ఉన్న బోధకుడైన సాయిశక్తిని నీవు అనుభూతము కావించుకొనవలెను.

14

నేను సత్యసాయిబాబా భౌతికరూపంగా నిష్క్రమించటానికి సూక్ష్మరూపంలో సత్యసాయిబాబాగా పునఃదర్శనమీయటానికి మధ్య కొంత వ్యవధి తీసుకొన్నాను. నా భక్తులు నా భౌతికరూప దర్శనం కరువై విచారంలో మునిగిఉన్నప్పుడు వాళ్ళు తిరిగి కోలుకునేసరికి కొంతకాలం పడుతుంది. కనుక ఎదురుచూడవలసి వచ్చింది. హఠాత్తుగా జరిగిన ఈ అనూహ్యపరిణామానికి నా భక్తులు ఎలా తట్టుకుంటారో, నా భౌతికదేహ నిష్క్రమణకు ఏవిధంగా అలజడి చెందుతారో అని కొంతవరకు ఆగవలసివచ్చింది. నా భౌతికరూపం కరువై అంతులేని చింతకులోనైనా, ఆ దుఃఖసమయం గడిచిపోయాక నా భక్తులందరూ తమకు చేతనయిన అంతవరకూ నాపై తమ భక్తిని ప్రకటించుకునే అవకాశాలను అందుకుంటూ నాకు ప్రీతికలిగే విధంగా మనోసాధన ప్రారంభించారు. ఈ సమయం చాలామంది భక్తులకు ఎంతో బాధామయమై ఎందువల్ల స్వామి ఇలా మమ్మల్ని వంటరివారిని చేసారు? ఈవిధంగా నిర్ణయం ఎందుకు తీసుకొన్నారు? స్వామి 96 సంవత్సరాల దాకా భువిపై ఉంటానని చెప్పారు ఇలా ఎన్నో సమాధానాలు లేని ప్రశ్నలు భక్తులమనసులలో నిండిపోయాయి. జవాబులు లేని ప్రశ్నలతో, సందేహాలతో భక్తులందరి మనసులు గాయపడ్డాయి. ఎందుకంటే వాళ్ళ ప్రశ్నలకు సమాధానాలిచ్చేవారే లేరు. “నేనెక్కడకీ వెళ్ళలేదు. విశ్వసంతానానికి నా సందేశాలు

“అనే నా 180 సందేశాలతో నిండి ఉన్నపుస్తకం నేను మీతోనే ఉన్నానన్న యదార్ధవిషయం భక్తులకు అర్ధంఅయేలా చేయటంలో ఉపయోగపడటమేకాక నేను వాళ్ళతో పూర్వం ఎలాఉన్నానో ఇప్పుడూ అలానే నా భక్తులు అందరితో కలసి ఉన్నానని ఇకముందు కూడా నేను నా భక్తులతోనే ఉంటానన్నది సత్యమని వాళ్ళు విశ్వసించేలా చేసింది. ఈ నా ధారావాహికల ద్వారా చాలామంది భక్తులు ఉద్ధరించబడినారు. అనేకవిధాలుగా సమాధానపడ్డారు. నా సందేశాల మూలంగా వారి సందేహాలు తీరి స్థిమితపడ్డారు. సిద్ధి పొందిన ఏ సద్గురువు విషయంలో అయిననూ ఇది ఏమీ కొత్త విషయం కాదు. వేరొక విధంగా ఉద్భవించటం, హృదయములోనుండి సంభాషణ చేయటం పూర్వం నుండి జరుగుతూనే ఉన్నది. ఇంకొక విషయం. కేథరిన్ నన్ను అడగకుండా ఎప్పుడూ ఎటువంటి నిర్ణయము తీసుకోలేదు అని నేను ధ్రువపరుస్తున్నాను. నన్ను అనుసరిస్తున్న భక్తులందరూ జాగ్రత్తగా వినండి. నేనుసదా తనకు మార్గనిర్దేశంచేస్తూ సారధ్యంవహిస్తున్నప్పుడు కేథరిన్తో నా సంభాషణ సత్యసుందరం, పవిత్రం. నేను తను చేపట్టే చర్యలవిషయంలో ఆనందంగా ఉన్నాను. ఇంకొక విషయం మీకు తెలుసా! నేను మొదట భౌతికరూపంలో భువిపైకి రావాలని సంకల్పం చేసుకున్నాను. నా భక్తులు కన్నీరుమున్నీరవుతున్నపుడు వాళ్ళను ఆనందపరచాలని నేను మానవరూపంలో రావాలని పూర్వంలాగే భక్తులకు నా విశ్వప్రేమ పంచాలని నిర్ణయించుకున్నాను. వేలాదిగా విశ్వసంతానమున్న తల్లి తన బిడ్డలు తనకోసమే విలపిస్తూఉంటే ఆ తల్లికి ఎలా ఉంటుందో నాదీ అదే పరిస్థితి. ఆ తల్లి కనుచూపుమేరలో లేకపోతే ఆ ఆ బిడ్డలకు ఎలా ఉంటుంది? అదే మీ దుస్థితి. ఆ విషాదతరుణంలో నా భౌతికరూపం కోసం, నా దర్శనం కోసం, నా ప్రేమకోసం మీరు పడుతున్న బాధ నాలో అంతులేని వేదనను కలిగించింది. వెంటనే వచ్చి గాయపడిన మీ హృదయాలకు స్వాంతనకలిగించాలని భావించాను కానీ తిరిగి రాలేదు కారణం ఏమిటో మీకు నేను వివరిస్తాను.

15

ఎంతోమంది భక్తులు తీవ్రమైనబాధతో నా రూపు కరువై కన్నీటిమయమై విషాదంలో మునిగిఉంటే నా హృదయం ఎంతగా వేదనకు గురిఅయిందో! నేను ఎటువంటి

మనోభావాలకూ స్పందించని దైవాన్నికాను. నాకు మీలో ప్రతి ఒక్కరి గురించిన సూక్ష్మ, అతి సూక్ష్మ విషయాల నుండి అన్ని విషయములు నాకు తెలిసినవే. నేను కనుక భౌతికరూపంలో తిరిగి వచ్చినట్లయితే నీవు ఆధ్యాత్మికప్రగతి సాధించాలన్న ఆలోచన కూడా నీలో వచ్చిఉండేది కాదు. నీవు నా భౌతికరూపాన్ని మనసులో స్థాపించి ఆరాధిస్తూ అదే నామూలరూపమని విశ్వసిస్తూ నా లౌకికరూపంతో అనుబంధం పెంచుకున్నావు. నేను కోరేది నీకు శ్రేయస్సును అందించే విధంగా నిన్ను అనుగ్రహించాలని. నీతో జన్మజన్మల నుండి ఆత్మీయతతో ఆత్మ బంధంతో నీకు సన్నిహితంగా ఉన్న నీ ఆత్మబంధువుగా, నీ సద్గురువుగా, నీ దైవంగా నీ పురోగతిని శీఘ్రతరం చేసి నీ ఆత్మ జ్ఞానోదయం పొందేలా నీచేత సాధన చేయించి నీకు మోక్షార్హత కలిగించాలని నా కోరిక. మీలో చాలామంది ఈ సాధనని ఒక సవాల్ గా తీసుకొని అంతర్గతంగా అంతరంగ సాధన చేస్తూ, తమ హృదయంలోనే ఉన్న స్వర్గాన్ని అన్వేషిస్తూ, ఆ దిశలోనే పయనిస్తూ సాధనలో ఇప్పుడిప్పుడే తప్పటడుగులు వేస్తున్నారు. ఇటువంటి దృఢనిశ్చయంతో నీవు ముందుకు అడుగువేయగలగటం నీచేతులలోనే ఉన్నది. ఇటువంటి ఆత్మసాధన నీలోనుండే ఆత్మసాక్షాత్కారం జరిగేలా చేసి నీలోని దైవాన్ని నీవు కనిపెట్టి నీ ఆత్మ ద్వారా దర్శించేలా చేయడంవలన తత్ఫలితంగా నీవు సకలమానవులను దైవస్వరూపులుగా దర్శించుకోగలుగుతావు. ఇంకొక విషయం కూడా మీకు చెప్పాలని అనుకొంటున్నాను. నేను నా హృదయానికి ఎంతో ప్రియమైన ముద్దనహళ్ళి నుండి నా దీక్షను ప్రారంభంచేయాలని నిర్ణయించుకున్నాను. ఎందుకంటే ఎంతో కాలం క్రితము సాధువులు ఇక్కడ నివాసం ఏర్పరుచుకున్నారు. ఈ ప్రాంతం ఒక శక్తి కేంద్రం. ఆధ్యాత్మిక శక్తిశిఖర ఆరోహణకు సింహద్వారం. మీరు గమనించే ఉంటారు నేను కొండశిఖరం మీద నివాసముంటున్నానని. ఆరోహణ ద్వారం సరిగ్గా నా మందిరమైన 'సాయి ఆనందం' పై భాగంలోఉన్నది. ఎందరో దేవతలు అత్యున్నతమైన స్వర్గం నుండి ఈ ఆరోహణ ద్వారం గుండా భువిపైకి సులభంగా రావచ్చును. ఎందుకని ఈ విషయం ఇంతటి ప్రాముఖ్యతను సంతరించుకున్నది? ఎందుకంటే నేను ప్రేమసాయి అవతారోద్భవము కోసము మార్గం సిద్ధం చేస్తున్నాను. దివ్యశక్తి తరంగాలు, సిద్ధంగా ఉన్న ఈ శక్తిమండల ఆరోహణద్వారం ద్వారా ప్రవేశించి ప్రకంపనలు మహోన్నతస్థాయి దాకా ఎగసేలా ఉప్పొంగి ప్రవహిస్తాయి. ఈ శక్తిప్రసార గమనాన్ని క్రమబద్ధం చేస్తూ జాగ్రత్తగా గమనిస్తూ ఉండకపోతే మానవుల

శక్తిమండలాలు తీవ్రంగా అలజడికి గురిఅయే అవకాశాలున్నాయి. అయినప్పటికీ ముందు ముందుగానే ఆత్మ సాధన మొదలుపెట్టిన ఆత్మలలో ఆ శక్తితరంగాలు ఉద్భృతమై శక్తివంతమైన ప్రకంపనలు వారిలో కలిగిస్తాయి. ఎందుకని ఈ విషయం ఇంత ప్రధానంగా చెప్పవలసివచ్చింది? ఎందరో దేవతలు ప్రేమసాయిబాబాతో ఆయన దీక్ష చేస్తున్నంతవరకు ఆయనతోపాటే ఉంటారు. అందుకు అనుగుణంగా నేను శక్తి తరంగాల ప్రకంపనలు ఉచ్ఛస్థాయికి తీసుకుని వెళ్ళవలసిఉంటుంది. అందరూ ముద్దనహళ్ళి వచ్చి నివసించే అవకాశం లేదు ఇక్కడ అందరికీ సరిపోయే స్థలము కానీ, నివాసాలు కానీ లేవు, ముద్దనహళ్ళిలోని శక్తిప్రకంపనలు తట్టుకునే శక్తి అందరిలోని శక్తికేంద్రాలు ఉత్పన్నం చేసే శక్తితరంగాలు కలిగిఉండవు.

16

నేను నా బాల్యంలో ఊహించుకున్న ఎన్నో విషయములు ఇప్పుడు సత్యమైనాయి. ఈ విశ్వానికున్న దివ్యశక్తి వలన ఆ విశ్వంలో అంతర్భూతంగా ఉన్న నీవు ఎన్నో ఉత్తమ కార్యాలు చేయగల శక్తిని కలిగిఉన్నావు. సమస్య ఏమిటంటే నీకు నీ శక్తిపై విశ్వాసం లేకపోవటం. నీకు బహిర్గతంగా ఉన్న శక్తులపై నీవు ఆధారపడిఉన్నానని నీవు చింతన చేయటం, నీవు స్వల్పమని నీవు భావించటం. నీలో అంతర్గతంగా అనేకవిధములైన శక్తి నిండిఉన్నదని, నిన్ను ఆ అపూర్వశక్తి ఆవరించుకుని ఉన్నదని నేను నీకు తెలియజేయాలని ప్రయత్నించాను. కానీ నా మాటల మీద నీకు పూర్తి విశ్వాసం లేదు. నీవు ఈ విషయాన్ని ఒక సవాల్‌గా తీసుకొని నీవు ఎంతవరకూ సాధన చేయగలవో అంతవరకూ సాధనచేయవలసి ఉంది. నీ అంతట నీవే నీ ఆత్మసాధన విషయంలో వెనుకకు తగ్గుతున్నావు. నీకు వెలుపల ఉన్న వాళ్ళు కానీ నీకు ఎదురయే సందర్భాలు కానీ నిన్ను ఆత్మసాధన దిశగా జ్ఞానోదయం పొందకుండా ఆటంకాలు కల్పించటంలేదు. నా భార్య, నా సంతానము లేక నా ఉద్యోగము వలన జ్ఞానోదయ సాధన జరగకుండా అంతరాయం కలుగుతున్నదని అంటే అందులో అర్థమే లేదు. ఎంతోమంది ఆధ్యాత్మిక గురువులు ప్రస్తుతం భూమి మీద ఉన్నారు. వాళ్ళందరి బోధనలు ఇంటర్నెట్లో ఉచితంగా లభ్యమౌతున్నాయి. భూమిపై ఉన్న ఎందరో గురువులు ఆధ్యాత్మిక సాధన గురించి ఆత్మ శోధన గురించి వివరిస్తూ వారి సాధనాల ద్వారా

విశ్వశక్తిని అధికం చేస్తున్నారు. ఏ ముముక్షువులైతే ఆధ్యాత్మిక సాధనలతో ఆత్మశోధన కావిస్తున్నారో వారికి జ్ఞానోదయం వేగంగా కలగటం ఇందువలన సులభం ఔతుంది. ఎందుకంటే ఈ సమయంలో తీవ్రప్రకంపనలతో దివ్యశక్తులు భువిపై వర్షిస్తూ జ్ఞానోదయ సాధనకు ఉపకరిస్తున్నాయి. ఇప్పుడు ఈ జన్మలో ఈ అవకాశం కోల్పోతే ఇప్పటిలో జ్ఞానోదయం మృగ్యం. ఈ జన్మలో దేహభ్రమతో బ్రతుకుతూ ఆత్మజ్ఞానానికి అవకాశం పొందకుండా ఉంటే మరుజన్మలో భూమిపై జన్మించటం జరగదు. అటువంటి వాళ్ళు వేరొకగ్రహంపై జన్మ పొంది గత జన్మ సంస్కారాలతో ఇదే విధమైన జీవన సరళితో బ్రతుకు వ్యర్థం చేసుకోవటం తథ్యం. అక్కడవాళ్ళకు ఆధ్యాత్మిక పురోగతికి అవకాశములు స్వల్పమని చెప్పవచ్చును. అక్కడ ఆధ్యాత్మికప్రగతిని సాధించటం చాలా కష్టమనే చెప్పవచ్చును. కానీ భూమి మీద ఈ జన్మలో నా ప్రమేయంతో ఆత్మపురోగతిని చాలా సులభంగా పొందవచ్చును. కనీసం ఒక్కవిషయంలో సాధన చేయండి. మిగిలినవి అన్నీ మీ సాధనతో ప్రయత్నం లేకుండా మిమ్మల్ని అనుసరిస్తాయి. నిస్వార్థప్రేమతో ఉండటం అనే సద్గుణం కలిగి ఉంటే ఇక సత్యం, ధర్మం, శాంతి వాటంతట అవే మిమ్మల్ని వరిస్తాయి. ఒక నామాన్ని నీవు తదేకంగా ధ్యానించగలిగితే ఆ దైవాన్నే నీవు పొందగలుగుతావు. నీవు కనుక నిజాయితీగా, సహనంగా, ఏక భక్తితో, ఏకాగ్రతతో ఉంటే నీవు దైవాన్ని దర్శించగలుగుతావు. నీలోని అంకితభావం దైవాన్ని నీదగ్గరకే చేరుస్తుంది. నీ కోరిక నెరవేరేలా, దైవం అనుగ్రహించేలా చేస్తుంది. నేను ఎప్పుడూ నిర్మలహృదయంతో, దైవాంకిత భావంతో, శ్రద్ధాసహనాలతో ఆత్మార్పణ చేసే భక్తులకు నా అంతట నేనే సహాయపడతాను.

కాబట్టి ఇంక సమయం వృథాచేయకుండా భక్తులారా! రండి. మీ శ్రేయస్సు కోసం మీ అంతట మీరే ఆధ్యాత్మిక జీవితంలోకి అడుగుపెట్టండి. కాబట్టి భక్తులారా! రండి. కర్తగా వ్యవహరించేటప్పుడు మీ అహంకారాన్ని విడిచి కర్తృత్వం నాకు సమర్పణ చేసుకోవటం ద్వారా ఆత్మార్పణ చేసుకోండి. నన్ను సేవించే నా సాధకులబృందంలో వచ్చి చేరండి. మీరు దైవానికి సర్వస్యశరణాగతి చేసినపుడు తప్పక మీరు వృద్ధిచెంది ఆత్మజ్ఞానం పొందగలరని నేను ధ్రువపరుస్తున్నాను. మీరు అభివృద్ధిచెందారని మీకు ఎలా తెలుస్తుంది? మీరు సర్వదా ఆనందంగా ఉండటమేకాక భారం దైవంపై ఉంచి అందరిపై ఆత్మప్రేమ ప్రదర్శిస్తూ నేను ఎప్పుడూ మీ యోగక్షేమాలు చూస్తున్నానని

సదా నన్ను విశ్వసిస్తూ ఉండగలరు. మీరు భగవంతునికి శరణాగతి చేసినపుడు, సర్వం దైవానికి అంకితంచేయగలిగినపుడు, దైవంతో కూడిఉన్నప్పుడు అటువంటి ఆత్మబంధాన్నిపొందగలుగుతారు.

17

గతంలో నేను మిమ్మల్ని దర్శనం ద్వారా, ఇంటర్వ్యూస్ ద్వారా, స్వప్నములలో ఆశీర్వదించటంద్వారా దగ్గరికి చేర్చుకొన్నాను. ఆవిధమైన అనుబంధంవల్ల నీవు నా దివ్యత్వాన్ని గుర్తించి నా సన్నిధిలోఉంటావని నాద్వారా ఉద్ధరింపబడతావని నిన్ను ఈవిధంగా నా దరి చేర్చుకోవటం జరిగింది. ఇది అంతా కేవలం నీ కోసమే చేసాను. నీవు నీ దివ్యత్వం తెలుసుకోగలిగి ఆ దివ్యతను ప్రదర్శించేవిధంగా నీ నడవడికను మార్చుకుంటావని ఇలా మన మధ్య ఆత్మబంధం పటిష్టం చేస్తూ సాన్నిహిత్యం కలిగేలా చేసాను. ఇటువంటి విధానాలన్నీ ఇకముందు ఉండవు. సూక్ష్మరూపంలో నేను సాగించే దీక్షాకార్యక్రమాలలో నాతోపాటు భాగం పంచుకోవటానికి ఏ భక్తులు నా గురించి కూలంకషంగా తెలుసుకొని నన్ను బలంగా విశ్వసిస్తూ, నాతో కలసి పని చేయటానికి ఆత్రుతతో ఉన్నారో వాళ్ళందరినీ నేను ఆశీర్వదిస్తూ, నన్ను ఆశ్రయించేలా నా సన్నిధి చేరేలా అవకాశమిస్తున్నాను. నీవు ముద్దనహళ్ళికి నా కోసం వచ్చి నా నుండి నీవు కోరినవిధంగా అనుగ్రహం పొందాలని అనుకుంటే నీవు నిరుత్సాహపడక తప్పదు. అవును. ఏ వ్యక్తికి గానీ, లేక ఒక గ్రూప్‌కి గానీ నేను సూచనలు ఈయవలసివచ్చి నా సారధ్యంలో వారిని నడిపించవలసివచ్చినప్పుడు నా దీక్షాకార్యక్రమాలు వాళ్ళు సక్రమంగా నిర్వర్తించేవిధంగా మార్గనిర్దేశం చేస్తూ నేను అవసరం అయినప్పుడు ఇంటర్వ్యూస్ ఇస్తాను. నా దీక్షాకార్యక్రమముల ద్వారా ప్రజాహితం కలిగిస్తూ సమాజోద్ధరణ ద్వారా, మానవతను దివ్యస్థాయికి చేర్చడానికి మానవులలో పరివర్తన తీసుకొనిరావటానికి, మానవ చైతన్యమును మహోన్నతస్థానానికి చేర్చేవిధంగా శ్రమించటానికి, నీ సేవను నాకు సమర్పించుకోవటానికి మాత్రమే కానీ ఇంటర్వ్యూస్ కోసమో లేక ఏవిధమైన ప్రత్యేక అనుగ్రహాన్ని ఆశించి కానీ నా కోసం ముద్దనహళ్ళికి రావలిసిన అవసరం లేదు. ప్రశాంతినిలయం ఆశ్రమంలో ఉన్నప్పుడు నేను నన్ను మీకు సమర్పించుకున్నాను. ఇప్పటి పరిస్థితి వేరు. నేను నా దీక్ష మీద, నా దీక్షలో

పాలుపంచుకోవటానికి సిద్ధపడిన భక్తులమీద నా దృష్టిపెడుతున్నాను. నా దీక్ష, సేవాకార్యక్రమముల మీద, సేవాభావంతో దీక్షాకార్యక్రమములు కావిస్తున్న నా భక్తుల మీద ఆధారపడి ఉంది. నా దృష్టిలోపడటానికి భక్తులు తాపత్రయపడి నా అనుగ్రహం పొందిన రోజులు పోయాయని చెప్పవచ్చును. ఎన్నో దశాబ్దాలుగా నేను భౌతికరూపంలో మీకు అనుగ్రహం అందించటానికి ప్రయత్నించినపుడు మీరు ఆ అనుగ్రహాన్ని అందుకోలేకపోయిననూ ఆ స్మృతులను మననము చేసుకుంటూ ఆవిధముగా నా అనుగ్రహసందేశముల ద్వారా నీ దాకా చేరిన ప్రజ్ఞానఫలంగా మీకు లభ్యమైన ఆత్మజ్ఞానాన్ని మీలోనుండి అనుభూతం చేసుకోండి. నీవు ఎంతో గొప్ప అవకాశములను చేజార్చుకున్నావు. ఇప్పుడు కూడా కొన్ని అవకాశములున్ననూ సూక్ష్మరూపం ద్వారా ఆ అవకాశం పొందటం కష్టతరమనే చెప్పవచ్చును. కాబట్టి ఇక్కడనుండి ఆత్మపథంలో ఎంతవరకూ వెళ్ళాలనిఅనుకుంటున్నావు? నీవు ఏపరిస్థితిలో ఉన్నావో అదేస్థితిలో ఉంటూ కూడా నాలో ఆత్మగా లీనమవ్వాలన్న లక్ష్యంతో ఆధ్యాత్మిక సాధనలు కొనసాగిస్తూ ఉండగలిగితే నువ్వే దైవమన్న యదార్థం నీకు తెలినంతగా నీలో ఆత్మజ్ఞానం వృద్ధి చేయగలను. లేకుంటే నీవు నీ దేశంలోనే నా సూక్ష్మరూపాన్ని ఆరాధించే గ్రూప్ సభ్యునిగా చేరి సూక్ష్మరూపం ద్వారా స్వామి సాగించే దీక్షతో స్పందించి సేవాదృక్పథంతో సేవాకార్యక్రమములలో పాలు పంచుకునే ఇతర సభ్యులతో కలసి ఉండి సేవ చేసుకొనవచ్చును. నీకు నేను సరియైన దారిలో వెళ్ళగలిగేలా మార్గనిర్దేశం చేస్తాను కనుక నీ సేవాభావాన్ని ఆమోదించక ఇతరులు చేసే వ్యాఖ్యానాలకు నీవు విలువనీయనవసరం లేదు. నీతో ఏకీభవించనివారి విషయంలో నీవు భయపడవలసిన అవసరం లేదు. నేను సూక్ష్మరూపంలో కొనసాగబోయే రాబోయే ఆరు సంవత్సరాలలో నేను నిర్వర్తించవలసిన దీక్షాకార్యక్రమములు చాలా ఉన్నాయి. భారతదేశంలోనూ ఇంకా ఇతర దేశాలలో కూడా నా భక్తుల సహకారంతో నేను నా ప్రణాళికలు కార్యరూపం దాల్చుడానికి కృషి చేస్తున్నాను. మానవజాతిని ఉద్ధరించి మానవ చైతన్యమును ఆత్మజ్ఞానసాధనతో ఉచ్ఛస్థితికి చేర్చేలా సహాయపడటానికి ఎంతోమంది భక్తులు నా దీక్షలో పాలుపంచుకోబోతున్నారు.

18

ఈ మధ్య కాలంలోనే నా దృష్టిలోకి వచ్చిన విషయం ఏమిటంటే చాలామంది నా భక్తులు ఇతర గురువుల కోసం నన్ను విడిచివెళ్ళాలని నిర్ణయించుకోవటం. ఎందుకంటే వాళ్ళకి తోడుగా ఉండటానికి ఒక భౌతికఆకృతిలోనున్న గురువు అవసరం ఉన్నట్లుగా వాళ్ళు భావించటం జరిగింది. నేను సూక్ష్మరూపంలో భూమిపై ఉన్నప్పటికీ వాళ్ళకి కనులతో చూస్తే కనపడటానికి, గురువు సంభాషణ వినబడటానికి, గురువు దీవించేటప్పుడు గురుస్పర్శను అందుకోవటానికి ఒక భౌతికఆకృతి అవసరపడి ఉండవచ్చును. నిరాకార ఆకృతిని చేరుకోవటానికి ఈ భౌతికభావస్థాయి నుండి కొందరు భక్తులు బయటపడవలసిన అవసరం ఉంది. లౌకికరూపానికి ఇంకొక లౌకిక రూపం ఆధారం కావాలన్న స్థితి దాటిపోయే సమయం వస్తుంది. ఎందుకంటే గురువుకు, శిష్యునికి మధ్య ఎంతో చెప్పలేనంత భేదము ఉంటుంది. నిరాకార స్థితిలో మాత్రమే ఆత్మలో లీనం అవటం జరుగుతుంది. అప్పుడు మాత్రమే శిష్యునికి గురువుపై పూర్ణవిశ్వాసం ఏర్పడుతుంది. ఈ నిరాకారస్థితి తెలియక ముందు శిష్యునికి గురువు విషయంలో అనేకసందేహాలు కలుగుతాయి. సద్గురువు పరమాత్మగా సాక్షాత్కరించిననూ శిష్యుడు సత్యాన్ని గ్రహించలేని స్థితిలో ఉన్నప్పుడు ఇతరుల మనోభావాల వలన ప్రభావితమైన మనసుతో ఆలోచించటంవలన అనేక విధములైన అపోహలకు గురి కావటం జరుగుతుంది. ఇతరులు ప్రచారంచేసే అసత్యవిషయాలపై ఆసక్తిచూపటం మూలంగా భక్తుల మనసు చలించటం జరుగుతుంది.

19

నేను నా భౌతికరూపంలో ఉన్నప్పుడు నేను చాలా విషయములు చెప్పిననూ అందులో కొన్ని ఇప్పటిదాకా నిజం కాలేదు. ఉదాహరణకు నేను 96 సంవత్సరములు భువిపై సజీవంగా ఉంటానని చెప్పాను కానీ అలా జరగలేదు. నేను 85 సంవత్సరముల వయసులోనే శిథిలమైన నా భౌతిక ఆకారమును విడిచిపెట్టినాను. నేను ఎందుకని ఈ విధంగా చేయవలసి వచ్చింది అని చాలామందికి సందేహము కలగవచ్చును.

అందుకు కారణం వివరిస్తాను. సంఘటనలు ఇలా జరగాలని శిలాఫలకాలపై చెక్కబడి ఉండలేదు. సత్యం మాత్రమే మార్పుచెందనిదై ఉంటుంది. నేను ఎందువలన తొంబదిఆరు సంవత్సరాలకు నా జీవితమును పరిమితి చేసుకున్నానని మీకు అనిపించి ఉండవచ్చును. కానీ నేను తొంబదిఆరు సంవత్సరాలలో ఎంతవరకు పూర్తిచేయ సంకల్పించానో ఆ కార్యక్రమములన్నిటినీ పూర్తిగా నిర్వహించుటకు ఆ తొంబదిఆరు సంవత్సరాలు కాలమానికమని మీకు తెలియజేస్తున్నాను. ఇప్పుడు నేను నా సూక్ష్మరూపం ద్వారా నా పథకాల ప్రకారము నా దీక్షాకార్యక్రమాలను తొంబదిఆరు సంవత్సరాలకు పూర్తిచేస్తాను. ఇంకా కొన్ని సంవత్సరాలు మిగిలిఉంటాయి కాబట్టి ఇంకా ఎన్నో మానవోద్ధరణ కార్యక్రమాలను నిర్వహిస్తాను. అంతేకాక మానవచైతన్యమును దివ్యస్థాయికి తీసుకొనివస్తానని తెలియజేస్తున్నాను. ఇంకా ఎన్నో కార్యక్రమాలను పూర్తిచేస్తాను. ఎందుకంటే కాలపరిమితులు కానీ, నా గమనమునకు ఏ విధమైన పరిమితులు గానీ భౌతికరూపమునకు ఉన్నట్లుగా లేవని మీకు తేటతెల్లం చేస్తున్నాను. కానీ నా కార్యనిర్వహణకు నా దీక్షలో పాలుపంచుకొని నాలో భాగమైన నా భక్తులపై నేను ఆధారపడి ఉన్నాను. భువిపైనుండి భౌతికశరీర తాపత్రయము వలన లౌకికపరిస్థితులలో నిమగ్నమైన మానవతను భూమిపైనుండియే ఉచ్ఛస్థాయికి చేర్చటంలో నాకు సహకరించే నా భక్తులతో చేరి దీక్ష నిర్వహణ కావిస్తున్నాను. కాబట్టి నాకు, నా కార్యనిర్వహణకు భౌతిక శరీరం అవసరం లేదు. మీకు భౌతిక ఆకృతి ఉంది కనుక మీరు మీ దివ్యత్వాన్ని నా దివ్యసాన్నిహిత్యంలో తెలుసుకొనగలుగుతారు. నేను భౌతికరూపంలో ఉన్న భక్తులకు దూరంగానే ఉన్నా వాళ్ళద్వారా మానవత్వ మహోద్ధరణకు, మానవతకు దివ్యత్వాన్ని కలిగించి దివ్యోన్నత స్థాయికి చేర్చటానికి పూనుకొనిఉన్నాను.

20

ఏ భక్తులైతే నా విషయంలో పొరబడి ఎందుకని నేను నా భౌతికశరీరమును ముందుగా విడిచిపెట్టవలసివచ్చింది అనే విషయంలో అనేక విధములైన ఊహాగానాలు చేస్తున్నారో అవన్నియూ నిజం కాదు. మీరు కాలప్రమాణంగా తీసుకొనే పంచాంగం నా జీవనకాల పరిమితిని నిర్ణయించలేదు. ఇలా నా విషయంలో జరగటానికి కారణం మానవుల

అవసరాలను గుర్తించి సహకరించటం, మానవుల బాధలను చూడలేక వాళ్ళ దుష్కర్మలను నేను స్వీకరించటం, నా భక్తుల హార్ట్ ఎటాక్, ఇతర వ్యాధులను స్వీకరించి వాళ్ళు ఎక్కువకాలం భూమి మీద ఉండేలా చేయటం ఆ కాలంలో నా శరీరం వ్యాధిగ్రస్తం కావటానికి కారణములు. నాలో ఉత్పన్నమైన ఎన్నో శివలింగాలను నేను వెలికి తీసుకొనిరావటం వలన నా శరీరం ఎంతో అధికమైన ఉష్ణోగ్రతల తీవ్రతకు లోనుకావలసివచ్చింది, నేను ఎప్పుడూ నా దీక్షాకార్యక్రమ నిర్వహణలో పాల్గొనటంవలన అధికశ్రమను వృద్ధావస్థలో ఉన్న నా శరీరం తట్టుకోలేకపోవటం, మీ బాధలు నయం చేయటానికి, మిమ్మల్ని ఉద్ధరించటానికి నిరంతరం నేను నా శరీరం నుండి వర్షింపజేసిన తీవ్ర ప్రకంపనాభరిత దివ్యశక్తులు నా శరీరంపై ప్రతికూలశక్తుల దుష్ప్రభావాన్ని కలిగించటం, నేను నా పూర్ణ నిస్వార్థ హృదయంతో నిర్వికారంగా నా శరీరం పైబడిన ఈ దుష్ట శక్తుల ప్రభావాన్ని ఉపసంహరించకపోవటం ఇతర కారణాలని చెప్పవచ్చును. అప్పుడూ ఇప్పుడూ ఎప్పుడూ నేను మీ దివ్య చైతన్యం ఉచ్ఛస్థితికి తీసుకొని రావటానికి నా దీక్ష మీదనే సదా దృష్టిపెట్టి ఉంటున్నానని మీకు ధ్రువపరుస్తున్నాను.

21

నా కరుణను, నా దీవెనలను పొందటానికి నా సన్నిధికి విచ్చేసే నా భక్తుల విషయంలో ప్రశాంతినిలయం ఆశ్రమం వాలంటీర్స్ నా బోధను అనుసరించి ప్రవరిస్తూ నాకు ప్రతినిధులుగా ఉన్నామని గుర్తుంచుకొని ఆచరణాత్మకమైన సాధనను కొనసాగించవలెను. నా దృష్టిలో ఎటువంటి తారతమ్యములు లేవు. అందరూ భగవంతుని దివ్య సంతానమే. నా సిద్ధాంత ప్రబోధములను ఆచరిస్తున్నంతవరకూ, భగవాన్ సత్యసాయిబాబా భక్తునిగా ఉండవలసిన తీరుగా ఉన్నంతవరకు వాలంటీర్స్ విషయంలో నేను అనుకూలంగానే ఉంటాను.

22

ఈ రోజు నా సూక్ష్మరూప దీక్ష గురించి ఇంకా చెప్పాలని అనుకుంటున్నాను. ప్రపంచానికి ఆదర్శంగా ఉండేటట్లు మానవాళి భౌతిక, ఆధ్యాత్మిక అభ్యున్నతి కోసం నైతికంగా అభివృద్ధి చెందటంకోసం నేను చాలా స్కూల్స్, కాలేజెస్, హాస్పిటల్స్ నిర్మించి వృద్ధిచెందేలా చూడాలన్నది నా ప్రణాళికలో ముఖ్యమైన అంశం. ప్రస్తుతం నా దృష్టి భారతదేశంలో ఆధ్యాత్మిక అభ్యుదయం, ఉద్ధరణ అనే అంశాలపై ఉన్ననూ, క్రమంగా ప్రపంచంలోని అన్ని దేశాలలోనూ మానవాళి అభ్యుదయం సాధనాపరంగా సర్వవిధాలా వ్యాప్తిచెందేలాచూడాలన్నది నా ఆశయం. నేను నా దీక్షాలక్ష్యాలను నా భక్తులకు ఈ విధంగా వివరిస్తున్నాను. నాతోపాటు పనిచేసే నా భక్తులకు నా పథకాలన్నీ తెలియటానికి కారణం నేను నా ధ్యేయాన్ని కనులకు కట్టేలా చూపించటం. నేను నా భక్తులందరినీ నాతో చేరి సహకరించమని, మానవోద్ధరణకు ఆత్మజ్ఞాన అభివృద్ధికి సహాయపడమని పిలుపునిస్తున్నాను. నా దీక్ష ఇప్పుడే మొదలైనది కానీ ఇంకా ఎన్నో స్కూల్స్, కాలేజెస్, హాస్పిటల్స్ నిర్మించబబడేకొద్దీ, వర్ల్డ్ యూత్ కాన్ఫరెన్సెస్ (ప్రపంచ యువత సమ్మేళనం) ఉచితంగా నిర్వహించబడి అధికంగా జరిగేకొద్దీ ఈ దీక్షాకార్యక్రమములు క్రమేణా అభివృద్ధి పథంలో వ్యాప్తి చెందుతాయి. ఈ నవనవోన్మేషమౌ ఈ దీక్షాకార్యక్రమములు ఎంతో కార్యదక్షతతో నిర్వహించబడవలసిన అవసరము ఉండటమేకాక ఎంతో నిర్దిషమైన ప్రణాళికలకు అనుగుణంగా ముద్దనహళ్ళిలో సత్యసాయి లోకసేవ ట్రస్ట్ అనే ఛత్రం క్రింద చేరి కార్యరూపము దాల్చవలసి ఉన్నాయి. ప్రశాంతినిలయంలో నేను భౌతికరూపంలో ఉన్నప్పుడు కొన్ని దశాబ్దములు పట్టిన కార్యక్రమములు నేడు నా సూక్ష్మరూపదీక్షతో కొన్ని సంవత్సరములలోనే కార్యరూపం దాలుస్తున్నాయి. ఇక్కడ నీకు గొప్ప అవకాశములు దొరకటమే కాక నా సారధ్యంలో మానవాళికి సేవ చేయటానికి నీవు వేసే ప్రతి అడుగులోనూ నా సహాయం లభ్యమై నీకు ఆత్మానందం స్వంతమౌతుంది. నేను మానవోద్ధరణతో కూడిన నా ఆధ్యాత్మిక దీక్ష విశ్వవ్యాప్తి చెందేకొద్దీ ఇంకా భవిష్యత్తులో ఎన్నోదేశాలలో పర్యటించవలసిన అవసరం ఉంది. ఇంతవరకూ ఏ అవతారంలోనూ జరగనివిధంగా ప్రపంచంలోని అనేక దేశాలలోని సాయి సెంటర్స్ లోనూ, భక్తుల గృహాలలోనూ

నేను ఆహ్వానింపబడతాను. అనంత ఆత్మప్రేమవలననూ, కరుణ వలననూ నేను తమ గృహములకి రమ్మని ఆహ్వానించే భక్తుల ఆహ్వానాలను స్వాగతించటం జరుగుతున్నది. సాయిసెంటర్స్ కి ఆశీర్వచనములు అందించటానికి, ఆత్మజ్ఞానోద్ధరణ జరిగేలా చూడటానికి వాళ్ళకు ఈవిధంగా దీవెనలు అందజేస్తున్నాను. నా మానవోద్ధరణ దీక్షలో మహత్తర ప్రయత్నాలకు సహకరిస్తూ నా మానవతాదీక్షకు సంబంధించిన ప్రాజెక్ట్స్ లో పాల్గొనే నా భక్తులను ఎల్లలు లేని ఆత్మప్రేమతో ఆశీర్వదిస్తున్నాను.

23

నేను మీకు నా సూక్ష్మరూపంలోనుండి నేను సాగించే దీక్షను గురించి ఇంకా తెలియజేయాలనుకుంటున్నాను. నా భక్తులకోసం అత్యుత్తమవిలువలతో సత్కార్యాలు చేయాలన్నది నా తపన. నా సేవ చేస్తున్నభక్తులందరి కోసం, నా స్టూడెంట్స్ కోసం ముద్దనహళ్ళిలో ఉచిత విద్య, ఉచితంగా అన్నివేళలా భోజనాది సదుపాయాలు కల్పించటం కోసమే ఇక్కడ ముద్దనహళ్ళి ఆశ్రమప్రాంగణంలో ఇన్ని భవనాలు నేను నిర్మించటం జరిగింది. నేనునా భక్తులను కలుసుకోవటంకోసం ప్రపంచపర్యటన చేస్తూ ఉన్ననూ, ముద్దనహళ్ళిలోనూనా భక్తులు నాకోసం వచ్చినపుడు వారిని ఆదరిస్తూనే ఉన్నాను. నా భక్తులపై ఉన్న ప్రేమతోనే నేను వారికి ఉచిత వసతిని కల్పిస్తూ, ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండా ఫ్రీ రిఫ్రెష్మెంట్స్ వంటి సదుపాయాలు అందజేస్తున్నాను. నా భక్తులు ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండా ఏ బాధలూ పడకుండా అన్నిసౌకర్యాలతో ముద్దనహళ్ళి ఆశ్రమంలో నాకోసం వచ్చినప్పుడల్లా ఉండటానికి ఈ వసతులన్నీ ఏర్పాటు చేసాను.

24

చాలా తక్కువమందికి మాత్రమే ఈ విషయం తెలిసినప్పటికీ నా భౌతికరూపంతో పాటే నా సూక్ష్మరూపంకూడా ఉండేది. జ్ఞానులైన వాళ్ళందరికీ భౌతికరూపంతో పాటు జన్మించిన సమయం నుండీ దానితో సరిపోలిన సూక్ష్మరూపం కూడా ఉంటుంది.

కాలధర్మం చెందినపుడు భౌతికరూపం నుండి విడిపోయినప్పుడు సూక్ష్మరూపం ఎక్కడకు వెళ్ళాలని కోరుకుంటే అక్కడకు వెళ్ళగలదు. నా విషయంలో నా హృదయానికి ఎంతో ప్రియమైన ముద్దనహాళ్ళిలోని **"ఆనందం"** సౌధం లోని నా గదికి నేను వెళ్ళటం జరిగింది. నేను నా వ్యాధిగ్రస్తశరీరం నుండి ఇంకా ముందుగా విముక్తం కావాలని ఆత్రుతపడినాను. కానీ ఆ విషయం ప్రశాంతినిలయం ఆశ్రమంలోని నా భక్తులకు తెలియలేదు. ఒకటి రెండు క్షణాలలో నేను ముద్దనహాళ్ళిలోని నా మందిరానికి చేరి శరీరాన్ని విడిచిపెట్టి భారం తీర్చుకున్నానని నిరామయంగా భావించాను. తరువాత జరిగిన విషయములు మీకు తెలుసు కాబట్టి నేను ఇక్కడ ప్రస్తావించటం లేదు. నాకు నా భక్తులు, వారి అవసరాలు అన్నీ కూలంకషంగా తెలుసు కనుక వాళ్ళు నా సహాయం కోసం నన్ను పిలిచినప్పుడు నేను వెంటనే వాళ్ళ ప్రార్ధన విని స్పందిస్తాను. కాబట్టి నా గురించి నాకు ఆలోచించుకునే సమయం అప్పుడు లేకపోయింది. నేను ఎప్పుడూ నా భక్తుల హృదయభావనలూ, మనోభావాలు గ్రహిస్తూ వాళ్ళకి స్వాంతన కలిగేలా నేను వాళ్ళతోనే ఉన్నానని ధ్రువపరుస్తుంటాను. శరీరం విడిచిన తరువాత కూడా నేను నా శక్తితో నా ఆత్మప్రేమతో వాళ్ళ చుట్టూనే ఉన్నప్పటికీ వాళ్ళు కోరేది భౌతికరూపం కాబట్టి ఆ రూపం చుట్టూనే వాళ్ళ మనసు భ్రమిస్తూ ఉండేది. మీరుకోరినవిధంగా నేను గోచరించలేకపోవటం వలన మీ సద్గురువును దైవమును అయిన నాకు కూడా అప్పుడు హృదయం భారంగా అనిపించింది. కాబట్టి నేను కాలమే నా భౌతికరూపం కోల్పోయిన భక్తులను సమాధానపరుస్తుందని కొంతకాలం ఎదురుచూసి క్రమంగా వాళ్ళకి వివేకాన్నిచ్చి, గాయపడిన వాళ్ళ హృదయాలను ఓదార్చి, మనసు గాయాలు నయం చేసి వాళ్ళ ఆలోచనా విధానంలోనే ఉన్న పొరపాటు వాళ్ళకు తెలిసేలా చేసాను. యదార్ధంగా పరమాత్మనైన నా సన్నిధిని నా భక్తులు అనుభూతం కావాలని నేను కోరుకున్నాను. నేను లౌకిక రూపాన్ని కాదని పరమాత్మ అని తెలియటానికి నా భక్తులకు చాలా కాలం పట్టింది. ముద్దనహాళ్ళిలోనే ఉండి తిరిగి భౌతికరూపంలో రావటం విషయంలో తీవ్రచింతన కావించాను కానీ లౌకికరూపంలో దర్శనమీయలేదు. అందుకు కారణం నేను భౌతికరూపంలో వచ్చి ఉంటే నా భక్తులకు ఆధ్యాత్మిక ప్రగతి ఎంతో ఆలస్యం కాక తప్పదని నేను భావించాను. ఇప్పుడు నా భక్తులకు ఆత్మజ్ఞానం పొందటానికి త్వరలో జ్ఞానోదయం కావటానికి అవకాశం కలిగింది. జరిగిన ప్రతి సంఘటన మీ ఆధ్యాత్మికఉన్నతి కోసం తద్వారా

మీకు నిరంతర ఆత్మానందం స్వంతం కావటం కోసం మాత్రమే. మీరు యదార్థం ఆలోచించలేకపోయిననూ నేను రూపుదిద్దే ప్రణాళికలు అత్యుత్తమమైనవి. నా సూక్ష్మరూపం ఇలా పునరావతారంగా రావటానికి కూడా ఇది వర్తిస్తుంది. మీరు ఇప్పుడు అంగీకరించలేకపోయిననూ, మీకు కూడా ఎంతో లాభం హఠాత్తుగా జరిగిన ఈ సంఘటన వలన కలుగుతుంది. ఇంతకుముందు ఇలా ఏ అవతారములోనూ జరగకపోవటం వలన నన్ను సూక్ష్మరూపంగా అంగీకరించటానికి మీరు భయపడి అపరాధం చేస్తున్నామని మీరు భావించవచ్చును. మీరు సూక్ష్మరూపాన్ని విశ్వసిస్తే మీ సద్గురువు, దైవం అయిన సత్యసాయిబాబా మీరు భ్రమకు లోనవుతున్నారని భావించవచ్చునని మీరు సంశయింపవచ్చును. మీరు ఎటూ నిర్ణయించుకోలేక పోతున్నారని నాకు తెలుసు. కానీ సూక్ష్మరూపం సత్యమని, నేను ఎక్కువకాలం సూక్ష్మరూపంతోనే ముద్దనహళ్ళిలో స్వచ్ఛందంగా నా స్వయంనిర్ణయంతోనే నివసించాలని నిర్ణయించుకున్నానని మీకు నేను ధ్రువపరుస్తున్నాను.

25

ఈ రోజు ఒక క్రొత్త రోజు అవుతుంది కానీ నిన్నటిలానో లేక అంతకు ముందు గడిచిపోయిన ఇంకొకరోజులాంటిది అవదు కదా! ప్రపంచం మారిపోతూ ఉంటుందని, ఇది ఇలాగే ఉండిపోతుందని అనుకోడానికి ఏదీ శాశ్వతము కాదని మీకు నేను చెప్పలేదా! నీ భౌతికశరీరము,మనసు ఏ విధముగా అశాశ్వతమైనవో ఈ సత్యసాయిబాబా శరీరము కూడా మార్పు చెందే ప్రపంచంలో భాగమే కాబట్టి ఆ శరీరము కూడా మారిపోయే అంశమే. ఎప్పుడు నా మనసు మార్చుకోవాలిసిన సమయమొస్తుందో అప్పుడు నా నిర్ణయాలను నేను మార్చుకోవలసివస్తుంది. శరీరధారులు కానీ ఇంకనూ దైవం యొక్క అవతారాలు కూడా శిలావిగ్రహాలు కావు. వినూత్నసృష్టికి ఆలంబనమై నిరంతరం ప్రవహించే చైతన్య ప్రవాహాలని చెప్పవచ్చును. నువ్వు అంగీకరించినా తిరస్కరించినా ఈ విధంగానే జరగవలసి ఉంది. నా పథకాలను రూపొందించిన తరువాత కూడా పరిస్థితులకు అనుగుణంగా నా నిర్ణయాలను కూడా మార్చుకోవటం జరిగింది. ఇప్పటికైనా మీ మనసును దీప్తివంతం చేసుకొమ్మని మీ బుద్ధికి బోధిస్తున్నాను. బుద్ధికి సత్యమేమిటో తెలుసు కాబట్టి బుద్ధి సత్యమును అంగీకరించుటకు అవకాశం ఉంటుంది.

ఇప్పటికీ చాలా మంది భక్తులు దైవం అనుగ్రహించిన బుద్ధిని ఉపయోగించటము లేదు. భావోద్వేగ సంబంధితమైన మస్తిష్కంతో వ్యవహరిస్తూ నా భౌతికరూపు దూరమైపోయిందన్న చింత నీడలా వెంటాడుతుండగా తప్పుద్రోవ పడుతున్నారు. ఈ విధంగా జరిగినందుకు మీ భావోద్వేగపు మనసు గాయపడిననూ ఆ గాయాలు మానిపోవాలంటే మీరు మీ దృష్టిని నాపై కేంద్రీకరించవలసిఉంది. మీరు స్వయంగా మీ మనసుకు స్వాంతన కలిగించలేరు. నా సాంగత్యంలోనే మీకది సాధ్యపడుతుంది. మీకు కలిగిన ఈ మానసిక వ్యధకు కారణం నేను నా సంకల్పానుసారం విచ్చేసినపుడు మీరు అంగీకరించకపోవటం. మనోప్రకృతి ఎప్పుడూ పరిచయమైన దైవసంబంధాన్ని స్వాగతిస్తుంది కానీ అనూహ్యమైన సంబంధములను తన రక్షణకు సురక్షతకు ప్రతిబంధకంగా భావిస్తూ అవరోధాలుగా పరిగణిస్తుంది. నేను భువిపై లేనని భావించి మీలో చాలామంది నాకుదూరంగా ఉన్నారు. నేను సూక్ష్మరూపంలో ఇక్కడే ఉన్నాను. ఈ అపూర్వ సంఘటన మీకు ఆనందం కలిగించి ఉండవలసినది. నేను మీ అందరి మధ్యనే ఉన్నాను, నా ఆకృతి యొక్క ప్రకృతి మాత్రమే మార్పు చెందినది కనుక మార్పుకు లోనయినది ఆకారము మాత్రమే. నేను ప్రశాంతినిలయం ఆశ్రమములో ఉన్నపుడు ఏవిధంగా నా దీక్ష నిర్వర్తించానో అదేవిధంగా ఇక్కడ కూడా నా కార్యనిర్వహణ కావిస్తున్నాను. నా నివాసం మాత్రమే మారినది. మీ ఆలోచనా విధానము మార్పు చెంది మీరు యదార్ధమును గ్రహిస్తారని విపులంగా మీకు వివరిస్తున్నాను. మీకు ఈ విషయములోఅవగాహన కలిగించవలసిన అవసరం ఉంది. ఈ అపోహలు మాని సూక్ష్మరూపినైన నన్ను గురువుగా, దైవంగా భావించి హృదయంలో ధ్యానిస్తే, నా సారధ్యంలో మీ ఆధ్యాత్మిక జీవితంలో ఆత్మోన్నతి త్వరితముగా సాధించవచ్చున్న యదార్ధమును గుర్తించి వర్తించవలెను.

26

ప్రియ భక్తులారా! నేను ఇంకా మీతో పంచుకోవాలనుకున్నది చాలా ఉంది. ఈ సూక్ష్మరూపంలో నా అవతారం ఇంకా కొద్దికాలమే పరిఢవిల్లుతుంది. ప్రశాంతినిలయం ఆశ్రమంలో సత్యసాయిబాబాగా నేను అవతరించి ఇప్పుడు మరలా ఆ అవతారాన్ని, ఆ అవతారంలో నేను ప్రారంభించిన దీక్షను పునఃప్రారంభం చేసి ఇప్పుడు సూక్ష్మరూపంలో

కొనసాగిస్తున్నాను. ప్రపంచమంతటా ఉన్నఎంతోమంది భక్తుల సహకారంతో సూక్ష్మరూపంతో ఉన్న నేను కావిస్తున్న ఈ నా దీక్ష ఆరు సంవత్సరాలలో పూర్తి అయిపోతుంది. నా దీక్ష సూక్ష్మరూపంలో కొనసాగించటం విషయంలో సందేహించవలసిన అవసరం కానీ భయపడవలసిన అంశం కానీ ఇక్కడ ఏమీ లేదు. అందుకు బదులుగా నేను మిమ్మల్ని విడిచి ఎక్కడికీ వెళ్ళలేదనీ ఇంకా భూమిపైనే ఉన్నాననీ మీరు ఆనందంగా ఉండాలి. నేను మీరు కనుగొనలేని సుదూరాలకు తరలి వెళ్ళానని మీరు కలత చెందవలసిన అవసరం లేదు. మీరు తెలుసుకోవలసిన సత్యం ఏమిటంటే మీరు బహిర్గతంగా నాకోసం వెదకవలసిన పని లేదు. మీరు చేయవలసినది ఏమిటంటే నా సన్నిధిని అనుభూతము కావటానికి మీ హృదయాన్ని శోధించటం. ఇప్పుడే కాదు. నేను ప్రశాంతినిలయం ఆశ్రమంలో కానీ ఇంకా ఇతరప్రదేశాలలో కానీ దర్శనమిచ్చినప్పుడు కూడా నేను ఈ విషయమే చెప్పటం జరిగింది. అంతేకాదు ఇక్కడ నేనుఈ సూక్ష్మదేహంలో ఉన్నప్పుడు సేవిస్తున్న భక్తులు కూడాహృదయం నుండేనన్ను సేవిస్తున్నారు. నేను భౌతికరూపంలోఉన్నప్పుడు కానీ, సూక్ష్మరూపంతో ఉన్నప్పుడు కానీ ఎప్పుడైననూ నే కోరేది నన్ను మీ హృదయంలోనుండి సేవించాలనే.నేను ఇప్పుడు మీకు ఇంకొక విషయం కూడా చెప్పదలచుకున్నాను. నాకు ప్రాతినిధ్యం వహిస్తూ నా కోసం నా దీక్షా కార్యక్రమ నిర్వహణకావిస్తూ, నాతో ఆత్మబంధం కోరుకునే భక్తులు నిస్వార్ధంగా శాలరీ లాంటి ఎటువంటి ద్రవ్యము ఆశించకుండా నాకోసం శ్రమిస్తున్నారు. వారి దైవం, సద్గురువు అయిన నా పై ఉన్న అవ్యాజమైన ప్రేమతో నిర్మలంగా నన్ను సేవిస్తున్నారు. వేలాది భక్తులు ధనమన్నది నా నుండి కోరకుండా నా కోసం ఆత్మార్పణం కావించుకుంటున్నారు. ఇంతతక్కువకాలములో నా ప్రణాళిక ప్రకారము ఇంతగా కార్యనిర్వహణ జరగటానికి ఇది ఒక ముఖ్య కారణము. అంకితభావంతో నిస్వార్ధసేవ చేసేఎంతోమంది భక్తులు, మానవత్వాన్ని ఉత్కృష్ట స్థాయికి చేర్చి ఆత్మదివ్యత్వం అవగతంఅయేలా చేయటానికి ఎంతో అవసరం. మానవ చైతన్యం దివ్యపధానికి చేరుకున్నప్పుడు మానవులందరూ ఆత్మప్రేమతో, విశ్వప్రేమతో సామరస్యంగా జీవిక సాగించటం నేర్చుకుంటూ పరివర్తన చెందిన మనసులతో సాధన కావిస్తూ పూర్ణ ప్రశాంతినిలయంగా మారిన వసుధపై మనుగడ సాగించగలరు.

27

నా ప్రియ భక్తులారా! సత్యసాయిబాబా అయిన నేను నా సూక్ష్మరూపం ద్వారా మీ అందరితో సంభాషిస్తూ ఉన్నాను. ఈసరికి మీకు నా సూక్ష్మరూపము సత్యమైనదన్న విషయంలో ఏ సందేహమూ ఉండదని నేను భావిస్తున్నాను. మీరు నన్ను మీ హృదయవాసిగా అనుభూతము కావించుకోవాలని అనుకుంటే నా భౌతికరూపము గానీ, సూక్ష్మరూపం గానీ ఏమైననూ భేదము లేదు. ఇంకొక విషయం మీకు తెలియజేయదలుచుకున్నాను. గతంలో ఏ అవతారం కానీ ఏ యోగులు కానీ భౌతికరూపం వదిలిపెట్టిన తరువాత ఏ సంస్థలను కానీ సంస్థానాలను కానీ నేను పర్యవేక్షిస్తున్నట్లుగా జాగ్రత్తగా తదేక దృష్టితో కనిపెట్టుకునిఉండటం జరగలేదు. ఇక్కడ ఎన్నో విద్యాలయాలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, హాస్పిటల్స్ ఎంతో నిశితమైన పర్యవేక్షణలో సమర్ధవంతంగా నడిపించవలసిన అవసరం ఉంది. నా భక్తులు నా మీద ప్రేమతో నిస్వార్ధసేవ చేస్తూ ఈ సంస్థలను చక్కదిద్దవలసినదే కానీ లేకుంటే ఈ సంస్థలు దినదిన ప్రవర్ధమానమవటము సాధ్యం కాదు. నా నిరంతరదీక్షలో నాభక్తులు మానవత్వాన్ని ఉన్నతమైన దివ్యస్థాయికిచేర్చడంలో ప్రముఖపాత్ర వహిస్తున్నారు. నా భక్తులు నేను భౌతికరూపంలో ఉన్నప్పుడు నా జీవితమే సందేశంగా తీసుకొని ఆచరణాత్మకంగా నా బోధనలను ప్రచారం చెయటం విషయంలో కూడా నేను వాళ్ళ మీద ఆధారపడుతున్నాను కనుక నా భక్తులు నాకు ఎంతో ముఖ్యమైనవారు. నా భక్తులు నా సందేశాలను మననం చేస్తూ ఆచరణలోకి తీసుకొనిరావాలని నా బోధనలను అనుసరించాలని తద్వారా నాసిద్ధాంతాలను లోకవిదితం చేయాలని నా ఉద్ధేశ్యం. మీ ఆత్మోద్ధరణ విషయంలో నా సారథ్యం అవసరం అయినప్పుడు నన్ను తప్పకుండా పిలవండి. నేను మీకు మీ సాధన విషయంలో అవసరమైనవి మీకు అందజేస్తాను. నా భక్తులు నాకు ఎంతో ప్రియమైన వారు. నా భక్తులు నన్ను సమగ్రంగా తెలుసుకుంటూ తమ హృదయంలో సత్యసాయిబాబా అయిన నా సన్నిధిని నా ఆత్మ ప్రేమని అనుభూతం కావాలని నా కోరిక.

28

నా ప్రియ భక్తులారా! నేను హృదయపూర్వకంగా ఇంకా కొన్ని ముఖ్యమైన విషయములు మీతో చెప్పాలని అనుకుంటున్నాను. నాకు నీలోని ప్రతిఆలోచన, ప్రతి భావం తెలిసినవే. నీలోని ఆలోచనలకు, నీ మనోభావాలకు అనుగుణంగా నా ప్రతిస్పందన ఉంటుంది. నీ అభిప్రాయం నా విషయంలో ప్రతికూలంగా ఉండి నీవు నాపై భక్తిభావంతో ఉండకుండా నాపై ఆత్మప్రేమ కలిగిఉండకపోతే నీకు నాకు మధ్య అగాధం పెరిగిపోతుంది. నా భక్తులైన మీరు ఏవో కారణాల వలన కలిగిన అపోహలతో విశ్వాసం కోల్పోతే ఆ ప్రతికూలత మనమధ్యనఉన్న ఆత్మ బంధంలోకి ప్రవేశించి మన బంధాన్ని కలుషితంచేసే ప్రమాదం ఉంది. నా భక్తుల మనోభావాలు ఈవిధంగా మార్పులు చెందకూడదని నేను కోరుకుంటున్నాను. ఈ ప్రాపంచిక విషయములు మన హృదయాల నడుమనున్న ఆత్మబాంధవ్యాలను మలినపరచకుండా నిశ్చలభక్తితో ఉండగలగటం నా భక్తుల చేతులలోనే ఉంది.

29

భారతదేశంలోనూ, ఇంకా విదేశాలలోనూ మానవులలో జాగృతిని పొందుతున్న ఆత్మ మూలంగా నేను అందిస్తున్న సందేశాల ద్వారా ఎక్కడైతే ముముక్షువులు స్ఫూర్తిని పొంది ఒకచోట చేరి తమ ఆత్మప్రగతి కోసము శ్రమిస్తున్నారో అటువంటి దేశాలలో నేను ఆధ్యాత్మిక కేంద్రాలు ఏర్పాటుచేస్తున్నాను. ఇప్పుడు నేను సూక్ష్మరూపంతో అందించే సందేశాలు ప్రశాంతినిలయం ఆశ్రమంలో ఉన్నప్పుడు నేను భౌతిక రూపంలో ఉన్నప్పుడు ఇచ్చిన సందేశాల కంటే సర్వజనశ్రేయోదాయకమైనవి. ఈ సందేశాలు ఒక దేశంతో గానీ, ఒక మతంతో గానీ కాక, ఒక కులంలో కానీ, ప్రజల లక్షణాలకు సంబంధించినవి కాక అన్ని దేశాలలోని ప్రజలందరి కోసం ఉద్దేశించినవి అయి ఉన్నాయి. దైవం అల్లా గానో, సాయిబాబా గానో, యెహోవాగానో, బుద్ధుడిగానో పిలవబడుతున్ననూ, అందరూ ఒకే దైవం సంతానమే. సర్వమతసారమేమిటి అంటే జనులందరికీ హృదయాలలో ప్రకాశించే సత్యప్రమాణమైన ఆత్మ ఒకటే.

30

మీరు హృదయపూర్వకంగా మీ హృదయంలో ఉన్న నాకు వాగ్దానం చేయవలసిన సమయం వచ్చేసింది. మీ హృదయంలో నుండి నన్ను మరలా హృదయవాసిగా దర్శించబోతున్నతరుణంలో క్షణకాలం కూడా కాలయాపన చెయ్యకండి. అలా ఆలస్యం చేయటంవలన గురువును, దైవమునూ అయిన నా ద్వారా దైవత్వమును అనుభూతమై ఆత్మ స్వాతంత్ర్యం సాధించగల సమయం కొంత వృధాఅయినట్లే. నేను మీకు రాబోతున్న ముందు జన్మలలో కూడా మీకు గురువుగా, దైవంగా ఉండబోతున్నాను. మీరు జన్మించటానికి ముందుగానే నా దీక్షాకార్యక్రమములలో మీరు నిర్వహించవలసిన ముఖ్యమైన పాత్ర నిర్ణయమైపోయినది. మానవ జాతిని ఆత్మస్థితిలోకి చేర్చి వారిలోని దివ్యతని మేలుకొలిపే ఉత్కృష్టమైన ఈ నాటకములో మీ పాత్ర అనుసరించవలసిన మార్గములన్నీ మీ గురువుగా మీకు బోధించవలసిఉంది. మీ బాధ్యతను గుర్తించి మానవజాతికి మీరు చేయవలసిన నిస్వార్థసేవ గురించి మీకు నేను వివరించిన సాధనాపథంలో ముందడుగు వేయమని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. విస్తారంగా విశ్వసేవ చేయవలసిఉంది కాబట్టి నా సారధ్యంలో మీరంతా మీ బాధ్యత నిర్వర్తించవలసిన అవసరం ఎంతైనా ఉంది. శుద్ధహృదయంతో నన్ను ఈ సత్యసాయిబాబాను హృదయంలోనుండి ప్రార్థించి సాత్వికభావాలతో అహంకారం లేకుండా నాకు శరణాగతి చేసి నిన్ను నీవు ఆత్మార్పణ చేసుకోగలిగితే నీవు నాకు చేయదలచుకున్న సేవ ఏ మార్గములో సాధ్యపడుతుందో ఆ విధంగా నీకు మార్గనిర్దేశం చేస్తాను. నా ప్రతినిధి ఎవరో ఒకరి ద్వారా ఏ సేవా కార్యక్రమములు నీకు అందుబాటులో ఉన్నాయో నీకు తెలిసేలా చేస్తాను. వాటిలో ఏదో ఒక సేవా కార్యక్రమమును నీవు నిర్ణయించుకోవలసి ఉంటుంది.

31

నీవు విశ్వసించినంత మాత్రాన నేను నీకు దూరంగా ఎక్కడికో వెడలిపోయానన్న వార్త సత్యము కాదు. సత్యమనునది భూత, వర్తమాన, భవిష్యత్ కాలములలో ఎప్పుడూ

ఒక్కటే అయిఉండేది మాత్రమే. అన్ని విషయాలలోవలే సత్యమన్నది కాలమువలన కానీ, సందర్భానుసారంగా కానీ మార్పుచెందేది కాదు. కనుక సత్యసాయిబాబా అనే నేను ఎటువంటి మార్పుకు అయినా గురి అవటం అసంభవం అనియూ మరియూ శాశ్వతంగా ఉండే సత్యస్వరూపమే నేనని తెలుసుకుంటారని మీకు మరలా గుర్తుచేస్తున్నాను. నా విషయంలో రాకపోకలు అనేవి ఉండవు. నేను మీకు ప్రత్యక్షంగా సహాయపడకపోయిననూ మీలో మీతో, మీకు అన్నివైపులా ఉంటూ సర్వత్రా వ్యాప్తమై ఉండటమే కాక మీ హృదయంలో సదా కొలువై ఉన్నాను.

32

నేటి కాలంలో చాలామంది ప్రజలు ఒక మనసులోకి ఒక విషయంవచ్చినపుడు ఆ విషయం సత్యమైనదా, శుద్ధమైనదా, ప్రేమమయమైనదా, కరుణాపూర్ణమైనదా, గౌరవనీయమైనదా, సహాయకరమైనదా, అహింసాకారకమైనదా అన్నవిషయం చింతన చేయకుండా వ్యాఖ్యానించటం ప్రారంభిస్తారు. ఈ విధముగా ఆలోచనచేయటం, విమర్శించటం అనేది తప్పుదారి పట్టటమే కాక అధర్మవర్తనమని కూడ అనిపించుకుంటుంది. అంతేకాక ఈవిధంగా ఆలోచన చేయటం, ఆలోచనలకు అనుగుణంగా సంభాషించటం, ఆ సంభాషణకు సరిపోలేవిధంగా కఠినంగా ప్రవర్తించటం ఇవి అన్నియూ Help Ever, Hurt Never “ఎప్పుడూ సహకరించు ఎవరినీ బాధించకు” మరియూ Love All, Serve All “అందరినీ ప్రేమించు, అందరినీ సేవించు” అనేటువంటి నా బోధలకి వ్యతిరేకమైనవని భావించవచ్చును. నీ సంభాషణను, నీ మనోభావాలను, నీ ప్రవర్తనను, నీ హృదయమును, నీ గుణశీలమును పరిశీలించుకొనవలెను. ఇవి అన్నియు నేను నీకు కానుకలుగా ఇచ్చి ఉన్నాను. నీవు ఇవన్నియూ పవిత్రంగా నిర్మలంగాఉంచుకుంటావని భావిస్తున్నాను. అంతేకాక మానవత్వాన్ని దివ్యచైతన్యం దిశగా ప్రయాణింపచేయటానికి నా దీక్షలో నీవు సహకరించినప్పుడు ఇటువంటి దుర్గుణములు అవరోధాలు కాకుండా ఉండాలని, నీ విషయంలో నేను ఒక ప్రణాళిక ప్రకారము నిన్ను నా దీక్షాకార్యక్రమములలో వినియోగించినపుడు నీవు నిస్వార్థహృదయంతో ప్రవర్తించటానికి ఇవన్నీ అవాంతరాలు కల్పించకూడదని నీకు గుర్తు చేస్తున్నాను.

## 33

నేను మీకు చెప్పాలని కోరుకునేది ఏమిటంటే మీరంతా మీ సద్గురువు మరియు దైవమయిన భగవాన్ సత్యసాయిబాబా హృదయానికి ప్రియాతిప్రియమైన భక్తులు. మీకు నాకు మధ్య దూరమనేదే లేదు. ఈ విషయం మీరు గ్రహించి ఆత్మదృష్టి కలిగి మీ శ్రేయస్సు దృష్ట్యా వివేకంతో ప్రవర్తించాలని తద్వారా నీవే దైవమని గ్రహించుకోవటంవలన మనమిద్దరం ఒకటేనని తెలుసుకోవాలని నేను నీకు బోధ చేస్తున్నాను. నాతోకలసిరండి. మనమంతా ఒకే ధ్యేయంతో ఉండి సమిష్టికృషితో మహత్కార్యాలను సాధించుకుందాం.

# 2

# వినూత్న సాధన



1

ఎవరైతే నా పిలుపు విని వారి హృదయాలు తెరిచి ఉంచుతారో నేను ఎవరి హృదయంలోకి విచ్చేసి హృదయంలో నుంచి హృదయపూర్వకంగా సంభాషిస్తూ ఉంటానో వారు కొద్దిమందే అయిననూ అదృష్టవంతులు. భక్తులు వాళ్ళ హృదయానికి నా హృదయానికి మధ్య అవినాభావసంబంధము సృష్టించుకోలేకపోతే వాళ్ళు సత్యసాయిబాబాను సన్నిహితంగా తెలుసుకోలేరు. ఆత్మపథమునకు దారితీయలేని తాత్కాలిక సంబంధము భక్తునికి భగవంతునికి నడుమ ఎందుకోసము ఏర్పడవలెను? వివేకంతో సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఆత్మపరంగా అంతర్గతంగా వెళ్ళగలిగితే, నీవు యదార్థంగా ఏమై ఉన్నావో, నేను యదార్థంగా ఎవరినో అవగతమై మన ఇరువురి అస్తిత్వం అనాదిగా ఒకటే అని తెలుసుకుంటావు. ఆత్మపరమాత్మ బాంధవ్యంగ్రాహిస్తావు. ఇప్పటికే చాలా కాలము భౌతికరూపానికి పరిమితమైన విధానాలతో, లౌకిక ఆరాధనలతో సమయం చాలా వ్యర్థమైనప్పటికీ నన్ను కనుగొనలేకపోయావు. ఇప్పుడు అయినా నన్ను గుర్తించటానికి అవసరమైన విధానాల మీద దృష్టి సారించటం చాలా ముఖ్యము. గతంలో ఎందరో మునులు, సాధువులు హృదయంలో నుండి దైవాన్నిప్రత్యక్షం చేసుకునేటందుకు ఎంతో తపస్సుచేసేవారు. కానీ నేను మీరు జ్ఞానోదయం పొందటానికి మిమ్మల్నిఅటువంటి తీవ్ర తపములు ఆచరించమని బోధించటం లేదు. అందుకు బదులుగా మీ హృదయంలోనున్న దైవాన్ని తెలుసుకొనటానికి దైవనామస్మరణ, భజన మాత్రమే చేయమని చెప్పాను. నేను ఇంకా మీకు సేవ చేయమని తద్వారా మీరు ఎవరికి సేవ చేస్తున్నారో వారి హృదయాలలో దైవాన్ని దర్శించమని కూడా బోధన చేసాను. అటువంటి సాధనల వలన కూడా మీకు జ్ఞానోదయము కలగటానికి తగిన అర్హత పూర్తిగా లభించలేదు. ఇప్పటికీ నీవు నన్ను నీ హృదయంలోనుంచి దర్శించలేకపోయావు. అందుకు కారణం నీవు హృదయంలో నుండి నన్ను అనుభూతం కావించుకోవటానికి, నన్ను హృదయంలో నుండి సేవించటానికి నీవు దృఢసంకల్పం చేసుకోలేకపోవటమే. ఇప్పటికే గాఢసంకల్పం చేసుకొని ఉండిఉంటే నీవు హృదయంలో నుండి నా సన్నిధిని పొందగలిగి ఉండటం సాధ్యమయి ఉండేది. నన్ను కోరుకోవాలని సంకల్పించటం

అంటే ఇక్కడ అర్థం ఏమిటి? జీవితంలో అన్నింటికంటే నాకు ప్రాధాన్యత ఈయగలగటం. నన్ను మించిన జీవనమాధుర్యం ఈ లోకంలో లేదని భావించటం. కానీ లోకంలో చాలా మంది భక్తులకు ఈ సంకల్పం లేదు. మీరందరూ జీవితాశలలో బందీలై ఉన్నారు. సంసార జీవితం, సాంఘిక జీవితం, ఉద్యోగ బాధ్యతలు ఇంకా ఎన్నోవిధములైన భారములు, ఎన్నో విషయములలో మీకున్ననియమములు, మీరు బాధ్యత వహించకపోతే మీకు ఇతరుల వలన కలిగే అవమానాలు. మిమ్మల్ని ఇతరులు అవమానించితే మీ మనసు కలత చెంది మీరు ఎంతో విచారగ్రస్తులవుతారు. మీరు మీ ఆత్మీయులను ఆనందపెట్టటానికి కృషి చేస్తుంటారు. ఇదేనా ఆత్మను తెలుసుకోవటానికి మీరు అనుసరించవలసిన మార్గము? కాదు. ఇది సరి అయిన దారి కాదు. ముందుగా మీరు దైవాన్ని ఆనందింపజెయ్యాలి. మీరు దైవాన్ని ఆనందింపజేయటానికి ఏమి చెయ్యాలి? మీరు హృదయంలో దైవంతో చేరి ఉన్నారు కాబట్టి మీరు దైవంతో సంభాషించగలగాలి. దైవసన్నిధిలో మనసునుంచగలగాలి. మిమ్మల్ని అనాదిగా దైవానికి సన్నిహితులుగా దైవం మిమ్మల్ని సృష్టించటం జరిగింది. కాబట్టి దైవాన్ని హృదయంలో నుండి ఆత్మప్రేమతో ఆరాధించాలి. ఇతరులను సంతోషపెట్టడం మాత్రమే భగవంతుని ఆనందింపచేయటానికి మార్గమని మీరు భావించరాదు. ఇతరులకు ఆనందం కలగజేయటంవలన మీకు ఆత్మసాక్షాత్కారం జరగదని నేను తెలియజేస్తున్నాను.

2

నీవు నీ గురించి ఇతరులు ఏవిధంగా స్పందిస్తూ ఉన్నారో నీ విషయంలో ఎలా వ్యాఖ్యానిస్తూ ఉన్నారో మనసుకు పట్టించుకోనక్కరలేదు. ఆ వివరాలు వాళ్ళకి సంబంధించినవి. వాళ్ళు కొంతకాలం తరువాత క్రమేణా ఈ విషయలాలస నుండి బయటపడతారు. నీవు ప్రతిఒక్కరినీ అన్నిసమయాలలోగానీ ఒక్కొక్కసమయంలో కానీ నీకు అనుకూలంగా మార్చుకోలేవు. ముఖ్యంగా నీవు చేయవలసినది ఏమిటంటే నీ హృదయంలోనుండి నీ మనసును నా సన్నిధికి చేర్చటానికి అవకాశం చేకూర్చే విధంగా మన మధ్యన ఆత్మబంధం ఏర్పరుచుకోవాలి. అందువలన నీవు ఇతరుల ప్రవర్తన నీ విషయంలో సానుకూలంగా మార్చుకొని వాళ్ళను ఆనందపరచాలని ప్రయత్నం

చేసేకంటే నీవు నాద్వారా ఆత్మోద్ధారణ పొందే అవకాశాలుఉన్నాయని గ్రహించి నా సన్నిధిని అనుభూతమవగలగటం శ్రేయస్కరం. దైవము తన ప్రేమని తన సంతానంలో అందరికీ సమానంగా పంచటం ఎంత యదార్ధమో తన విశ్వసంతానంలో అందరికీ భగవత్ప్రేమ సమానస్థాయిలోఒకే పరిమాణంలో అందుతుంది అన్నది కూడా అంతటి నిత్యసత్యం. అది నిజమయినప్పుడు దైవంపైగల భక్తిమయప్రేమతో మీరు మీ హృదయంనుండి నా సన్నిధి చేరగలిగినపుడు మీరందరూ నా విశ్వప్రేమను అనుభూతం కాగలగుతారు. కాబట్టి ఈ విషయం, మీరు నా సూచన పాటించి హృదయం ద్వారా నా సన్నిధి పొంది ఆత్మపరమాత్మలమైన మన ఆత్మబంధం వృద్ధిపరుచుకోవాలని మీకు గుర్తు చేస్తున్నది. మీరు తద్వారా ఆధ్యాత్మిక పరిపూర్ణతని సాధించగలగటమే కాక, మీరు ఆనందంగా ఉంటూ అందరినీ ఆనందపరచడం మాత్రమే కాక ఎల్లవేళలా అందరినీ ప్రసన్నం చేసుకోవడం ముఖ్యంకాదని తెలుసుకుంటారు. కనుక మీరు నిస్పృహచెందటం, ప్రాపంచిక జీవితంలో బందీ కావటం జరిగి అనాదిగా మీ హృదయంలో మీకోసం నిరీక్షణ చేస్తూ అంతర్యామిగా ఉన్న నన్ను కనుగొనలేరు. మీరు హృదయంలోనుండి నా సన్నిధి చేరలేకపోవటానికి కారణాలు వివరిస్తాను. మీలో చాలా మంది తదేకదీక్షతో మీ హృదయంలోనున్న నన్ను కనుగొనటానికి చేపట్టవలసిన చర్యలను గురించి గ్రహించలేక అంతర్గతసాధనకు ఉపక్రమించకపోవటం. ఎందుకు ఇలా జరుగుతున్నది? ఎందుకు మీరు ఈ విధమైన కృషి చేయలేకపోతున్నారు? ఎందుకంటే మీరు నేను స్వయముగా మీకు ఆ అవకాశాలు వచ్చేలా చూసి మిమ్మల్ని ఈ సాధన దిశగా అనుగ్రహించవలెనని మీ అభిప్రాయం. నేను దైవం కనుక సర్వమూ నాకు సులభసాధ్యమేనని మీ నమ్మకము. అయినప్పటికీ నేను మీకు స్వచ్ఛందంగా నిర్ణయాలు చేయగల స్వేచ్ఛను అందించాను. ఆ స్వేచ్ఛను ఉపయోగించి మీ జీవితాన్ని ఎలా తీర్చిదిద్దుకోవాలో మీరు తెలుసుకొనగలగాలి. నీ జీవితంలో ఏది ముఖ్యంగా కోరుకోవాలి అన్నది నీవు తెలుసుకొనగలగాలి. నీవు ఏమి కోరుకోవాలి అన్నది తెలుసుకున్న తరువాత నీ హృదయంలోనుండి నా సన్నిధిని పొంది తదనుగుణంగా సాధన సాగించగలగాలి. హృదయంలోనున్న నన్ను తెలుసుకోగలగాలంటే ఏమి చేయాలి? నీకున్న ఆత్మబలంతో నీ జీవితంలో ఏమి కావాలని సంకల్పం చేసుకోవాలో స్వయంశక్తితో నిర్ణయం చేసుకోవాలి. ఆ సంకల్పం సాకారం చేయటానికి నీలో పరమాత్మగాఉన్న నన్ను ఆత్మభావనతో హృదయంలోనుండి గుర్తించగలగాలి.

3

ఆ పై రెండు సందేశాలలో మీకు మీ జీవనచర్యను సరిదిద్దుకునేందుకు నేను అందించిన సాధనలు ఆచరణలో పెట్టేందుకు ఇంకా సమయం మించిపోలేదు. నీవు చేస్తున్న పొరపాటుఏమిటో నీవు గుర్తించగలగాలి. తరువాత నీ పొరపాటును సరిదిద్దుకోగల చర్యలను నీవు చేపట్టాలి. ఈ అపరాధాలను సరిదిద్దుకోవటానికి నీవే బాధ్యత వహించాలి. అంతేకానీ ఆవిషయంలో నేను బాధ్యత తీసుకోకూడదు. ప్రతిసమయంలో నీవు ఏమేమిచేయాలో నీవే స్వయంగా మార్గనిర్దేశం లేకుండా నీ మనోభావానుసారము నిర్ణయించుకోవడం జరుగుతోంది. కాబట్టి నీవు చేయవలెనని సంకల్పించిన కర్మలను నీవే మార్చుకొనవలసిన అవసరం ఎంతైనా ఉంది. నీవు హృదయం నుండి నా సన్నిధి అనుభూతము కావలెనంటే నీవు నేను బోధించిన విధంగా నీ అంతరాత్మను సిద్ధపరచి కర్మాచరణ చేయవలసి ఉంటుంది. ఈ నూతన మార్గం నీకు ప్రపంచంలో ఏవిధంగా చరించవలసిఉంటుందో తెలియజేసి నిన్ను శక్తివంతం చేసి హృదయం నుండి పరమాత్మనైన నాలో ఆత్మగా లీనమయేలాగా నా సన్నిధినెలా చేరుకోవాలో ఆకళింపు చేసుకొనేలా చేస్తుంది. నీవు ఇప్పటిదాకా ప్రపంచంలో మనగలగటానికి నీవు అనుసరిస్తున్న పద్ధతి మార్చుకోలేకపోతే నీవు ఇప్పుడు ఎక్కడ ఉన్నావో అక్కడే ఉంటావు కానీ నీ హృదయంలోనుండి అత్మగా చేరి పరమాత్మనైన నా సన్నిధిని పాలుపంచుకోలేవు.

4

నీవు హృదయంలోనుండి పరమాత్మనైన నాలో ఆత్మగా లీనం కాలేకపోవటానికి వేరొక కారణం కూడా ఉంది. నా విషయంలో నీ ఆలోచనాదృక్పథం కూడా అందుకు దోహదం చేస్తున్నది. హృదయంలో పటిష్టంగా ఉన్న మన ఆత్మబంధానికి అవరోధాలను కల్పిస్తున్నది. ఎందుకంటే నీవు నన్ను నీకు వెలుపల ఉన్నట్లుగా తలుస్తూ, అన్నివిషయాలలో నేను ఎంతో ఉన్నత స్థితిలో ఉన్నట్లుగా ఊహించుకుని నిన్ను

నువ్వు ఎంతో స్వల్పం అని భావన చేస్తూ, హృదయంలోనుండి నీవు నా సన్నిధి చేరటానికి ఆవిధంగా ప్రస్తుతస్థితిలో ఆస్కారం లేదని భావిస్తూ హృదయంలోనుండి నన్ను చేరలేవని నీ ఆలోచన. ఇది మన గురించి నీవు వ్యతిరేకదృష్టితో ఆలోచన చేయటం వలన కలిగిన ఫలితమే. ఇలాంటి భావన నీకు మతపరమైన సంస్థల నుండి, నీ చుట్టూ ఉన్న సమాజం నుండి, నీ కుటుంబసభ్యుల మనోభావాల నుండి నీవు ప్రభావితం అవటం వలన కలిగినది. ఎందుకంటే నీవు సందేహించకుండా వాళ్ళు చెప్పినది చెప్పినట్లు బలంగా విశ్వసించటం జరిగింది. నీవు ఇప్పుడు నీకు దైవము నీకిచ్చిన ఆత్మస్వాతంత్రం దృష్టిలో పెట్టుకొని స్వయంనిర్ణయం చేయవలసి ఉన్నది. ఎందువల్ల అంతఅధికంగా తన ప్రియసంతానాన్ని ప్రేమించే దైవం మమ్మల్ని ఈవిధంగా అపోహలకు గురిఅయి సామాజిక ప్రభావానికి లోనయే పరిస్థితి కల్పించాడు అని మీకు సందేహం వచ్చి ఉండవచ్చును. ఈ పరిస్థితి మానవజాతికి అజ్ఞానం వలన కలిగినదే కానీ దైవకల్పితం కాదు. కనుక మానవులు ఈ అజ్ఞానాన్ని రూపుమాపుకొని వారీ విధంగా ప్రభావితులైనారని గ్రహించి ఈ మూఢత్వం నుండి విముక్తి కావలసిఉన్నది. అందుకు ఏమి చేయాలో మీకు నేను మార్గనిర్దేశం చేస్తాను. అందుకే నేను ఈ విధంగా సందేశాలు మీకు అందించేందుకు పూనుకొన్నాను. నీవు నీ సాధనలో ఎటువంటిపొరపాట్లుచేస్తున్నావో నీకు నేను తెలియజేయదలుచుకున్నాను.

## 5

నేరుగా చెప్పాలంటే ఆధ్యాత్మికంగా పురోగమనం మీరు కోరుకుంటున్నా మీరు ముందుకు వెళ్ళాలనుకుని అడుగు ముందుకు పెట్టాలనుకున్నా ఎక్కడ ఉన్నారో అక్కడే ఉండిపోవడం జరుగుతున్నది. నిన్ను నేను నీ గమ్యానికి చేర్చాలనుకున్నా, హృదయంలోనుండి దైవంలో లీనం అవడం అనే లక్ష్యాన్ని నీవు కలిగిఉన్ననూ నీవు ఆధ్యాత్మిక మార్గములో నడుస్తూ ఉన్ననూ, నీవు వేసే తప్పటడుగు ఆ లక్ష్యాన్ని చేరనివ్వటం లేదు. నేను చెప్పబోయే విషయం నీవు పరమాత్మనైన నాలో ఆత్మగా హృదయంనుండి లీనమవడానికి ఎంతగానో ఉపకరించే ముఖ్యమైన విషయం. కనుక శ్రద్ధగా వినండి. చాలా కొద్దిసమయమే మిగిలిఉంది. మీకు తెలిసిన విషయమే. ప్రపంచం మీ కళ్ళ ముందే అదృశ్యం కాబోతోంది. మీ ఆధ్యాత్మిక హృదయంలో

అంతర్గత శాంతిని, అంతరంగ స్థిరత్వాన్ని కలిగి ఉండకపోతే ఆ సమయంలో భయవిహ్వలులైపోవాలిసివస్తుంది. భూమి మీద జరగబోయే ఈ గొప్పమార్పును ఎవరూ ఆపలేరు. ఆ బ్రహ్మాండమైన మార్పువచ్చినప్పుడు అందరూ సిద్ధపడకతప్పదు. ఎన్నో అనూహ్య దారుణపరిణామాలు అతికొద్దిసమయంలో ప్రపంచమంతటా చోటు చేసుకోబోతున్నాయి. నా భక్తులందరూ ఈ విషమపరిణామాలకు సంసిద్ధమై ఉండాలని కోరుతున్నాను. నేను రాబోతున్న ఈ విషమపరిణామాల విషయంలో ప్రపంచంలో అలుముకోబోతున్న అశాంతి విషయంలో సిద్ధపడటానికి హృదయంలోనుండి ప్రతిరోజూ నిశ్శబ్దంగా, నిస్చేతనంగా, మౌనంగా, అంతర్గతంగా **"ఓం సాయిరాం"** అని కానీ **"ఓం భగవాన్ శ్రీ సత్యసాయిబాబాయ నమః"** అని అంతరంగంలో నుండి సాధ్యమైనంతవరకూ సమయంకుదిరినప్పుడల్లా ధ్యానిస్తూ ఆత్మలోనుండి పరమాత్మనైన నాలో లీనం అవటం ముఖ్యమని మీకు తెలియజేస్తున్నాను. ఈవిధముగా నీవు నాతో నీ హృదయంలోనుండి ఆత్మ పరమాత్మ ప్రేరణతో అంతర్గత బంధం ఏర్పరుచుకోవడంవలన నీవే దైవమన్న స్ఫురణ నీలో మేలుకుంటుంది. ఈ స్ఫురణ నీకు పూర్ణాత్మతో ఉన్న సంబంధాన్ని గ్రహించేలాచేసి అంతకుముందు నీవెరుగని స్థితప్రజ్ఞస్థితి నీకు అనుభవంలోకి వచ్చేలా చేస్తుంది. ప్రాపంచక జీవితంలో నీకందని పూర్ణానందస్థితి నీకు లభ్యమవుతుంది. ఇప్పుడు నీవు నూతన వైవిధ్య ఆధ్యాత్మికమార్గాన్ని అనుసరించి పూర్ణానందశాంతులతో నిండిన అమృతమయమైన జీవితాన్ని అందుకోటానికి సరైన సమయం ఆసన్నమైంది.

6

నేను నీకు నీవు ఈ భౌతికప్రపంచంలో కొందరు వ్యక్తులతో కలసి జీవిస్తున్నప్పుడు వారితో ఏవిధంగా ఆధ్యాత్మికదృక్పథంతో భావవ్యక్తీకరణ చేయవలసి ఉంటుందో వివరిస్తాను. నీవు కఠినప్రవృత్తి కలిగిన ఒక వ్యక్తితో నీ భావాలు వ్యక్తంచేయవలసి ఉన్నప్పుడు నీ స్పందన తెలియజేయుటకు స్వల్పసమయం మాత్రమే ఉన్నప్పుడు నీవు సమాధానం చెప్పకుండా మౌనంగా ఉంటూ అంతరాత్మపై మనసు నిలిపి నా నామస్మరణ చేస్తూఉండి మరలా నీలో శాంతి, ఆనందం కలిగి నీ ఆత్మసంయమనం

చెదిరిపోకుండా నీవు జాగ్రత్త వహించగలిగి శాంతిమయవాతావరణం నెలకొనేదాకా నీవు నా నామస్మరణ కొనసాగించాలి. నీవు కూర్చొనిఉన్నప్పుడుకానీ నిలబడి ఉన్నప్పుడుకానీ ఎక్కడ ఉన్నప్పుడుఅయిననూ ఈ పద్ధతి పాటించాలి. నీలో వ్యతిరేకఆలోచనలు రేగి బుద్ధికి వ్యతిరేకంగా ఆవేశంగా ఎవరితోనైననూ సంభాషణ చేసేలోపల లేక నీవు అటువంటి అశాంతి కలిగించే పరిస్థితి ఎదురయ్యేదాకా ఎందువలన ఇంతదాకా తీసుకొనిరావలసివచ్చింది అని బాధపడేముందే నా నామస్మరణ చేస్తూనే ఉండాలి. ఇక్కడ ఉద్దేశం ఏమిటంటే నీ మనసుకు అలజడి కలిగించే సందర్భం వాటిల్లిననూ, నీ అంతరంగశుద్ధత సర్వదా నిన్ను నిర్మలంగా ఉంచటమే కాక హృదయంలో నుండి నాలో ఆత్మగా లీనమైఉండటానికి కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది.నేను ఏవిధంగా నీవు ఆధిక్యత చూపించే బంధువులతో వ్యవహరించవలెనో నీకు తెలియజేయాలనుకుంటున్నాను. శాస్త్రాలలో చెప్పబడినట్లు ఆచారానుగుణంగా శాస్త్రీయకర్మలను బాధ్యతాయుతంగా ఆచరించకపోతే భగవంతునిఆజ్ఞ ధిక్కరించటం మూలంగా దైవంతో సంబంధం తెగిపోయి ఆ దుష్టకర్మల ఫలితంగా భవిష్యత్తులో జీవితంలో ఎంతో కోల్పోయే పరిస్థితులు రాగలవన్న భీతి కలగటం జరిగింది. అందువలన తప్పనిసరిగా కుటుంబసభ్యులు వాళ్ళ వంశ ఆచారానుసారము ఎటువంటి కర్మలు ఆచరించమంటే వాళ్ళకి లోబడి వాళ్ళ ఉద్దేశ్యము ప్రకారము వాళ్ళ కోరిక విధిగా తీర్చవలసివస్తున్నది. దైవం ఎన్నడూ కూడా ఈవిధంగా నియమాలు పాటించమని చెప్పలేదు. దైవానికి ప్రతిరూపంగా దైవస్వరూపంగా ఉన్న నీవు, దైవము అనుగ్రహించిన స్వాతంత్రం అనుభవించవలసిన నీవు ఇటువంటి విధులకు అతీతమైనస్థితిలో ఉన్నావు. నీలోని దివ్యతకు ఇవి అన్నియు పూర్తిగా వ్యతిరేకం. నీవు ఎవరినీ అనుసరించి విధులను ఆచరించవలసిన అవసరంలేదు కానీ అన్నిటికన్నా ఉన్నతమైన సత్యప్రమాణము అయినటువంటి నీలోని పరమాత్మ స్వరాన్ని నీకు వినిపించే నీ అంతరాత్మని ఆధారంగా చేసుకొని వర్తించటం ముఖ్యం. అంతేకానీ ఈ ఆచారాలు, నియమాలు నీ ఆత్మస్వాతంత్ర్యమును ధిక్కరించేవే కానీ నీకు సహాయపడేవి కావు.

వీటన్నింటినీ వదిలిపెట్టి ఆత్మోన్నతి పొందవలసిన సమయం వచ్చేసింది. ఆత్మవైన నీవు పరమాత్మనైన నాలో హృదయం నుండి లీనమవటానికి అంతర్గతసాధనతో ప్రయత్నం చేయవలసిన అవసరం ఎంతో ఉంది. నీ ఆత్మోన్నతి కోసం ఆత్మజ్ఞానం

కోసం నా సూచన నీవు అనుసరిస్తే ఎటువంటి దుష్టశక్తులు నిన్ను సమీపించవు. నీవు ఈ నూతన సాధన చేయటానికి భయపడవలసిన అవసరమే లేదు. దైవం, సద్గురువును అయిన నేను నాకున్న అధికారంతో మీకు చెప్తున్నాను. నీ బంధువులు నీకు ఆటంకాలు కలిగిస్తారని, ఈ సాధనకి అభ్యంతరాలు పెడతారని నీవు ఏమాత్రమూ నా సారథ్యంలో నూతన సాధన కొనసాగించటానికి సంశయించనవసరం లేదని సద్గురువును, దైవమును అయిన సత్యసాయిబాబా అయిన నేను ధ్రువపరుస్తున్నాను.

7

కనుక ఇప్పుడు ఆత్మ అయిన నీకు సర్వవిధాలా స్వాతంత్రం ఉన్నదని తెలుసుకో. నీవు నీ సత్యచైతన్యం అనుభవంలోకి రాకుండా అడ్డుకొనే ఏ మానవుల ఆధీనంలో కానీ ఏ మత గ్రంథాలకు లోబడి కానీ ఉండవలసిన పనిలేదు. నీ హృదయంలో పరమాత్మ ప్రకృతిలో ఆత్మచైతన్యంగా ఉన్న నేను నిత్యసుందరమైన, అపూర్వమైన, అత్యుత్తమమైన సందేశాలు నా ఆత్మస్వరం ద్వారా మీకు వినిపిస్తాను కానీ మిమ్మల్ని వ్యతిరేకిస్తూ చేసే నిందాలాపములు కానీ మనసును గాయపరచే కఠినపదాలను ఉపయోగించటం కానీ ఏనాడూ నేను ఎరుగను. ఏవిధముగానైననూ నా ప్రియసంతానమైన విశ్వకుటుంబం యొక్క స్వాతంత్రాన్ని పరిమితంచేసే ప్రసక్తి లేదు. ఒకవేళ నీ మనసులోనుంచి ఎటువంటి కఠినమైనపదములు అయిననూ వినిపించినట్లైతే అవి నీ అంతరంగంలోనున్న అహంకారం మూలంగా కానీ ఇంకొకరిలోని అహంకారము నీ మనసులోకి ప్రవేశించి స్థానం సంపాదించుకుని నీకు అంతకుముందునుంచీ ఉన్న ఆలోచనలకు అనుగుణంగా నీతో ఏకీభవించే ఆలోచనలను నీలో ప్రవేశపెట్టి నిన్ను ప్రభావితం చేయటం జరుగుతుంది. ఇక్కడ నీవు ముఖ్యంగా చేయవలసింది ఏమిటంటే నీవు నీ మనసులోని ఆలోచనల శుద్ధతను దృష్టిలో పెట్టుకొని నీ ఆలోచనలను సరిచూసుకొని మలినమైన ఆలోచనలను, బుద్ధిని వ్యతిరేకించే ఆలోచనలను, హృదయంలో నుండి పరమాత్మ స్వరమును గుర్తించలేని స్థితికి తీసుకొని వచ్చే ఆలోచనలను తరిమివేసి అంతః చైతన్యములోని దైవత్వాన్ని అనుభూతము కావించుకొనవలెను.

8

భక్తులు తన హృదయంలోనుండి నాలో లీనం కాలేకపోవటానికి ఇంకొక కారణం ఏమిటంటే వాళ్ళ మనసులను స్వాధీనం చేసుకోలేకపోవటం. నీవు దైవానికి నీ మనసును అంకితంచేసినా కూడా నీ మనసును స్వాధీనపరచుకోవటం నీవు స్వయంకృషితో సాధించవలసినది మాత్రమే. నీ మనసుకు నిగ్రహం కలిగించటం, నీకు మనోస్థిరత్వం కలిగించి నీ మనసు నిర్మలంగా ఉండేలా చూడటం, నీవు మనోసంయమనం సాధించేలా చూడటం భగవంతుని బాధ్యతలు కావు. నీ మనసును పెడదోవ పట్టించే ఉద్దేశ్యాలను పక్కకు నెట్టి మనసు సరైనపద్ధతిలో నడుచుకునేలా చక్కదిద్దుకుంటావని ఇంతగా చెప్తున్నాను. నీ మనసును స్వాధీనంలో ఉంచుకోగలగటానికి మీకు జ్ఞాపకము ఉన్నప్పుడల్లా **"ఓం సాయిరాం"** అని గానీ **"ఓం భగవాన్ శ్రీ సత్యసాయిబాబా"** అని నా నామము నిరంతరం స్మరిస్తూ ఉంటే మనోస్వాధీనత కలిగి నిరుపయోగమైన ప్రమాదకరమైన చింతనలు దరిచేరకుండా ఉంటాయి. వ్యతిరేకభావాలు, మనోమాలిన్యత, అశాంతి, ఇతర వ్యక్తులతో గల సంబంధబాంధవ్యాల వలన కలిగినా కూడా మనసు ప్రభావితం కాకుండా ఉంటుంది.

9

నీవు మనసులో "ఎంతోకాలం ప్రయత్నం చేసినప్పటికీ మనోనిగ్రహం సాధించలేకపోయాను. ఎందుకంటే క్షణం కూడా అయినా నా ఆలోచనా ప్రవాహం అరికట్టడంలో సఫలీకృతం కాలేకపోయాను. ఒక్క క్షణం కూడా ఏదో ఒక ఆలోచన లేకుండా ఉండలేకపోతున్నాను" యని నీవు అనుకుంటూ ఉండిఉండవచ్చును. నాభక్తులకు ప్రశాంతంగా ఆలోచనారహితమైన మనసుతో ఉండగలిగే విధానము తెలియని కారణముగా నా హృదయంలో ఆత్మపరంగా లీనం కాలేకపోతున్నారు. కొన్ని లోకసంబంధమైన ఆలోచనలు మనసులో కలగటం సమంజసమే. ఎందుకంటే మీరు భౌతికఆకృతులతో నిండిన ప్రపంచంలో మానవులుగాఉన్నారు కాబట్టి కర్మేంద్రియాలతో,

జ్ఞానేంద్రియమైన మనసుతో లౌకికమైన కర్మలు చేయవలసిరావటంతో తత్సంబంధమైన ఆలోచనలు రావటం సహజమే. కానీ ఈ ఆలోచనలను అంటిపెట్టుకుని ఉండటం కాకుండా నా నామస్మరణతో వాటిని చెదరగొట్టటం సాధ్యమే. అందువలన మనసులోకి అనవసరమైన ఆలోచనలు రాకుండా ఉంటాయి. నా నామము స్మరించటంవలన తక్షణమే మనోనిగ్రహం సాధ్యమౌతుందని భావించవద్దు. ఎందుకంటే ఎంతోకాలంగా ఎన్నో సంవత్సరాలుగా ఇటువంటి మనసును ఆలోచనలతో వృద్ధిచేస్తూ వచ్చావు. కాబట్టి ఒక్కసారిగా మనస్సును నిర్మలంగా ప్రశాంతంగా ఏ తలపులు లేకుండా ఉంచటం సాధ్యపడదు. క్రమేణా మనసు శుద్ధమై ప్రశాంతత పొందగలిగితే అలా నిర్మలమైన మనసు హృదయంలో మనమిరువురము ఆత్మ పరమాత్మగా కూడి ఉన్నపుడు, తల్లీనం అయిపోతుంది. ఈ విధంగా నీవు సాధన చెయ్యవలసి ఉంటుంది. నేను మీకు వివరిస్తున్న విధానం హృదిలో నీవు నాతో ఆత్మబంధంతో చేరువగా ఉండగలగటం సాధ్యమయేలా చేస్తుంది. నీ హృదయనిలయంలో నాతో కలసి ఉండేలా నీ సామర్థ్యం పెంపొందించటానికి నీవు హృదయంలో నా ఆత్మలో ఆత్మగా లీనంకాగలిగే శక్తి నీవు సాధన ద్వారా సంపాదించేదాకా నేను నా శక్తిని నీచుట్టూ ఆవరింపజేసి ఉంచుతాను. ఎంతోమంది నా భక్తులు నా సాన్నిధ్యమును ఈ విధముగానే అనుభూతం కాగలిగినారు.

10

నీవు అనాదిగా నీ హృదయవాసిగా ఉన్న నన్ను హృదయంలోనుండి ఆరాధించకుండా నన్ను గురువుగా భావించి సాధన చేయటం వ్యర్థం. ఇది నీవు చేస్తున్న పొరపాటు. నీవు నా భక్తునివని పిలువబడుతూ నేను ఎక్కడ ఉన్నానో అన్న ఎరుక లేకుండా ఉంటూ హృదయంలోనే నివాసిగా ఉండి సదా నీతోపాటే ఉంటూ నీ హృదయభావాలను నీతో కూడి పంచుకుంటూ ఎన్నో జన్మలుగా కలసిఉంటున్నా నీవు నన్ను గుర్తించలేకపోతున్నావు. నీవు చేస్తున్న సాధన నిన్ను నీ హృదయంలో పరమాత్మగా ఉన్న నా సన్నిధికి తీసుకొనివెళ్ళలేకపోతోంది. అంతేకాకుండా ఆత్మ పరమాత్మతోచేరి ఉండకుండా ఇంకా ఆలస్యం అయిపోతోంది.

11

నాతో నీకున్న ఆత్మబంధం విషయంలో భవిష్యత్తులో నీవు ఎటువంటి నిర్ణయం తీసుకోదలచావో అన్న సంగతి నిర్ణయించడానికి మనం చర్చించుకోవడము అవసరం. నీవు హృదయంలోనుండి ఆత్మగా పరమాత్మనైన నాలో లీనం అవడానికి నేను రూపొందించిన నూతన పథకాలను అనుసరించడానికి నీవు అంగీకారం తెలుపుతున్నట్లుగా నేను భావించవచ్చునా? నీ ఆత్మప్రగతికి నా ఆధ్యాత్మికపథకాలు దోహదం చేస్తాయని నీవు భావించినట్లయితే, మీ సద్గురువును, దైవమును అయిన నేను నీకు జ్ఞానోదయం కలగటానికి సారథ్యం వహిస్తాను. నీవు ఏ విధంగా జీవించదలచావో నిర్ణయించుకోవడానికి నీకు దైవమిచ్చిన స్వాతంత్ర్యమును నీవు ఉపయోగించుకుని నీవు నీ ఇచ్ఛానుసారము వర్తించవచ్చును. ఎవ్వరికీ కూడా నీవు ఏమి చేయాలో ఏమి చేయకూడదో నిర్ణయించే అధికారం లేదు. కాబట్టి నీ గురించి, నీవు నా ద్వారా జ్ఞానోదయం, ఆత్మవిముక్తి పొందటానికి నేను బోధించే భక్తి, జ్ఞాన యోగాలతో నీవు ఆధ్యాత్మిక మార్గమున గమ్యాన్ని చేరదలచిననూ నీవు ఎవరు, ఏమనుకుంటారో అని భయపడనవసరం లేదు.

12

నీ జీవితం గురించి నిర్ణయం తీసుకోవటం నీ చేతులలోనే ఉంది. నీవు ఏదో ఒకరోజు తప్పకుండా దైవము సన్నిధికి వచ్చి తీరతావన్న నమ్మకంతో, నీ పైనఉన్న ఎల్లలులేని ప్రేమతో భగవంతుడు ఈ విషయంలో నీకు స్వాతంత్రం ఇవ్వడం జరిగింది. ఒక్కొక్కసారి దైవంపై ఉన్న అపనమ్మకంతో ఆయన విధానాలను అనుసరించకపోవడం వలన కూడా హృదయం లోనించి నాలో లీనం కావటం ఆలస్యం కావటం జరుగుతుంది. నీవు నీహృదయంలోనుండి దైవాన్ని అనుభూతము కావించుకోవటానికి ప్రయత్నాలు చేయనప్పుడు, దైవము నాపై దృష్టి పెట్టటంలేదు అని ఆరోపణ చేయటము వలన ఉపయోగం లేదు.

13

నీవు హృదయంలోనుండి నాతో చేరి సంభాషణ చేయటానికి ముందు నీవు ఏకాంతప్రదేశంలో కూర్చుని నా రూపమును ధ్యానిస్తూ నా నామమును నీ అంతరంగములో ప్రేమతో స్మరించవలెను. నీవు ఇలా సాధన చేస్తూ ఉండగా ఆలోచనలు రావటం ఆగిపోయి మనసు స్థబ్దమౌతుంది. నేను నీతో మాట్లాడటం నీవు మనసులోనుండి వినగలుగుతావు. నీవు సాధన ప్రారంభం చేయగానే ఈ విషయంలో సఫలం అవగలవని భావించవలదు.

14

మీరు నాతో సంభాషించటానికి సహాయపడే విషయం ఇంకొకటి కూడా చెప్పాలని ఉంది. మీరు ఆర్తిగా నాకోసము భజనలు చేయమని, ఇటువంటి సాధనతో మీరు మీ హృదయవాసిగాఉన్న భగవంతునిపై భక్తిని పెంపొందించుకోగలుగుతారని ప్రేమను పెంచుకోగలుగుతారని అంచెలంచెలుగా హృదయంలో కొలువైన ఆ దైవంలోనే మనసును లీనం చేసుకోగలరని నేను భౌతికరూపంలో ఉన్నప్పుడు మీకు నేను ఈ బోధనను సాధనగా అందించటం జరిగేది. ఇప్పుడు నేను ఏమి చెప్పాలని అనుకొంటున్నానో తెలుసా! నేను వివరించిన ఈ నూతనసాధన మీరు అనుసరించటం మీచేతిలో ఉన్నదని అందువలన మీ ఆత్మసాధన సులభతరమౌతుందని నా భావన.

15

నీ ఆత్మజ్ఞాన సాధనలోనేను నీకు సారధ్యం వహించే ముందు ఒక విషయం ముఖ్యంగా నీవు తెలుసుకోవలిసిఉంది. ఇతరస్వరాలు నీకు వినిపించి నేనే నీతో సంభాషణ చేస్తున్నానన్న భ్రమకు నీవు గురికావచ్చును. నా స్వరం అని స్పష్టంగా ఎలా

తెలుసుకోగలవో నీకు వివరిస్తాను. నేను నీతో సంభాషణ చేస్తున్నపుడు నా స్వరం కానీ నా పలుకులు కానీ ఎంతో దయాపూరితంగా సహాయపడుతున్నట్లుగా ఉంటాయి. ప్రశాంతినిలయం ఆశ్రమంలో నేను భౌతిక రూపంలో మీతో సంభాషిస్తూ ఉన్నప్పుడు ఎలా ఉండేదో, నేను మధుసూదన్ ద్వారా ముద్దనహళ్ళిలో మీకు సందేశం ఇస్తున్నప్పుడు ఎలా ఉండేదో అలా ఉంటుంది. ఇంకా చెప్పాలంటే ఆత్మ మీతో సంభాషణ చేస్తున్నట్లుగా ఉంటుంది. నేను మీతో ఆత్మపూర్వకంగా సంభాషిస్తూనే ఉన్నాను. నేడు కూడా ఈ మాటలు శ్రీ సత్యసాయిబాబా ఆత్మనుండి, మనసు నుండి మాత్రమే వస్తున్నాయి. నీవు నా ఆత్మస్వరమును నీకు వినిపించే స్వరాల నుండి విడదీసినట్లయితే నీకు వినిపించే ఇతర స్వరాలు నిన్ను పక్కదారి పట్టించటము తద్వారా నీ ఆత్మప్రగతికి అంతరాయం ఏర్పడి మందగతిన సాగటం వంటి ఆటంకాలను నివారించవచ్చును.

16

నీవు నైతికంగా కట్టుబడి వెనువెంటనే ఏమాత్రమూ సంశయించకుండా నా నూతన పథకాన్ని నీ సాధనలో భాగంచేసి తక్షణమే ఆచరణలో పెట్టమని మీ సద్గురువు, దైవం అయిన భగవాన్ సత్యసాయిబాబా అయిన నేను మీకు హితముగా బోధిస్తున్నాను. నీవు ఆత్మగా పరమాత్మనైన నాలో లీనమై నా సన్నిధిని అనుభూతమవటము అనివార్యమని తలచి ఆంతరంగికంగా ఆత్మ పరమాత్మ అమృత సన్నిధిని అనుభూతికి అందేలాచేసే ఆత్మానందం అనుభవించగలగాలి. సాధారణంగా జరిగేది ఏమిటంటే మీరు ఆత్మపరంగా హృదయంలోనుండి నా సన్నిధి అనుభూతమయి నాలో లీనం కావటానికి అవసరమైన సాధనలో పాలుపంచుకోవటానికి మనసు సహకరించదు.

17

ప్రతిరోజు ఈ క్రింది పదములను పలకవలెను. ఎన్ని పర్యాయములు నీవు జ్ఞాపకముంచుకోగలవో మనసులో అన్నిసారులు స్మరించుకోవలెను.

- నేను దైవమును, నేను దైవమును.నాకు, దైవమునకు భేదము లేదు.
- నేను అనంతమైన సర్వవ్యాపక శక్తిస్వరూపమును. ఏకైక సత్యమును. నేను సత్ చిత్ ఆనంద స్వరూపమును. నేను నిత్య సత్య జ్ఞాన పరబ్రహ్మ స్వరూపమును.
- నేను విశ్వప్రేమను, యదార్ధ శక్తిని, ఆద్యంత రహిత శాంతిని.
- నేను సదా శుద్ధ నిరతిశయ ఆనందమును. నేను పూర్ణమును, సర్వదా సంపూర్ణ స్వేచ్ఛ కలిగిన ఆత్మను.
- భీతిగాని, విచారము గాని నన్నెన్నటికీ స్పృశించలేవు.
- నేను తత్ సత్ ఓం. నేను తత్ సత్ ఓం. (నేను తత్వమును. నేను బ్రహ్మమును, నేను అచ్యుతాక్షరమైన ఓంకారమును).

ఈ పదముల యొక్క ప్రకంపనములు నీ మనోచైతన్యమును పవిత్రీకరించి నీవు జీవాత్మభావముతో పరమాత్మనైన నాలో లీనమయేలా చేయగల అర్హతను కలిగిస్తాయి.

18

నీ మనోవైఖరి కనుక హృదయంలోనుండి నాలో లీనంకావటంవలన కలిగే ఆత్మానందం కానీ లేక తద్వారా కలిగే భక్తిపారవశ్యం వైపు కనుక తన దృష్టిని సారించి ఉన్నట్లయితే నువ్వు తప్పకుండా విజయాన్ని పొందుతావు. నేను నీవు చేసే అటువంటి సాధనకు ప్రతిస్పందించి మాతృప్రేమతో నీ హృదయంలోనుండే నీ ఆత్మను నా సన్నిధికి చేర్చి ప్రేమతో నీలోని చైతన్యం నా దివ్య చైతన్యంలోకి లీనమయ్యేవిధంగా అనేక పర్యాయములు అవకాశమీయటమే కాక ఎప్పుడు నేను ఈవిధంగా సంకల్పిస్తానో నీవు మనసా, వాచా, కర్మణా చేసే ఈ నీ సాధనకు అన్ని విధాలా సహకరిస్తాను. నా విశ్వహృదయంలో నీకు సన్నిహిత స్థానం ఇస్తాను. నీవు నాలో లీనం కావటానికి నీ ఆత్మ శుద్ధత నాకు చాలా ముఖ్యము. ఎందుకంటే నీ ప్రేమ, నీ ఆత్మానందం, నీ భక్తి పారవశ్యత నేను పరిగణనలోకి తీసుకొంటాను. భయం కానీ భీతి కానీ, ఎటువంటి వ్యతిరిక్తభావనలు కానీ మీ మనసులోకి ప్రవేశిస్తే మీ ప్రయత్నానికి అవరోధములుగా నిలిచి మీరు నాలో లీనం కావటానికి ఆటంకాలు ఏర్పరిచి నా అనుగ్రహం పొందనీయకుండా చేస్తాయి.

19

నేను నీతో ఎన్నో సంవత్సరాలుగా నీ హృదయవాసిగా ఉండినప్పటికీ, నీవు నీ హృదయంలో నా సన్నిధిని అనుభూతము కాలేక నేనున్నానని కూడా తెలుసుకోలేకపోతున్నావు. కానీ నేను నీలోనే కొలువై నీ కర్మలకు సాక్షిగా ఉన్నాను. నీవు నన్ను కనుగొనడానికి ఎంతో సాధన చేస్తున్నప్పటికీ నీ హృదయంలో ఉన్న నన్ను తెలుసుకోలేకపోతున్నావు. అందువలన నీ సాధనకోసం ఈ నూతన మార్గాన్ని అనుసరించి హృదయంలోనుండి అనాదిగా నీలో ఉన్న నాలో లీనం కావటానికి ప్రయత్నిస్తూ జ్ఞానోదయం, ఆత్మ విముక్తి పొందటానికి చేయవలసిన నిరంతర దీక్షని వెంటనే ప్రారంభింపవలెను. మనసు యొక్క స్వభావంఅన్నది ఎలా ఉంటుందంటే సదా తాను అలవాటుపడి అనుసరిస్తున్న విధానాలను మాత్రమే అంటిపెట్టుకుని ఉండి నేను సూచించే కొన్ని మార్పులు అవి ఎంత ఉత్తమఫలితాలు అందించేవి అయినప్పటికీ నూతనపథంలో తన సాధనలో అటువంటి మార్పులు చేయటానికి ఆసక్తి చూపకుండా ఉంటుంది. ప్రపంచం పరిణామం చెందుతూ అనేక విధాలుగా సదా మార్పు చెందుతూ ఉంటుంది. రేపటి రోజూ ఎటువంటి మార్పులకు లోనవపోతోంది అన్నది ఎవరి ప్రజ్ఞకూ అందని విషయం. అందుకని నేను ఇస్తున్న అవకాశం అందిపుచ్చుకోవలసినదని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

20

నీవే దైవమని తెలుసుకోగల అవకాశాలు సద్వినియోగం చేసుకోకుండా ఈ జన్మలో నీవు విఫలమైతే నేను నీ విషయము పట్టించుకోకుండా వదిలివేయవలసి వస్తుంది. నీవు నేను నీకిచ్చిన జీవితంలో జీవితగమ్యంగా ఏమి కావాలని నిర్ణయించుకోవడం విషయములో నీకు నచ్చినవిధంగా నీవు ఏమి కోరుకోవాలో ఏమి కనుగొనాలో ఎలా నాలో ఆత్మగా లీనమవాలో సాధన చేయడం విషయంలో నీకు స్వేచ్ఛనివ్వడం జరిగింది.

నేను నీవు నా సారధ్యంలో ఆత్మజ్ఞానమును పొందుటకు అంగీకరించాలని ఎంతగానో అభిలషిస్తూ నీకోసం ఎదురు చూస్తున్నాను. నీకు ఈ విషయములో నిరాకరించటానికి కూడా స్వాతంత్రం ఇచ్చాను.

21

నా ప్రియభక్తులారా! నేను ఎంతో ప్రేమతో నీకు చేస్తున్న ప్రబోధను గ్రహించి ఆత్మసాధన ఆచరణలో పెడతావని పునర్జన్మ లేకుండా జ్ఞానోదయం పొంది ఆత్మవిముక్తి కలిగేలా కృషి చేస్తావని ఆశిస్తున్నాను. నీవు దేహం విడిచిపెట్టిన తరువాత నాలో లీనమైపోయి ఇంకొక కాల పరిమాణములోకి నా ప్రమేయంతో వెళ్ళటం జరుగుతుందని ఆలోచిస్తే మీరు పొరపాటుపడినట్లే. నేను దైవాన్ని, సర్వాంతర్యామిని, అంతర్యామిని అయినప్పుడు ఎక్కడ ఉన్నానో అక్కడ నుండి మీ యోగక్షేమాలు చూసుకోవచ్చును కదా అని మీకు సందేహం కలగవచ్చును. కానీ ఆత్మ, మానవ రూపముతో భూమిపైకి ఏతెంచి ఆత్మసంయమనస్థితిని సాధించి ధీప్రజ్ఞతో అంతరంగచైతన్యం జాగృతమై ఆత్మస్థిరత్వముతో కలుగు దివ్యదశకు చేరుకోవలసిన అవసరం ఉంది. మీరు ఆత్మజ్ఞాన ప్రకృతి గురించి అపోహలకు లోనవకుండా అవగాహన కలిగి ఉంటారని మీకు ఇంతగా వివరిస్తున్నాను.

22

నీవు భౌతిక దేహము వీడిన తరువాత జ్ఞానోదయం సాధించలేవని ఇప్పుడు నీవు తెలుసుకొని ఉంటావు. ఈ సత్యం నేను సూక్ష్మదేహంలో భూమి మీద ఉన్నపుడే నీవు హృదయంలోనున్న నాతో సంభాషిస్తూ నన్ను ఆరాధిస్తూ నా సారధ్యంలో జ్ఞానోదయంపై దృష్టిపెట్టి నిరంతరం ఆత్మవిముక్తికై సాధన చేయమని నీకు గుర్తుచేస్తూ ఉన్నదని నీవు గమనించవలెను. రాబోతున్న సంవత్సరాలలో ఎన్నో అనిశ్చిత పరిస్థితులు కలగబోతున్నాయి. ఇంకా భయాందోళనలు కలిగించే సంఘటనలు జరగబోతున్నాయి కనుక జాగ్రత్తపడమని మీకు అందరికీ తెలియజేస్తున్నాను.

23

సదా మీరు చేసే ఆలోచనలు, నా విషయం ఆలోచించేటపుడు మీకు కలిగే మనోభావాలు అవన్నియూ ఎల్లప్పుడూ మీ సత్యసాయిబాబా అయిన నా ప్రజ్ఞలో ఉంటాయి. ఎందుకంటే నిన్ను నేను చిరకాలం నుంచి చూస్తూనే ఉన్నాను. వేలాది జన్మలలోని నీ చావుపుట్టుకలు నేను గమనిస్తూ ప్రాపంచిక సుఖసంతోషాల కోసము నీవు తపన చెందటం ఇంకా ఆధ్యాత్మికంగా సాధనలు చేయటం, ఆత్మప్రగతి కోసము కృషి చేయటం, ఆత్మజ్ఞానం పెంపొందించుకునేందుకు కొన్ని శతాబ్దాలుగా ప్రయాసపడటం అన్నీ నా దృష్టిని ఎప్పుడూ దాటిపోలేదు. నీవు ఇంకా ఈ జన్మ పరంపరలో కొట్టుమిట్టాడుతూ విషయలాలసలో మునిగి తేలుతూ అప్పుడప్పుడు ఆత్మజ్ఞానం కోసం శోధనలు చేయటం, ఆత్మ సాధనలు చేయటం, విఫలమై మరలా కొత్తవ్యక్తిగా జన్మలెత్తటం, పాప పుణ్యాల భారాలతో మరలా ఈ రాకపోకలు. ఇంతేనా? ఎంతకాలం ఇలా ఉంటారు? ఈ అలౌకిక చింతన మీకు గుర్తుచేస్తున్నదిదియే. మీరు ఆత్మావలోకనం చేసుకుంటూ ఆత్మపరిశీలన కావించి మీకు దైవము అనుగ్రహించిన ఈ శేషజీవితాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో నిర్ణయించుకోవాలి.

24

నీ భౌతిక ఆవరణగా ఉన్న నీ శరీరమునకు అంటిపెట్టుకుని ఉండి నీవు గాని నీ దేహమును, నిన్ను ఆశ్రయించిన నీ దేహమును నీవనే భ్రాంతి చెందుతూ నీవు ఎంతకాలం ఈ భ్రమలో ఉండిపోదలచావో అంతకాలం ఉండిపోవటానికి నీవు నిర్ణయించుకోవచ్చును. లేక నేను మీ కోసం రూపొందించిన నూతనసాధన ద్వారా మీ సద్గురువును, దైవమును అయిన సత్యసాయిబాబా అనబడు నా సారధ్యంలో జ్ఞానోదయం పొంది జన్మవిముక్తి సాధించగలగటం అనే ఉత్తమనిర్ణయం తీసుకోవటం బదులుగా మరుజన్మలో విభిన్న మనస్తత్వం కలిగిన ఇంకొక వ్యక్తిగా జన్మించాలని నిర్ణయించుకొనే అవకాశం కూడా నీకు ఉన్నది.

25

నేను మీ ఆత్మసాధన కోసం మీకిచ్చిన సూచనలు మీరు అనుసరిస్తున్నప్పుడు నాకు చాలా ఆనందంగా ఉంటుంది కనుక నేను మీపై కరుణ చూపుతూ దీవెనలు అందజేస్తూ మీరు హృదయంలో నుంచి నా దయను, ఆశీస్సులను నా ప్రేమావాత్సల్యాలను నానుండి అందుకొంటున్నట్లుగా అనుభూతి కలిగిస్తాను.

26

కనుక నీవు నా రక్షణను పొందుతూ ఉన్నావన్న సత్యమును తెలుసుకొని వర్తించవచ్చును. నీవు నా భుజముపై తలవాల్చి మాతృప్రేమ కోరుతూ నేను నీ ప్రక్కనే ఉన్నానన్నట్లుగా ఊహించుకోవచ్చును.

27

నీవు భావించినది కానీ నీవు ఆలోచించునది ప్రతిదీ నిజము కాకపోవచ్చును. అది నీ ఊహ అయినా కావచ్చును. ఇతరుల మనసులలోని ఆలోచనలు నీ ఆలోచనా విధానాన్ని తమ ఆధీనంలోకి తీసుకొని నీ తలంపులను, నీ మనోభావాలను నిన్ను ప్రభావితం చేసే విధముగా నీవు అవకాశం ఇవ్వడం అయినా ఒక కారణం కావచ్చును. ఏ ఆలోచన కానీ ఏ భావన కానీ నీకు కలిగినప్పుడు ఆ ఆలోచన, ఆ భావన నీ నుండి ఉత్పన్నమైనదా కాదా అని చింతన చేయాలి. ఒకవేళ నీ అంతరాత్మ నుండి ప్రతిఘటన ఎదురైతే ఆ ఆలోచన కానీ భావం కానీ నీకు చెందినవి కావని అవగతం చేసుకోవాలి. ఇది బాహ్య సంబంధమైన భావనే కాబట్టి నీవు ఆ విషయం మీద దృష్టి పెట్టవలసిన అవసరం కానీ, నీవు ప్రాధాన్యత ఈయవలసిన పరిస్థితి కానీ లేదని నీవు తెలుసుకోవాలి.

28

నేను నీ మనోసమతుల్యతను వికలంచేసే భావాలను ఎలా తొలగించవలెనో నీకు తెలియజేయదలచుకున్నాను. అటువంటి స్థితి కలిగినప్పుడు వెనువెంటనే ఆ వ్యతిరేకశక్తులు చెదిరిపోయి కరిగిపోయే దాకా **"ఓం సాయిరాం"** అని స్మరిస్తూ నిరంతర ధ్యానం చేయాలి. త్వరలోనే మనోచంచలత్వం అంతరించిపోతుంది కనుక నీవు ఆత్మభావంతో హృదయంలోనుండి పరమాత్మనైన నాలో లీనం కావటానికి మార్గం సుగమం అవటమే కాక నీవు సదా ఏకాగ్రతతో నాపై దృష్టి ఉంచి నా సన్నిధిలో ఉండగలగటానికి అవకాశం ఉంటుంది.

29

నీవు ఇతరులకు సంబంధించిన విషయాల గురించి అనవసరమైన చర్చలు చేయటం కానీ, వారి జీవితాలకు ఎదురైన కొన్ని సంధ్భములలో వ్యాఖ్యానించటం కానీ, కొన్ని అపనిందలు వాళ్ళు ఎదుర్కునేటప్పుడు ఇంకొంత అశాంతికరమైన వాతావరణం సృష్టించటంకానీ చేయకుండా ఉంటే, నీ మనసు ఇతరుల వ్యవహారాలలో కల్పించుకోపోవటంవలన ఏ మాలిన్యాన్ని చేరనీయకపోవటంవలన మనసు స్వచ్ఛంగా ఉండి మలినంకాకుండా ఉంటుంది. ఈవిధంగా మనోశుద్దత వలన ఏర్పడిన శుద్ధచైతన్యంవలన నీవు జ్ఞానోదయం పొందటానికి నీకు అవకాశములు అధికమై నాలో లీనం కావటం సులభతరంఔతుంది. నీవు నా బోధన స్వీకరించి నీ ఆత్మజ్ఞాన సాధనకు సంసిద్ధత చూపుతావో, లేదో అన్న విషయం నీకే వదిలివేస్తున్నాను.

30

నీవు ఎవరికైనా ఏమైనా ఈయవలెనని అనుకుంటే ఆ క్షణంలో నన్ను నీవు స్మరించాలని నేను అభిలషిస్తున్నాను. ఏ వ్యక్తిలో అయితే నేను పరమాత్మగా ఉన్నానో, ఏ జీవిలోనైతే

నేనే సజీవచైతన్యంగా ఉన్నానో ఆ జీవికి అందించుతున్నపుడు ఆ సమర్పణ ఆ మానవునిలో గాని లేక వేరొక ప్రాణిలో కానీ ఆత్మగా ఉన్న నాకు మాత్రమే అందుతోందన్న భావన మీలో ఉంటే, మీరు తప్పకుండా మనసు నిండిన ప్రేమతో, గౌరవంతో, నా గురుదైవమునకే సమర్పించబడుతోందన్న భక్తి ప్రపత్తులతో, మృదుస్వభావంతో ప్రవర్తిస్తూ ఏ భౌతికరూపానికి మీరు అందిస్తున్నారో నేను ఆ రూపంలో నుండి స్వీకరిస్తున్నానని అర్ధంచేసుకుంటారు

31

ఇంతకుముందు ఎన్నడూ నేను ఈవిధంగా హృదయపూర్వకంగా నా భక్తులతో సంభాషణ చేయలేదు. ఇప్పుడు మీరు నా ద్వారా జ్ఞానోదయం పొందటానికి ఆత్మవిముక్తి కలిగేలా ఆత్మగా నాలో లీనం కావటానికి ఇది మీకు సువర్ణావకాశం అని నేను ధ్రువపరుస్తున్నాను. ఎందుకంటే నేను మీ ఆధ్యాత్మిక ప్రగతి గురించి మీ గురించి మీరు ఆలోచించే దానికంటే ఎంతగానో చింతన చేస్తున్నాను. మీ విషయం గూర్చి మీకు తెలిసినదానికంటే నాకు మీ విషయంలో ఉన్న అవగాహన చాలా ఎక్కువ. మీకు ఆత్మజ్ఞానం కలగటానికి, మీ ఆత్మ విముక్తి పొందేందుకు ఏమి అవసరమో ఈ జన్మలో ఏ విధంగా మార్గనిర్దేశం చేయాలో హృదయంలోనుండి ఆధ్యాత్మికంగా సారధ్యం వహించవలసిన అవసరం ఎంతగా ఉన్నదో నాకు బాగా తెలుసు. నీవే స్వయంగా ఆత్మజ్ఞాన సాధన చేసుకోగలవని ఆ భారం నీమీద ఉంచటం నా అభిమతం కాదు. పూర్వజన్మలో చాలావరకు ఆత్మజ్ఞాన సాధన చేసే ఉండి జ్ఞానోదయస్థితి చేరటానికి బుద్ధి, మనోపరిపక్వత కలిగిఉంటే గానీ ఈ జన్మలో స్వయంకృషితో ఆత్మజ్ఞానసాధన కావించటానికి అవకాశం ఉండదు.

32

ఇప్పటికి నీవు విశ్వప్రేమతో నా ప్రతిరూపాలైన, నా చేత సృష్టించబడిన దివ్యాంశలైన, ఆత్మస్వరూపులైన మీ అందరి కోసం నేను అందించిన సందేశాలనన్నీ అందుకున్నావు. ఈ సందేశసారం మిమ్మల్ని ఈ నా బోధనలను హృదయపూర్వకంగా మననం చేసి,

చింతన చేసి, ఆత్మపూర్వకంగా పరిశీలనచేసి, ఆచరణాత్మకంగా నిరూపణ చేసి సాధనతో ఆత్మపరంగా ఆరాధించాలని మీకు గుర్తుచేస్తోంది. ఈ సాధనల బోధనలన్నీ తెలుసుకున్న తరువాత మీరు ఈ ఆత్మజ్ఞాన సాధన మీకు శక్తికి మించినది అని భావించేటట్లయితే నేను చాలా విచారపడవలసివస్తుంది.

33

నీవు ఎక్కడైనా సరే, ఎవరితోనైనా సరే, నీవు ఏ వ్యక్తితోనో ఎదురుగా ఉండి సంభాషిస్తున్నప్పుడుగానీ, టెలిఫోన్లోనుండి మాట్లాడుతున్నప్పుడు గానీ నీవు ఎవరితో సంభాషణ చేయుచున్నావో ఆ వ్యక్తి హృదయవాసిగా ఉన్నది నేనేనని తెలుసుకొని నీవు ఉపయోగించే పదములను నాకు సమర్పించు. నీవు ఈవిధంగా కనుక చేస్తూ ఉంటే నేనే సర్వత్రా, సర్వ కాలములా ప్రతిజీవిలో ఉన్నానని గ్రహిస్తావు.

34

నేను నా సంతానంలో అందరి మీదా సమానమైన ప్రేమ కలిగిఉన్నానన్న సంగతి మీరందరూ గ్రహించాలని నా కోరిక. ఎవరూ కూడా ఇంకొకరికంటే ప్రత్యేకమైనవారు లేరు. ప్రతిఒక్కరూ నా అంశగా ఉద్భవించినవారే. అందరూ నా ప్రతిబింబాలే. ఈ ఆలోచనతో మీరు సాధన చేయగలిగితే మీరు నన్ను సర్వాంతర్యామిగా దర్శించుకోగలుగుతారు. అంతేకాక సర్వజీవులలో నా చైతన్యమును అనుభూతమౌతూ అందరినీ దైవస్వరూపులుగా గుర్తించగలుగుతారు.

35

నన్ను సర్వత్రా దర్శించుటకు మీకు సహాయకారిగా ఉండే ఇంకొక విషయమేమిటంటే **"ఓం సాయిరాం"** అని మనసులో నా నామమును స్మరిస్తూ నీ ఎదురుగా ఉన్న ప్రతి మానవునిలో అంతర్గతంగా ఉన్న నాకు నమస్కారములు సమర్పిస్తూ నీవు ఆ వ్యక్తిలో

ఉన్న నన్ను గుర్తించావు అన్న ప్రజ్ఞను నీవు నీలో కలిగి ఉండటం ఇక్కడ చాలా ముఖ్యము. ఈ విధముగా నీవు కూడా విశ్వాత్మగా ఉన్న దైవస్వరూపమని, సర్వత్రా వ్యాప్తమై ఉన్నావన్న సత్యాన్ని నీవు క్రమేణా గుర్తించగలవు.

36

నీ జీవితాన్ని నీవు ఎలా తీర్చిదిద్దుకోవాలన్నా అందుకు అవసరమైన ఆత్మబలం నీలోనే ఉన్నది. నీవు నీ సంకల్పబలాన్ని ఎవరితోనూ ఏనాటికైనా కూడా పాలుపంచుకోవలసిన అవసరంలేదు. ఎందుకంటే మీ హృదయంలోనుండి నాలో లీనం కావటానికి నేను నా విశ్వసంతానంలో అందరికీ ఈశక్తిని సమానభాగాలలో పంచటం జరిగింది.

37

నా ప్రతిబింబాలుగా నాలో నుండి సృష్టించబడిన మీ ఆత్మలన్నిటి మీద ఉన్నటువంటి ప్రేమవలననూ, ఇంకా మీ అంతట మీరు స్వచ్ఛందంగా ప్రేమగా మీ హృదయం నుండి మరలా నాలో లీనమవాలన్న తీవ్రమైన కోరికతో, నేను సూక్ష్మరూపంతో భూమి మీద ఉండగానే మీరు ఈ నూతన సాధన వారధిగా ఆత్మీయతతో, భక్తితో మీ గమ్యమైన నన్ను చేరాలని, ఈ నూతన సాధన నిత్యమూ అభ్యాసంచేయాలని నేను ప్రేమావాత్సల్యాలతో మీకు గుర్తుచేస్తున్నాను.

38

భగవాన్ సత్యసాయిబాబా అయిన నేను నా ప్రియమైన భక్తులందరూ ఈ నూతన సాధనను ప్రారంభిస్తారని ఎదురుచూస్తున్నాను. ఈ సాధన ఆధారంగా మీరు ఏనాడు సృష్టించబడినారో ఆనాటినుండి మీతో ఉన్నటువంటి మీ సద్గురువును, దైవమును అయిన నా ద్వారా మీరు ఆత్మజ్ఞానం పొందగలుగుతారు.

3

# భగవాన్ శ్రీ సత్యసాయిబాబా తన గురించి తన భక్తులకు ఏమని చెప్పాలని అభిలషిస్తున్నారు?



1

ఏ విషయములు మీకు తెలియవలసి ఉన్నదని నేను కోరుతున్నానో ఆ విషయములు మీకు తెలియజేయాలని అభిలషిస్తున్నాను. అందువలన మీరు నన్ను ఇంకా ఇప్పటికంటే బాగా అర్ధం చేసుకోగలరని విశ్వసిస్తున్నాను. నేను మీకోసం రూపొందించిన ప్రణాళికలను, నేను మీకు ఏ మార్గాలను చూపబోతున్నానన్నది ముందుగా మీరు అర్ధం చేసుకోవలసి ఉన్నది. అందువలన ఎటువంటి అపార్ధాలకి కానీ తప్పుద్రోవపట్టడానికిగానీ అవకాశము లేకుండా ఉంటుంది. ఈ విధంగా మీతో సంభాషించటానికి కారణం నేను మీకోసం ఎటువంటి పథకాలు రచించి ఉంచానో మీకు తెలియజేయటం. మీలో చాలామందికి సత్యసాయిబాబా మనసులో ఉన్నదేమిటో, ఎందుకు ఈ సమయంలో ఇలా మీతో భూమిపై ఉన్న కారణంఏమిటో తెలియకుండా ఉన్నారు. ఈ పుస్తకంలో నూతన సాధన గురించి ఇంత విపులంగా వివరించినదెందుకంటే మీరు ఈ నూతన సాధనాపథం ద్వారా పురోగతి సాధించగలరని. నేను ముద్దనహళ్ళిలోనూ, ఇతర దేశాలలోనూ నా దీక్ష నిమిత్తమై నేను రూపు దిద్దిన పథకాల గురించి మీకు ఇప్పుడు వివరించబోతున్నాను. ఈ ప్రస్తావన అసందర్భంగా ఉన్నదని కానీ, లేక మీరు మిమ్మల్ని తక్కువగా ఊహించుకోవటం వలన కానీ, లేక హృదయంలోనుండి ఆత్మగా నాలో లీనమవ్వాలంటే భయం చెందటంవలన కానీ మీరు వెనుకడుగు వేయకుండా నూతన సాధన ద్వారా మీరు నా సన్నిధిని మీలోనే అనుభూతము కావటం వలన మీరు నేను మీకు ముందు నుండి తెలుసనీ నేను మీకు సన్నిహితుడననీ మీరు భావించగలరు కనుక మీకు ఆత్మభావనతో పరమాత్మనైన నాతో మీ హృదయంలో నుండి లీనం కాగలగటం సులభతరమౌతుందని నా భావన.

2

కాలము ఆరంభమవక ముందు నుండి భగవాన్ శ్రీ సత్యసాయిబాబా అనబడే నేను చైతన్యంతోనే ఉన్నాను. అందువలన నాకు అనేకయుగముల నుండి ఆత్మలకి

జ్ఞానోదయం ఎలా కలిగించాలన్న విషయము మరియు ఆత్మ, హృదయంలో నుండి పరమాత్మనైన నాలో లీనమై పోవాలన్న ఏకైక లక్ష్యంతో ఉన్నపుడు, దైవంపై ఉన్న భక్తి ఆత్మ ప్రేమగా మార్పు చెందినపుడు ఒకే జన్మలో పునర్జన్మ లేకుండా ఆత్మస్వాతంత్ర్యం ఏవిధముగా పొందగలదు అనే విషయము మీద నాకు పూర్తి అవగాహన ఉన్నది. ఈ విధముగా లెక్కలేనన్ని ఆత్మలను, ఇంకొక నూతన దేహము ద్వారా వేరొక వ్యక్తిగా జన్మ నొంది, ఆ జన్మలో ఆత్మసాధన ద్వారా పునర్జన్మ లేకుండా ఆత్మ విముక్తి పొందే అవసరము లేకుండా ముందు జన్మలో జన్మించినపుడు సమస్త కర్మక్షయం చేసి జ్ఞానోదయం కలిగించాను.

3

నేను ఎంతో కాలంనుండి ఇక్కడ ఉండటమే కాదు, ఆత్మలు ఏ విధంగా పునర్జన్మ లేకుండా ఆత్మవిముక్తి పొందవచ్చునో అనేక మార్గముల ద్వారా మీకు బోధిస్తూనే ఉన్నాను. మీరు ఇతర భౌతికరూపులై ఉన్న గురువులతో వాళ్ళ బోధనా పద్ధతులతో పోల్చి చూడరాదు. నేను సూచించే విధానాలకు వాళ్ళ పద్ధతులు చాలా భిన్నంగా ఉంటాయి. ఎందుకంటే నేను విశ్వంలో ఎంతకాలం నుండి ఉన్నానో వాళ్ళు అంతకాలం ఈ జగతిలో ఉన్నవాళ్ళు కాకపోవటమే. జ్ఞానోదయము వైపుగా ఆత్మలను సన్నిద్ధం చేయటం వాళ్ళకు తెలియదు.

4

నేను నా గురించి ఇంకా నీకు చెప్పదలచుకున్నాను, నేను ఎందుకు ఈ సమయంలో అవతారం దాల్చి భువిపైకి రావలిసి వచ్చిన కారణమేదో నీకు తెలియజేస్తున్నాను. భూగ్రహం కొన్ని బాహ్య శక్తుల ప్రభావం వలన ఆక్రమణకు గురిఅయ్యే పరిస్థితులలో ఉండటమే కాక ఇతర శక్తులు వలస వచ్చి స్థిరపడే ప్రమాద పరిస్థితిలో ఉండి ఉండటం వలన నేను మిత్రగ్రహవాసులనుండి ఎన్నో అంతరిక్షనౌకలను తీసుకొనివచ్చి మానవజాతి భూమిపైనున్నప్పుడే జ్ఞానోదయాన్ని, ఆత్మవిముక్తిని పొందటానికి

అవకాశంలేకుండా మానవజాతిని నిర్మూలించటానికి ప్రయత్నిస్తున్న ఇతర శక్తులని నిరోధించదలచాను.

5

నేను మానవులు భువిపై జన్మించవలసిన అవసరము లేనంతగా మానవజాతి చైతన్యమును ఉన్నతస్థితికి తీసుకునిరాదలచాను. నేను నా సూక్ష్మరూపంలో నుండి ముద్దనహళ్ళిలోనుండియు ప్రపంచదేశాలన్నింటిలోనూ ప్రారంభించిన ఆధ్యాత్మికదీక్షకు ఇదియే కేంద్ర బిందువు. నేను భువికేతెంచిన మరొక కారణమేమిటంటే నా దివ్యత్వము ద్వారా అన్ని మతములు సృష్టింపబడుటకు హేతువు, ముముక్షువులు జ్ఞానోదయము నొంది ఆత్మవిముక్తి సాధించుటకు ఇవి మార్గములుగా ఉపయోగపడునని తెలియజేయటమే. సత్య, ధర్మ, శాంతి, ప్రేమ, అహింస సిద్ధాంతముల ప్రకారము భువిపై ఎలా జీవించవలెనో ఉదహరించుటకు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అవతారము అరుదెంచెనని అంతేకాక ద్వేషము, క్రోధము, మోహము, లోభము, అసూయ, అత్యాశ అను దుష్ట శక్తుల నుండి విముక్తము చేయటానికి నేను దిగివచ్చానని మీరు తెలుసుకొనవలసిన అవసరం వుంది.

1. మానవత్వం అధోగతిలో ఉండటం వలన నిరాశతో ఉన్న నిమ్నజాతులవారికి ప్రోత్సాహమిచ్చి వారిని ఉద్ధరించటానికి, అనేక విధములైన సమస్యలలో చిక్కుకుపోయిన వారికి, క్రుంగిపోయి ఉన్న వారికి, బాధల వలన, కష్టముల వలన, ప్రయాసల వలన, అనేక విధములుగా కలతచెందుతున్నవారికి, ఏ విధముగా వారంతట వారు ఈ సమస్యల నుండి తప్పించుకోవాలో తెలియక సందిగ్ధ స్థితిలో ఉన్న వారికి చేయూతనిచ్చి నిశ్చింత కలిగించుటకు నేను అవతరించాను.
2. భౌతికప్రపంచంలో ఏవిధమైన చింతలు ఉన్నప్పటికీ ఆనందంగా, తృప్తిగా ఎలా జీవించవచ్చునో తెలియజేయటానికి మానవులకు ఆదర్శంగా ఉండటానికి నేను అవతరించాను.
3. అన్నిజాతుల వారు, కులాలవారు, అన్ని మతముల వారు శాంతియుతంగా ఐకమత్యంతో ఎలా జీవించవచ్చునో తెలియచెప్పటానికి నేను అవతరించాను.

6

నేను ఇంకొక విషయం కూడా మీకు తెలియజేయాలని అనుకుంటున్నాను. నా భక్తులకు సంబంధించిన అన్ని విషయములు నా ప్రజ్ఞలో ఉంటాయని మీరు తెలుసుకోవలసిఉన్నది. ఎందుకంటే నేను సర్వాంతర్యామిని సదా మీ అంతర్యామిని. కనుక వారి గురించిన ప్రతి ఒక్క విషయం నాకు తెలిసి ఉండటంచేత వాళ్ళకు సారథ్యం వహిస్తూ వారిని సదా రక్షిస్తూ వారి యోగ క్షేమములపై నా దృష్టి పెట్టటం జరుగుతోంది. అందువలన వారు నాపై ఉన్న విశ్వాసంతో ఆత్మసాధన ఆరంభించి వారి సద్గురువుగా, దైవంగా నన్నుభావిస్తూ వాళ్ళు ఈ జన్మలోనే జ్ఞానోదయం పొంది వారి ఆత్మ విముక్తి నొందటం సాధ్యమౌతుంది. నేను నా భక్తులందరికీ మోక్షమివ్వగల సమర్థత కలిగిఉన్ననూ అతికొద్దిమంది భక్తులు మాత్రమే నా ద్వారా ఈ అవకాశమును ఉపయోగించుకోవటానికి సిద్ధమౌతారు.

7

నేను నాకు సంబంధించిన ఇంకొక విషయం కూడా మీతో పంచుకోవాలని అనుకుంటున్నాను. నాకు మీరంతా చిరపరిచితులు. నేను మీకు అస్తిత్వం ఏర్పడినప్పటినుండి నేను మీ అందరి పట్ల అంతులేని హద్దులెరుగని నిరంతర ప్రేమను కలిగిఉన్నాను. ఎందుకంటే మీరు నాలో నుండి ఏర్పడిన అంశాలే. ఈ విషయం తెలుసుకొని మీరు ఎంతో సులభంగా హృదయంలో నుండి నాతో చేరి ఆత్మానందాన్ని అంతులేని తృప్తిని కలిగివుండి మనోస్పర్శ లేకుండా భగవాదాంశాలుగా ఆత్మపరంగా నాలో లీనమై అహంకారం లేకుండా సాధన కొనసాగించాలి.

8

ఎంతో ప్రేమగా ఉండే ఆత్మను, నేను ఎందుకని కొన్నిసార్లు అంతప్రేమ ఉన్న ఆత్మగా ప్రవర్తించను అనే విషయం గురించి మీకువివరిస్తాను. నేను నా

స్వయంనిర్ణయంతోనే నా ప్రణాళికానుసారము ఎంతో కార్యభారము నా పై వేసుకొని నా ఉపన్యాసములలో వివరించిన విధానముల ప్రకారము మానవచైతన్యమును మహోన్నతస్థితికి తీసుకొనిపోవుటకు స్థిరనిశ్చయము కావించుకున్నాను. వారి వారి అర్హత ప్రకారము ఎన్నిఆత్మలు జ్ఞానోదయము పొందుటకు ఆస్కారంఉన్నదో అంతేకాక పునర్జన్మనుండి ఆ ఆత్మలకు విముక్తి కలుగుటకు ఎంతవరకు అవకాశము కలగజేయవచ్చునో అంతవరకూ నేను భువి మీద ఉన్నంతకాలము ఆ ఆత్మలకు సారథ్యం వహిస్తూ ఇకముందు ఆయా ఆత్మలకు తిరోగతి లేకుండా రక్షణ ఇస్తాను.

9

ఏ భక్తులైతే దైవం తప్పక మా కోరికలను, మా ఆజ్ఞాపనలను వెంటనే నెరవేర్చితీరాలని భావిస్తూ ఉండటమో లేకపోతే ఆ దైవం కరుణామయుడు, మా పట్ల ప్రేమ కలిగిన దైవం కాదని తలచటమో, మా మీద అభిమానములేదు కాబట్టి మమ్మల్ని కరుణించటంలేదని నిరాశపడుతూఉండటమో చేస్తారో అటువంటి భక్తులు నా మీద లౌకిక విషయాలలో నిమగ్నమై భారం పెట్టటం వలన నేను శాంతిగా, ఆనందంగా ఉండలేకపోతున్నాను. నేను భూమి మీదకు వచ్చినది మీకు జ్ఞానోదయం, ఆత్మవిముక్తి కలిగించటానికి కానీ భౌతికసంబంధమైన కోరికలు తీర్చటానికి కాదు. ఈ విషయం మీరు తెలుసుకుంటే నాకు మీపై అలౌకికమైన ప్రేమ, అభిమానం మీతో నాకు ఆత్మబంధమున్నందున మీపై ఎంతో కరుణ ఉన్నాయని గ్రహించగలరు. అంతేకాక నేను మీ హృదయంలోనుండి ఆత్మభావనతో మీరు పరమాత్మనైన నాలో లీనం కావటానికి సంసిద్ధమై మీ జ్ఞానోదయం, ఆత్మ విముక్తి నా ద్వారా సిద్ధిస్తాయని, ఆ విధంగా మీ ఆత్మ స్వేచ్ఛను పొందగలదని, పరమాత్మనైన నా యొక్క సంతానమైన మీరు ఆత్మ విముక్తి పొందాలని, ఆత్మగా పరమాత్మనైన నాలో లీనమై, ఆత్మవిముక్తినొందటంలోనే పరిపూర్ణమైన శాంతి, ఆత్మానందం లభ్యమౌతాయని మీరు గ్రహించాలని నా కోరిక.

10

సూక్ష్మరూపం అస్తిత్వంలో ఉండటం అన్నది ప్రపంచంలో చాలా మంది ప్రజలు విని ఉండకపోవటం చేత ఒక వ్యక్తి ఎవరైతే సమాధి చెందారో, భౌతికరూపమును వదిలిపెట్టారో ఆ వ్యక్తి భూమి మీదకు సూక్ష్మరూపంలో తిరిగి రావటం అన్న విషయంలో వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. నిజమే. భూమి మీద చాలా మంది ప్రజలు ఇటువంటి అలౌకికమైన విషయమును ప్రతిఘటించటం సహజం. ఎందుకంటే వాళ్ళు సూక్ష్మరూపం గురించి ఏనాడూ విని ఉండలేదు కాబట్టి వాళ్ళు ఈ విషయం యదార్ధమని గ్రహించలేకపోతున్నారు.

11

అయినప్పటికీ ముద్దనహళ్ళిలో ఆధ్యాత్మికంగా నా విశ్వదీక్ష ప్రారంభించటానికి నేను సూక్ష్మరూపంలో మరలా అరుదెంచానని కొద్ది సంవత్సరాలుగా నేను నా భక్తులకు తెలియజేస్తూనే ఉన్నాను. ఇప్పటికీ చాలామంది భక్తులు ముద్దనహళ్ళి ఆశ్రమంలో సూక్ష్మరూపంలో దీక్ష చేస్తున్నది సత్యసాయిబాబా కారన్న అపనమ్మకంతో ఉన్నారు. ఆ భక్తులు ఈ విషయం ఇప్పటికైనా తెలుసుకొని నేను భూమిపైననే ఉన్నానని వాళ్ళని వీడి ఎక్కడకు వెళ్ళలేదని గ్రహిస్తారని నేను ఆశిస్తున్నాను.

12

నేను నా గురించి ఇంకొక విషయము కూడా మీకు చెప్పదలచుకున్నాను. ఈ విషయం తెలుసుకొన్న తరువాత మీకు హృదయంలోనుండి నాలో ఆత్మభావనతో లీనమవటము సాధ్యమౌతుంది. నా వద్ద వేలకొలదీ ఏంజిల్స్ అనబడు దేవదూతలు ఉన్నారు. వారందరూ నా భక్తులు జ్ఞానోదయమొంది ఆత్మవిముక్తి పొందుటకు రూపొందించబడిన నా ప్రణాళికలు కార్యరూపం పొందటానికి నాతో కలసి పనిచేస్తున్నారు. మీరు ఈ

విషయం తెలుసుకొంటే ఎటువంటి సందేహం లేకుండా మీరు ఆత్మజ్ఞానము సాధించగలుగుతారు.

13

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా అయిన నేను ఎందుకని వేరొక సమయములోకాక ఇప్పుడే భువిపైకి వచ్చినందుకు కారణమేమిటో మీకు ఎంతో ప్రేమతో వివరిస్తూ ఇంక ఈ ఉపన్యాస సంపుటిని ముగించబోతున్నాను. మానవజాతి కనుక ఇప్పుడు అధోగతి చెంది అనుసరించే మార్గములనే భవిష్యత్తులో కూడా అనుసరిస్తూ ఆత్మనాశనము చేసుకొని తిరోగతి చెందితే ప్రపంచవ్యాప్తమవబోయే ఘోరవిచ్ఛేదం భూమి మీద ఉన్న ప్రాణికోటినంతటినీ నామరూపాలు లేకుండా సర్వనాశనము చేయగల విశ్వప్రళయము సంభవించటం తథ్యం. అటువంటి ఉపద్రవం తప్పించడానికి నేను ఈ కాలంలో అవతరించటం జరిగినది.



# 4

# ప్రియమైన బాబా వారికి ప్రీతి కలిగించి హృదయంలోనుండి ఆత్మపరంగా పరమాత్మ సాయిలో లీనంచేసే వివిధ విధానాలు



1

నా భక్తులైనవారిలో చాలామందికి నన్నెలా ఆనందింపజేయాలో తెలియటంలేదన్న విషయం నా దృష్టిలోకి వచ్చినది. అంతేకాక ఎటువంటి సాధన చేయటంవలన వాళ్ళ సద్గురువు అయిన సత్యసాయిబాబా ప్రీతిచెందుతారు అన్న సందేహం కూడా వాళ్ళందరికీ కలుగుతున్నది. నేను మీరు ఎలా ఉండగలిగితే ప్రీతి చెందుతానో, ఏ విధముగా ఉంటే విచారపడతానో మీరు తెలుసుకోవాలన్నది నా ఆకాంక్ష. అందువలన మీరు నా అభిలాషానుసారము మీ ప్రవర్తనలో మార్పు తెచ్చుకొని నేను కోరిన విధముగా మనోనిగ్రహంతో మీ ఆత్మోన్నతి కొరకు నా సిద్ధాంతాలను ఆచరణలో పెడతారని భావిస్తున్నాను. మీరు ఎలా ఉంటే నాకు ప్రీతికరంగా ఉంటుంది? మీరు ఎంతవరకు మౌనంగా ఉండటానికి సాధ్యమౌతుందో అంతవరకూ మౌనంగా ఉంటూ, అవసరం కలిగినపుడు మాత్రమే సంభాషిస్తూ ఉండాలి. మీకు మాట్లాడవలసిన అవసరం ఎప్పుడు కలుగుతుంది? ఇంకొకరికి నీ సహాయం అవసరమైనపుడు, వాళ్ళకు నీవు సహకరించి మార్గము చూపవలసివచ్చినపుడు నీవు సంభాషించవచ్చును. ఏమి చేయవలెనో నిర్దేశించవచ్చును. ఇంతకు మించి నీవు నీ చుట్టుపక్కల ఉన్నవారితో మాట్లాడవలసిన అవసరము లేదు. నాకు ప్రీతి కలిగించాలి అనుకుంటే నిన్ను నువ్వు ఆత్మగా తెలుసుకొని నీ హృదయవాసిగా ఉన్న నన్ను పరమాత్మగా ఆరాధిస్తూ ఉండాలి. అరే! మీలో చాలా మంది మనసులోకి వచ్చినది వచ్చినట్లు ఎవరెవరు ఎక్కడెక్కడ ఉన్నారన్నది గమనించకుండా మాట్లాడేస్తున్నారు. ఇలాంటి వైఖరి నాకు ప్రీతి కలిగించటం లేదు. మీరు మీ దివ్యశక్తిని వ్యర్థం చేసుకుంటూ హృదయంలోనుండి ఆత్మగా పరమాత్మనైన నాలో లీనమై జన్మ విముక్తి పొందటానికి ఆత్మ స్వాతంత్రం పొందటానికి అవకాశం లేకుండా నా నుండి దూరమైపోయే పరిస్థితి తెచ్చుకుంటున్నారు. మీరు నా మాటలకు విలువనిచ్చి మీ ఆత్మప్రగతికి దోహదమయ్యే విధంగా హృదయంలో నుండి పరమాత్మనైన నాలో లీనమై మౌనసాధనతో నా సారధ్యంలో ఉంటూ నన్ను ధ్యానిస్తూ ఉంటారని ఆశిస్తున్నాను. మౌనవ్రత నియమము హృదయంలో నుండి దైవసన్నిధిలో ఆత్మభావనతో లీనం కావటానికి ఎంతో ముఖ్యమైన ఆధ్యాత్మిక సాధనగా భావించవచ్చును.

2

నేను నా భక్తులు నిత్యమూ సదా నిర్విరామంగా నామస్మరణ చేస్తూ, నన్ను ధ్యానిస్తూ, నా పై తమ ధ్యాస నుంచి మౌన సాధన కావిస్తూ ఉంటే నాకు చాలా ప్రీతి కలుగుతోంది. ఎందుకంటే వాళ్ళు సద్గురువు సత్యసాయిబాబా అయిన నా సారధ్యంలో ఆధ్యాత్మిక ప్రగతి సాధించగలరని నాకు అవగతమవుతోంది. నా భక్తులు ఎవరైనా బిగ్గరగా మాట్లాడుతూ ప్రశాంతతకు భంగం కలిగిస్తూ ఉంటే వాళ్ళు ఆత్మోభ్యున్నతి సాధించలేకపోతున్నందుకు నాకు విచారము కలుగుతుంది. వాళ్ళు జాగ ృతిచెంది సమయాన్ని వ్యర్ధం చేస్తున్నామని గ్రహించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పుడు నీకు నేను నీ సాధన ఏ విధంగా ఉంటే ప్రీతి చెందుతానన్న విషయం అర్ధమయి ఉండాలి. నీవు ఎవరికైనా సేవ చేయవలసిన విషయంలో తప్ప రోజంతా సాధ్యమైనంతవరకు మౌనసాధన చేస్తే నాకు ఎంతో ప్రీతి కలుగుతుంది. మౌన సాధన అంతర్గత సాధన, బహిర్గత సాధన అని రెండు విధములుగా ఉంటుంది. నీవు నిశ్శబ్దాన్ని పాటిస్తూ మౌనంగా ఉన్నంత మాత్రాన నీ మనసు మౌనంగా ఉన్నట్లు కాదు. నీ అంతరంగం కూడ మౌనంగానే ఉండాలి. అంతరంగమౌన సాధన చేయాలంటే నిరంతరమూ **'ఓం సాయిరాం"** లేక **"ఓం భగవాన్ శ్రీ సత్యసాయిబాబా"** అంటూ సాధ్యమైనంతవరకూ నా నామము స్మరిస్తూ ఉండాలని తద్వారా అంతరంగమౌన సాధన రోజంతా కొనసాగాలని నేను ఇంతగా విశదీకరిస్తున్నాను.

3

ఇంకొకవిధంగా నేను ఎలా మీ చర్యలకు సంతోషిస్తానంటే నేను మీ ఎదురుగా నిలబడి చిరునవ్వుతో మిమ్మల్ని చూస్తూ ఉన్నట్లుగా లేక నేను మీకు ఎటువైపు చూసినా అన్ని వైపులా నన్ను దర్శించుకున్నట్లు మీరు ఊహించుకున్నప్పుడు ఇంకా నాకు ఆనందము కలిగించేలా మీ వేషధారణ ఉన్నప్పుడు. సభ్యత లేని వేషధారణ నాకు ఆమోద యోగ్యం కాదు. మీరు ఏమీ సాధువులు కారు. మీరు నా దూతగా లోకమునకు సభ్యతా సంస్కారములతో ఆత్మజ్ఞానమును బోధించే ఒక బోధకుడు లేక బోధకురాలు

ఈ భువిపై ఉన్నప్పుడు ఏ విధముగా చరించాలో తెలియజేయాలి. సభ్యతతో సంస్కారంతో నిరాడంబరమైన వేషధారణతో సత్యదర్శనము చేసిన మీరు ఆదర్శవంతమైన వస్త్రధారణతో ఉంటే నేను ఎంతగానో ప్రీతిచెందుతాను. ఆత్మసౌందర్యం, ఉత్తమమైన ప్రవర్తనతో మీరు మనగలిగినపుడు అవి ఎప్పుడూ మీతోనే చేరివుండి మీకు నా అనుగ్రహం కలిగిస్తాయి.

4

నా భక్తులు మనసును స్థిరంగా ఉంచుకోకుండా అటు ఇటు తిరుగుతూ మనోచంచలతతో ప్రవర్తిస్తుంటే నాకు ఒకొక్కసారి మనసు వ్యాకులత చెందుతూ ఉంటుంది. నీవు ఒక ప్రాంతం నుండి ఇంకొక ప్రాంతమునకు పరుగులు తీయటం మానుకోవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. నీవు స్థిరంగా ఒకే ప్రదేశంలో నుండి నా ద్వారా ఆత్మజ్ఞానమును పొందటానికి నీ హృదయం నుండి పరమాత్మనైన నాతో చేరి ఆత్మభావంతో లీనంకావాలని నా సన్నిధిలో ఆత్మయోగము నొందవలెనని నేను ఆకాంక్షిస్తున్నాను.

5

నా దృష్టిలోకి వచ్చిన ఇంకొక విషయమేమిటంటే చాలా మంది నా భక్తులు ఒకరిని ఒకరు ఆత్మీయంగా పలకరించుకోవటం గానీ, సరి అయిన విధానంలో పెద్దలను సంస్కారవంతంగా గౌరవిస్తూ ఆదరించటం కానీ తెలుసుకోలేని పరిస్థితిలో ఉన్నారు. స్నేహితుడు కానీ, వయోవృద్ధుడు కానీ, ఇంకొక వ్యక్తి కానీ, నీకు ఎదురుగా ఉన్నప్పుడు, నీవు హృదయంలో నుండి ఆత్మభావనతో పరమాత్మనైన నన్నుచేరిఉన్న స్థితి మార్పు చెందకుండా నాతో కూడి ఆత్మయోగంలో ఉన్నావన్న భావన యోచనలో ఉంచుకుని మౌనంగా ఉండవలయును. నీ స్నేహితుడైననూ, నీ బంధువైననూ కూడా నీ ఎదురుగా వచ్చినంత మాత్రమున చూడవలసిన అవసరము కానీ సంభాషించవలసిన అత్యవసర పరిస్థితి కానీ అక్కడ లేదు. నీహృదయనివాసినైన

నాతోచేరి ఆత్మభావనలో మమేకమై ఉన్నప్పుడు నా భక్తులు ఆ స్థితిలో మౌనంగా ఉండవలెనని నా ఆకాంక్ష.

6

నీవు హృదయంలోనుండి సత్యసాయిబాబా అయిన నాలో లీనం కావాలంటే ఇంకొక విధానం కూడా అనుసరించవచ్చును. నీవు అంతర్గతంగా నీ లోకి ప్రయాణం చేసి నీ శరీరంలోని జీవ కణాలలో, నీ మనసులో, నీ మనోభావాలలో చైతన్యం కలిగించే శక్తిని అనుభూతమై ఆ శక్తి నాదేనని, నా శక్తి నీలో నుండి బహిర్గతమై, నీ చుట్టూ పరివృతమై నిన్ను వర్ధిల్లేలా జేస్తూ నా అనుగ్రహం వలన నీకు రక్షణ కలిగిస్తూ ఉన్నదని గ్రహిస్తావు. ఈ విధముగా నేను సర్వదా నీతోనే ఉన్నానని నీవు ఆత్మపరంగా నాలో లీనమౌతున్న అనుభూతిని అనేక పర్యాయాలు పొందవచ్చని, సులభంగా నాలో నీ ఆత్మలీనమవగలదని గ్రహిస్తావు.

7

నీకు జ్ఞానోదయము కలగటానికి నీవు ఆత్మవిముక్తి పొందటానికి నేను నిర్దేశించిన మార్గాన్ని అనుసరించి నీవు తక్షణమే నా సూచనలను ఆచరణలో పెడతావని ఆశిస్తూ నీకు వివరిస్తున్నాను. నీవు ఏవైనా పానీయాలు స్వీకరించే ముందు కానీ, ఆహారం భుజించే ముందు కానీ నీలో ఉన్న నాకు అంతర్గతంగా మౌనంగా ఉండి మనసులో నా దీవెనలు అనుభూతమౌతూ నా అనుగ్రహం పొందుతున్నందుకు కృతజ్ఞతాభావంతో ప్రేమగా సమర్పించుకోవాలి. నీవు నిశ్శబ్ధంగా భోజనం చేయాలని నేను నీకు సూచిస్తున్నాను. అలా ఆహారం తీసుకొనేటప్పుడు నిశ్శబ్దం పాటిస్తే నేనే నీలో నుండి నీ ఆహారాన్ని జీర్ణం చేస్తూ నీకు శక్తిని ఇస్తున్నానని నీవు గ్రహించగలవు.

8

నీవు ఆత్మభావనలో పరమాత్మనైన నాలో హృదయం నుండి లీనం అవడానికి నీవు సృష్టింపబడిననాటి నుండి కోరుతున్నాను. విశ్వాధిపతి నీ వద్దకు వచ్చి నీకు ఈ విధముగా చెప్పటం జరుగుతున్నది. ఎందుకంటే నీవు నేను బింబ ప్రతిబింబములమే అన్న విషయము నీగమ్యం నేనేనని నీవు మరిచిపోయినావు.

9

నీవు అభివృద్ధి చెందుతున్నకొద్దీ నీ హృదయవాసినై ఉన్న నేను దీవెనలు అందజేస్తున్నప్పుడు ఆత్మ సాధన కావిస్తున్న నీవు, సత్యసాయిబాబా అయిన నేను నీవు హృదయంలో నుండి నాతో చేరి ఉండి చేస్తున్న సాధనకు ప్రీతి చెందుతున్నానని గ్రహించగలవు. ఇంకెందుకూ కాక నా ఆరాధన కోసమే సుస్నాతవై నన్ను పూజిస్తున్నావని నీవు తీర్థస్నానములాచరించి మనసును పవిత్రం చేసుకుంటున్నావన్న భావన నీలో నిండితే నీవు ఆత్మపరంగా హృదిలో నుండి నాలో లీనమవటం సులభతరమౌతుంది. నీ లౌకికరూపం వలన జనించిన అహంకారం అంతకంతకూ కరిగిపోతూ మాయమైపోతుంది. అప్పుడు నీవు ఆ ప్రజ్ఞతో నీవు భగవంతుని ప్రియపుత్రునివని లేక ప్రియపుత్రికవని గ్రహిస్తావు.

10

పూర్వం కంటే ఈ తరుణంలోనే మీరు నాలో ఆత్మభావనతో లీనం అవటం శీఘ్రంగా, జరుగుతుంది. నీ పరిసరముల శుభ్రతతో పాటు, నీ భౌతికశరీరం విషయంలో అంతఃశుద్ధి, బాహ్యశుద్ధి అంటే నీ వస్త్రధారణ విషయంలో శ్రద్ధ పాటించటం అవసరం. నీవు నేను శుద్ధ చైతన్యమని గ్రహించటమేకాక నా శుద్ధ చైతన్యంలో లీనమవాలని కోరుకుంటున్నావు కనుక నీ దేహ నైర్మల్యతను, నీ అంతరంగ శుద్ధిని, క్రమ శిక్షణను,

మనో నిర్మలతను పాటించి నిత్య సాధన కావిస్తూ సాధ్యమైనంతవరకూ క్రమబద్ధమైన జీవనశైలిని అలవరచుకొని శుద్ధ హృదయంతో ప్రవర్తించటం చాలా ముఖ్యము.

11

ఇప్పటికీ మీకు ఇంకా కాలవ్యవధి ఉన్నది కనుక మీరు మీ ఆత్మను తెలుసుకోవటానికి నేను నా సందేశాల ద్వారా ఇప్పుడు వివరించిన ఈ విధానములనన్నింటినీ అనుసరించవచ్చును. ఇంకా నేను సూక్ష్మరూపములో ఆరు సంవత్సరాల కాలం ఉండబోతున్నాను కనుక మీరు ఈ విధముగా నేను వివరించిన ఈ సాధనా విధానాలను ఆచరణలో పెట్టటం ప్రారంభించవచ్చును. నీవు అందంగా విచ్చుకున్న పువ్వులను కానీ, అనంతమైన నీలాకాశం కానీ చూస్తున్నపుడు నన్ను గుర్తుచేసుకోగలిగితే మీ ఆత్మసాధనకు నా స్మరణ ఎంతో ఉపయోగపడుతుంది. వీటన్నింటిలోనే కాక ప్రకృతిగా వ్యాప్తమై ఉన్న నన్ను సర్వ వ్యాపక చైతన్యంగా నీవు గుర్తించి సర్వాంతర్యామిగా తెలుసుకున్నప్పుడు సర్వత్ర సర్వదా నా విశ్వచైతన్యమును అనుభూతమవగలవు.

12

నేను పశుపక్ష్యాదులలో ఉన్నానని భావన చేస్తూ **"ఓంసాయిరాం"** అని ప్రేమగా ఆ రూపాలలో ఉన్న నన్ను పలకరిస్తూ ఉంటే ఆత్మభావముతో నాలో లీనం అవటం విషయంలో నీకు ఎంతగానో ఆ భావన సహకరిస్తుంది. ఈ విధంగా సర్వప్రాణులను గౌరవించవలసిన రీతిలో గౌరవించడం అలవడుతుంది.

13

నీవు నీ తల్లితండ్రులను, పెద్దలను దివ్యాత్మస్వరూపులుగా భావిస్తూ ఆత్మభావనలో నీవు ఆత్మగా వారితో సమానమైనప్పటికీ, భౌతిక ప్రపంచంలో జీవాత్మభావంతో పరిశీలన చేసినచో వాళ్ళు నీకు జన్మనిచ్చి, నీకు విద్యాబుద్ధులు నేర్పించి, బాల్య, కౌమార,

యౌవనాలలో నీకు సర్వవిధములా సహకరించి మిమ్మల్ని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్ది మీరు ఈనాడు ఈపరిస్థితిలో ఉండగలిగే విధముగా మీకు అవకాశం ఇచ్చిన వారిని వాళ్ళు చేసిన మహోపకారము గుర్తు చేసుకుంటూ కృతజ్ఞతాభావంతో మీరు వారిని గౌరవంగా చూడగలిగితే నాకు ప్రీతి కలుగుతుంది.

14

నీవు వినమ్రంగా ఎవరిలో నైనా ఉండే నాకు నేనే ఆ వ్యక్తిలో సత్యముగా ఉన్న ఆత్మనని భావిస్తూ నమస్కరించగలిగితే నీవు ఫోన్లో, ఇంటెర్నెట్ లో చాట్ చేస్తున్నపుడు కానీ, దూరదర్శన్‌లో ఎవరినైనా చూస్తున్నప్పుడు కానీ సర్వాంతర్యామిగా నన్ను సర్వత్రా సర్వజీవులలోనుండి దర్శిస్తున్నానన్న భావన కలిగితే ఎక్కడైనా సరే ఎక్కడున్నా సరే నీ ఆలోచనలతోగానీ, మాటలతో గానీ, చేతలతో గానీ ఎవరినీ నిందించడం గానీ దూషించడం కానీ చేయలేవు.

15

నీవు గంధం లాంటి ఒక సుగంధ ద్రవ్యాన్ని నీ భౌతికశరీరముపై పూసుకోవాలని నా కోరిక. అప్పుడు ఆ సుగంధద్రవ్యం పూతలతో కూడిన నీ దేహము కూడా పరమాత్మనైన నేను కొలువున్న దేవాలయంగా మారి ఆ చందనాది అలంకార సహితంగా నాకు అంకిత భావంతో చేసిన దివ్యార్పణగా నీవు భావిస్తే నేను నీ అర్చన భక్తికి ప్రసన్నుడిని అవుతాను. ఎందుకంటే ప్రకృతిలో విచ్చుకునే పువ్వులు, ఆ పూలలోని సౌరభాలు, అగర్బత్తిలోని పరిమళాలు, చందన గంధాలు, సుగంధ ద్రవ్యాలు సర్వం పరమాత్ముని సృష్టిలోని అంశాలే. పరమాత్మ సృష్టిలోని ప్రకృతి లాలిత్యమును పరిచయం చేసే ఆ సుగంధాలు నాకు ఎంతో ప్రీతికరమైనవి. పరమాత్మ ప్రకృతి సౌందర్యాన్ని ప్రశంసించే బోధకునిగా నీవు శరీరంపై ధరించి ఆ దివ్యత్వాన్ని ప్రదర్శించాలని నా అభిలాష.

16

నీవు ఎప్పుడు అయితే సౌందర్యం రాశి పోసిన ప్రకృతి దృశ్యాలు చూడటం కానీ, ఎంతో అద్భుతమైన విషయాన్ని విస్మయానందాలతో వినటంకానీ జరుగుతుందో అప్పుడు నేను కూడా నీలో నుండి నీ ఆనందంలో పాలుపంచుకుంటానన్నయదార్థం, నీవు ఏమి అనుభూతమౌతావో నేను కూడా అదే అనుభూతమౌతానన్న సత్యం నీ ప్రజ్ఞలో కనుక ఉంటే ఈ యెక నీ ఆత్మజ్ఞానమును పెంపొందించేందుకు ఎంతగానో ఉపకరిస్తుంది. ఉదాహరణకు నీవు ఎంతో రమణీయమైన ఉద్యానవనమును కనుక చూసినట్లయితే నీ ఆహ్లాదాన్ని, నీ ఆశ్చర్యాన్ని నాతో పంచుకుంటూ మనసులో "స్వామీ మీ సృష్టిలోని ఎంత రమ్యమైన ఉద్యానవన సౌందర్యమును మనం కలిసి ఆస్వాదిస్తున్నామో కదా!" అంటూ హృదయంలో ఉన్న నన్ను ఉద్దేశించి మనసులో సంభాషణ చేయాలి. ఈ విధముగా మనమిద్దరమూ ఆత్మ పరమాత్మగా చేరిన విశ్వమాధుర్యంగా భావన చేయాలి. ఏ విధముగానూ మనమిరువురమూ వేరు కాదు.

17

నీవు నన్ను దృష్టిలో పెట్టుకొని ఎవరికైనా ఏవిధమైన సహాయం అయినా చేసినట్లైతే వాళ్ళలో నన్ను చూస్తూ వాళ్ళ బాధలు తొలగించి నాకే ఆనందం కలిగిస్తున్నట్లుగా భావిస్తూ, నాకున్న భారాన్ని పోగొట్టుతున్నట్లుగా తలుస్తూ ఆ వ్యక్తికి కావలిసిన సహకారం అందజేస్తే నేను ఆ వ్యక్తిలోనుంచి చిరునవ్వుతో మీ వైపు చూస్తూ ఆ రూపంలో నేను సహాయంపొందినందుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటాను.

18

నీ ఆత్మజ్ఞానము పెంపొందేందుకు సర్వదా అనేక విధములుగా నీవు నా సన్నిధిని సర్వత్రా అనుభూతమవగలగాలంటే నీకు చాలా మార్గాలున్నాయి. నీవు ఆకలితో,

దాహంతో ఉన్న ఏదో ఒక జంతువుకు ప్రేమగా ఆహారం అందించి ఆదరంగా చల్లని నీరు ఇచ్చావంటే ఆ జంతువులో ఆత్మగా ఉన్న నేను చాలా ఆనందించటమే కాక నా ఆనందాన్ని మెరిసే కళ్ళతో నిన్ను చూడటం ద్వారా ప్రదర్శించడమే కాకుండా ఇంకా వాలము తిప్పటం ద్వారా మరి ఎన్నో విధాలుగా నా హర్షం వ్యక్తం చేయటం జరుగుతుంది.

19

నీవు మనసా, వాచా, కర్మణా ఏదైతే ఆలోచిస్తున్నావో, ఏ విధముగా మాట్లాడుతున్నావో, ఏ కర్మలు చేస్తున్నావో అవి అన్నియూ ఇంకా ఏవేవి మనసులోఉన్నాయో ఇంకొక వ్యక్తిని ఉద్దేశించి ఏమి సంభాషణ చేస్తున్నావో, ఏ తీరుగా ప్రవర్తిస్తున్నావో ప్రతి విషయం ఆ వ్యక్తిలో నున్న నాకు మాత్రమే చేరుతున్నాయన్న యదార్ధమును గుర్తు చేసుకుంటే నీ ఆత్మజ్ఞాన చింతనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రతి వ్యక్తికి సంబంధించిన ప్రతి విషయం నాకు కూలంకషంగా తెలిసిపోతుంది కాబట్టి నీవు నాకు ప్రీతికలిగించాలని, నాలో తుదికి ఆత్మగా లీనమవాలని అనుకుంటే ఏ వ్యక్తిలోనైనా ఉండే నన్ను బాధించకుండా ఉండవలసిఉంటుంది.

20

నేను అపరాధిలోనూ మరియూ సాధువులోనూ ఇంకా ఎవరెవరు నీపై ఆరోపణలు చేశారో మరి నీ మనసును గాయపరిచారో వారందరిలోనూ ఉన్నాను. కాబట్టి నీవు ఎవరి విషయంలోనైననూ సరే వ్యతిరేకతను చూపకుండా ఎవరితోనైననూ కూడా విరుద్ధ భావాలతో ప్రవర్తించకుండా ఉండాలని నా సర్వాంతర్యామి తత్వం నీకు స్ఫురింపజేస్తుంది. ఎందుకంటే నీవు అలా వ్యతిరేక ధోరణి కలిగిఉండి నీవు కఠినంగా పలికే పదములను కానీ నీ వ్యతిరేక భావాలను కానీ ఎవరిలోనుండి అయిననూ నేనే స్వయంగా అందుకోవలిసి ఉంటుంది.

21

నీవు నాకు తాజా ఫలాల వంటి ఉత్తమమైన ఫలాలను, తాజాగా ఉన్న కాయగూరలను, స్వచ్ఛమైన పాలు, పెరుగు వంటి పదార్ధాలను, అప్పటికప్పుడు చేసిన రొట్టెలు, అన్నం, మధురమైన మిఠాయిల వంటి రుచికరమైన ఆహారమును, చల్లని పానీయములను నేను స్వయంగా స్వీకరిస్తానని, ఆనందంగా ఆస్వాదిస్తానని వీటన్నింటితో తప్పక ప్రీతి చెందుతానన్న భావంతో సమర్పించితే నీకు ఇవి అన్నియూ ఆత్మజ్ఞానము పెంపొందేందుకు ఎంతగానో ఉపయోగపడతాయి. నిన్ను ఆరోగ్యంగా ఉంచటానికి, మానసిక వ్యాధులు గానీ, దేహ వ్యాధులు గానీ నీ దరి చేరకుండా ఉండటానికి కానీ ఇవన్నియూ నీకు శ్రేయస్కరం కాబట్టి నేను వీటిని ప్రీతికరమైనవిగా భావిస్తాను.

22

నేను ఈ జగత్తుకు అధిపతినే కాక జగన్మాయ ఆధారంగా జరిగే విశ్వసృష్టికి నేనే అధికారిగా ఉన్నాను. భగవాన్ సత్యసాయిబాబా అనే నేను భూమికి దిగి రావలసిన పరిస్థితి కలిగి భూమండలాన్ని ఉపద్రవాల నుండి కాపాడవలసిన ఈ పరిస్థితి వచ్చేంతగా ఎందువల్ల భువిపై కలుగుతున్న ఇటువంటి క్లిష్ట పరిణామాల విషయంలో ఉపేక్ష చేయవలసి వచ్చింది అని మీకు సందేహము కలిగి ఉండవచ్చును. కానీ నేను మానవులకు మనసుకు తోచినట్టు ప్రవర్తించే విధముగా స్వేచ్ఛనీయటం మూలంగా మానవులలో చాలామంది తమ స్వార్ధ ప్రయోజనాలకు నేనిచ్చిన ఈ హక్కును వినియోగించుకుని దుర్వినియోగం చేస్తున్నారు. ఈ స్వేచ్ఛను నేను మానవజాతికి అనుగ్రహించిన కారణం జ్ఞానోదయం కలిగేలా హృదయ సాధన కావిస్తూ నా గురించి శోధిస్తూ నా సన్నిధి అనుభూతమై నాలో లీనమౌతారన్న ఆకాంక్షతో మాత్రమే.

23

పరిమళాన్ని వెదజల్లే పూలలోనూ, సుగంధ ద్రవ్యాలలోనూ, ధాన్యాలలోనూ, మూలికలలోనూ, టీ, కాఫీలోనూ, అగరువత్తులలోనూ, వర్షం కురిసిన తరువాత భూమిపై వచ్చే మట్టివాసనలోనూ, అప్పుడే కోసిన గడ్డిలోనూ ఇంకా ఎన్నో ప్రకృతి వనరులలోనూ నా దివ్యత్వం నిండిఉన్నది కనుక నీవు నా దివ్యతను ఆరాధించడానికి ఇవన్నియూ నీకు ఉపయోగపడతాయి.

24

నీవు నా సన్నిధిని రాత్రి పూట ఆకాశంలో మిలమిలా మెరిసే తారల లోనుండి కురిసే కాంతులలో నుండి అనుభూతమౌతూ ఆ నక్షత్ర కాంతులను సర్వత్రా నేను అన్ని దిక్కుల లోనుండి దిగంతాల దాకా వెదజల్లుతూ ఆ కాంతి కిరణరేఖలనుండి నేను నీతో సంభాషణ జరుపుతున్నానని నీవు భావన చేస్తే నా దివ్య ప్రకృతిని, నా విశ్వరూప సౌందర్యాన్ని నీవు ఆరాధించగలుగుతావు.

25

నీవు హృదయంలో నుండి నాలో లీనం కావాలంటే ఇంకొక విధానమేమిటంటే నీవు ఎక్కడికైనా వెళుతున్నప్పుడు నీకు ఎదురయే పక్షులు కానీ, ఏ జంతువులైనను కానీ వాటన్నింటిలో ఆత్మగా ఉన్న నన్ను పలకరించటం కానీ, సంభాషించటం కానీ చేస్తూ ఉంటే నేను, నాతో పాటు ఆ పక్షులు, జంతువులు కూడా కరుణతో, ప్రేమ నిండిన పదములతో నీవు చేసే సంభాషణతో ఎంతో ఆనందించటం జరుగుతుంది.

26

మీ జ్ఞానోదయమునకు మీరు గుర్తించవలసిన ఇంకొక అంశమేమిటంటే నేను నా శక్తితో, నా చైతన్యంతో నిండిన సూర్యుని నుండి నా తేజస్సును కిరణాలుగా భూగ్రహం మీద ఉన్న ప్రాణులు సజీవంగా ఉంటూ వర్ధిల్లటానికి, వృద్ధి పొందటానికి, భువిపై సంతోషంగా మనగలగటానికి భూమి మీదకు ప్రసరింపజేస్తున్నాను. ఈ విధముగా నా తేజస్సు సృష్టి గమనానికి కారణమౌతోందని నీవు తెలుసుకొంటే ఆ భావన మీ ఆత్మను తెలుసుకోవటానికి మీకు ఎంతగానో ఉపకరిస్తుంది. మానవులు ఆత్మజ్ఞానం కోసము, ఆత్మ విముక్తి కోసము తపిస్తూ పునర్జన్మ లేకుండా హృదయంలో నుండి నాలో లీనం కావాలంటే, సూర్యబింబంలో నుండి నా శక్తి మానవ జీవులను మరలా నాలో లీనమయేలా చేయటానికి సహాయకారిగా ఉంటుంది. తమ ఏకైక గమ్యమైన నా సన్నిధిని తుదికి చేరటానికి నా సూర్యశక్తి ప్రసార భావన ఎంతో ఉపకరిస్తుంది.

27

నేను ప్రతి కీటకములోనూ ఉన్నాను. చీమలోనూ ప్రతి భూచరంలోనూ అందమైన సీతాకోకచిలక లాంటి పరిణామం చెందే జీవులలోనూ ఉన్నాను. ఏ ఏ ప్రాణులైతే ఈ సృష్టి సజావుగా సాగేలా నా ప్రణాళిక ప్రకారము పాత్రలను పోషిస్తున్నాయో, ఈ భువిపై దివ్య చైతన్యము పరిణామం చెందేలా ప్రాణికోటిని వృద్ధి కావిస్తున్నాయో ఈ పరిణామం చెందే జీవకోటి గుంచిన చింతన నీకు ఉపకరిస్తుంది.

28

నా శుద్ధ చైతన్యమునకు నీ లోని శుద్ధ చైతన్యమునకు ఏ మాత్రము భేదము లేదు అన్న విషయము నీవు గ్రహించగలిగితే ఈ ప్రజ్ఞ నీకు చాలాఉపకరిస్తుంది. ఎందుకంటే ఇవి ఒకే ఆత్మ మాధుర్యం చిందించే బిందువులు. ఒకే విధంగా రూపొందిన

అమృతమయమైన అస్థిత్వ సింధువులు. ఈ సత్యం తెలుసుకొని నీవు నా శుద్ధచైతన్యంలో లీనమైతే నీవు పరమాత్మనైన నాలో ఆత్మగా నీలో అంతకు ముందు నుండి ఉన్న శుద్ధ చైతన్యంతోనే లీనం అవగలుగుతావు. ఏకాత్మలమైన మనలోని శుద్ధ చైతన్యముతో సదా ఆత్మ పరమాత్మ అను భేదము లేకుండా మనమిరువురము శుద్ధ చైతన్యముతో సదా పరబ్రహ్మజ్యోతిగా ప్రకాశిస్తాము.

29

నీవు నీలోని శుద్ధ చైతన్యము తప్ప నీ ఆవరణగా ఉన్న ప్రతి యొక్క అస్థిత్వానికి విలువనీయకుండా ఉండటం నీకు శ్రేయస్కరం. నీ ఉనికిని తెలియజేసే ఇతర లౌకిక సంబంధమైన అంశాలను వదిలిపెట్టగలిగితే మిగిలేది నీ శుద్ధ చైతన్యంతో కూడిన అస్థిత్వమే, ఆత్మానందమే, సచ్చితానందమే. అదే నీ సత్యాత్మగా ఉన్నది. ఈ విషయమే శృతులలో ఇది కాదు, ఇది ఒక్కటే కాదు, ఇది మాత్రమే కాదు, ఈ అంశమొక్కటే కాదుఅని ఎన్నో విధములుగా వివరింపబడినది. కాబట్టి సదా నీవు ఏమై ఉన్నది, ఏమి కాకుండా ఉన్నది అన్నది మీ ఆత్మను తెలుసుకోవటానికి, పునర్జన్మ ప్రమేయం లేకుండా ఆత్మ విముక్తి కలగటానికి గుర్తు చేసుకుంటూ ఉండండి.

30

మానవులు ఆధ్యాత్మిక సాధన నుండి వైదొలగటమన్నది అంత అరుదైన విషయమేమీ కాదు. జ్ఞానోదయం కలిగించే ఆత్మ సాధనాపథాన్ని వీడిపోవటానికి ఎన్నో కారణాలు ఉంటాయి. కొన్ని కారణాలేమిటంటే వాళ్ళు వారికి ఆత్మసాధనలో త్వరగా అభివృద్ధి చెందలేకపోతున్నామని లేక సత్వరఫలితం అందుకోలేకపోతున్నామని ఇంకా సాధనలో విఫలమయ్యామని నిరాశ చెందటం. ఏమైనప్పటికీ వాళ్ళు ఇంకొక ప్రయోజనమాశించి ఆధ్యాత్మికపథాన్ని విడిచిపెట్టినా, వాళ్ళను జీవితాంతం అసంతృప్తి వెంటాడుతూ ఉండగా, ఆశించిన ఫలితాలు పొందలేకపోతారు.

31

భక్తులు ఆత్మను తెలుసుకుని ఆత్మ విముక్తి పొందే మార్గమును వీడటానికి ఇంకొక కారణం వాళ్ళకి వారి గురువుపై నమ్మకం లేకపోవటమే. తన గురువు తనకు ఆత్మజ్ఞానం ప్రసాదించలేకపోవచ్చున్న అపనమ్మకంతో ఒంటరిగా ఆత్మజ్ఞానసాధన చేసేకంటే ఆత్మసాధన వదలివేయటమే సమంజసం అని భావించి ఇంకొక విధమైన ప్రలోభానికి గురి అవుతారు. అటువంటి వారు కూడా అసంతృప్తి వెంటాడుతూ ఉండగా ఆశించిన ఫలితాలు పొందలేకపోతారు.

32

కొంతమంది భక్తులు జ్ఞానోదయపథం నుండి వైదొలగటానికి కారణం పూర్వజన్మ పాప సంస్కారములు మోసుకొని వచ్చిన భారము వలన, పూర్వపు వాసనల వలన, తమస్సు, రజస్సు విజృంభించటం వలన వాళ్ళ అంతరంగం మలినమై ఉండటమే వలన ఆత్మపథానికి చేరిననూ వాళ్ళు సఫలీకృతం కాలేక అంతరంగ చైతన్యమును శుద్ధి చేసుకోలేకపోవటంచేత వారి అంతర్గత చైతన్యాన్ని గుర్తించలేకపోతున్నారు.

33

కొంతమంది భక్తులు ఆధ్యాత్మికపథమును విడిచిపెట్టటానికి కారణం వాళ్ళు పెంపొందించుకున్న దుర్గుణాలు, సత్యమైన ఆధ్యాత్మిక లక్షణాలతో సరిపోలిస్తే ఆధిక్యతను సంతరించుకుని వాళ్ళు అభివృద్ధి చేసుకోవలసిన సుగుణాల స్థానాన్ని ఆక్రమించి వాళ్ళను బలహీనులుగా చేస్తున్నాయి. కనుక అటువంటి వారు మనసా, వాచా, కర్మణా పాటించవలసిన సత్య, ధర్మ, శాంతి, ప్రేమ, అహింసపై దృష్టి పెట్టి ఆధ్యాత్మిక మార్గములో అడుగు పెట్టవలసింది.

34

ఆధ్యాత్మిక పథం నుండి కొందరు భక్తులు వైదొలగటానికి కారణం సద్గురువు బోధలను ఆచరణలో పెట్టలేకపోవటం. వాళ్ళకి ఆత్మసాధన చేయటానికి తగిన జిజ్ఞాస లేకపోవటం, గురు ప్రబోధాలను సరిగా అర్ధము చేసుకొని, ఆచరించలేని బలహీనత, సూక్ష్మమైన ఆధ్యాత్మిక బోధనలోని అంతరార్ధమును గ్రహించలేని అశక్తత వాళ్ళని ఆచరణాత్మక సాధనవైపు దృష్టి మరలనీయకపోవటం కూడా వారిని వెనుకడుగువేసేలా చేస్తున్నాయి.

35

నేను ఆశించేది మరియు కోరుకునేదేమిటంటే ఏ కారణం వలన అయినా కూడా మీలో ఎవ్వరూ మీ సద్గురువును దైవమును అయిన నన్ను (మీ సత్యసాయిబాబాను) విడిచిపెట్టవద్దు. నేను దృఢ సంకల్పంతో ఆకాంక్షిస్తున్నది, ఇంకా ఆశిస్తున్నది నీవు నాతో చేరి ఉంటూ ఏ సందేహం లేకుండా నన్ను విశ్వసిస్తూ ఉండాలని. ఏది ఏమైనప్పటికి నేను వివరించిన సాధనా విధానములను నీవు నిజాయితీగా మనసా, వాచా, కర్మణా ఆచరణలో పెడుతున్నంతవరకు నిన్ను నేను క్రమేణా ఆత్మను తెలుసుకునేలా చేసి జ్ఞానోదయం కలిగేలా చూస్తాను.



# 5

# భగవంతుని అవ్యాజప్రేమ లక్షణాలు



1

కొందరు భక్తులు అనేక కారణాల వలన ఆధ్యాత్మిక మార్గం వదలడానికి నిర్ణయించుకుంటారు కనుక నేను ఈ క్రొత్త అంశం గురించి మీకు తెలియ చేయదలుచుకున్నాను.

2

మీరు ఎల్లప్పుడూ ఒకటి గుర్తుంచుకోండి. నేను నాకు నచ్చినప్పుడు మాత్రమే మీతో హృదయ సంభాషణ కొనసాగిస్తాను. అది కూడా మీ హృదయ పవిత్రత మీద ఆధారపడి ఉంటుంది. నేను తగిన సమయం చూసి మీకు మార్గనిర్దేశం చేస్తాను అంతేకాని ప్రతిసారి మీకు నచ్చినవిధంగా ఆత్మశోధన, బోధనలు జరగవు అని తెలియచేస్తున్నాను.

3

మీ సద్గురువు మరియు దైవంతో హృదయ సంబంధం ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలో ఇప్పుడు తెలియచేస్తున్నాను. ఆత్మ యొక్క ప్రధాన లక్షణం నిశ్శబ్దం అని మీరు గ్రహించి మీ జీవితంలో అన్నిటి కంటే నిశ్శబ్దమును ఎక్కువగా ప్రేమించడం నేర్చుకోండి.

4

నాతో హృదయ సంభాషణ చేయుటకు మీకు నిశ్శబ్దం చాలా ముఖ్యం అని మీరు తెలుసుకున్నారు కనుక తదుపరి ఏమి ప్రారంభించాలి అని ఆలోచిస్తూ ఉంటారు. నేను మొదటి అడుగు తీసుకునే వరకు మీరు ఓపికతో వేచి ఉండండి. నేను మీ విషయంలో ముందడుగు వేయటం అనేది మీ ప్రవర్తన ఆ విధంగా ఉండటానికి

కారణాలేమి ఉన్నాయో ఆ కారణాలపై ఆధారపడి ఉంటుంది. నేను వీటిని పరిగణనలోనికి తీసుకొని ఆ సందర్భానికి అనుగుణంగా స్పందించడమా లేక స్పందించకుండా ఉండటమా అన్నది నిర్ణయిస్తాను. నా చర్యలు మీ అత్యుత్తమ శ్రేయస్సును కోరిఉంటాయి కనుక మీరు పరిపూర్ణ విశ్వాసంతో నాపై నమ్మకం కలిగి ఉండి అంతా నా నిర్ణయానికి వదిలేయండి.

5

ఆత్మశోధనలో స్వీయ పరిపూర్ణత సాధించిన నా భక్తులు ప్రేమ, శాంతి మరియు ఆనందంలో కేవలం నాతో హృదయ సంబంధం నిరంతరం కలిగి ఉండాలి అని ఆశిస్తూ ఉంటారు. వారు ఎల్లప్పుడూ ఆత్మపరమాత్మ ఏకత్వ మహత్వాన్ని అనుభూతమౌతూ ఆమహాభావనలో మమేకమవడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. నాతో విలీనం కావటానికి మానసిక సంభాషణ ఒక్కటే మార్గం కాదు. అటులనే హృదయాంతరాలలో విశ్వప్రేమానుభూతిని అనుభవించడానికి ఎంతో ఆహ్లాదకర లేదా ఆనందమయ మార్గం ఇది ఒక్కటే కాదని తెలియచేస్తున్నాను. నూతనసాధనవారధిగా పరమాత్మ ఐన సత్య సాయిబాబాసన్నిధిని హృదయంలో నుండి ఆత్మగా లీనమై బ్రహ్మానుభూతిమయమవడానికి మీ సాధన బట్టి వేరు వేరు స్థాయిలు ఉన్నాయి అని తెలియచేస్తున్నాను.

6

నేను ఎల్లప్పుడూ నా భక్తుల శ్రేయస్సును అన్ని వేళలా కోరుకుంటాను కావున మీకు ఈ విషయాలు బోధించడం జరుగుతున్నది. తద్వారా మీరు నా నుంచి ఏమి ఆశించవచ్చునో తెలియపరుస్తున్నాను.

7

నా సమక్షంలో ఏ విధంగా ప్రవర్తించాలో మీరు ఇప్పటి వరకు తెలుసుకున్నారు కనుక నా నిజ స్వరూపం సూక్ష్మ శరీరం కాదు అదే విధంగా నా భౌతిక శరీరం కాదు అని మీరు గ్రహించాలి. మీరు గమనిస్తున్నారా! మీ సద్గురువు మరియు దైవం అయిన సత్యసాయిబాబావారు సూక్ష్మ శరీరం అని భావిస్తే మీరు పొరపడినట్లే. మన ఇద్దరిది ఒక్క ఆత్మ సంబంధం మాత్రమే అని మిమ్మల్ని మేల్కొలపటానికి ప్రయత్నిస్తున్నాను. మీరు ఆత్మశోధనలో పరిపూర్ణత సాధించుటకు నా బోధనపై విశ్వాసం ఉంచి ఆచరణలో పెట్టుటకు ప్రయత్నిస్తారు అని ఆశిస్తున్నాను.

8

నా సూక్ష్మ రూపం గురించి నేను మీకేమి చెప్పదలుచుకున్నానో, నా సన్నిధిలో మీరెలా ప్రవర్తించాలో ఇవన్నియూ మీరు ఇప్పటికి తెలుసుకొని ఉంటారని నా ఉద్దేశం. నేను ఇంకా మీకు చెప్పాలని అనుకున్నదేమిటంటే ఈ విశ్వంలో బిలియన్స్ కొద్దీ సూక్ష్మరూపాలు తిరుగుతూనే ఉన్నాయి. నా సూక్ష్మరూపం కూడా అందులో ఒకటి. అంతేకాక మీకు కూడా ఒక సూక్ష్మరూపం ఉన్నది. ఈ విషయం చెప్పటం వలన మీరు నా సూక్ష్మరూపం మాత్రమే ప్రత్యేకమని భావించకుండా అసలు విషయం మీరు తెలుసుకోవాలని నా ఆకాంక్ష.

9

మీకు తెలియజేయవలసినది ఇప్పటికే బోధించినా ఇంకా కేథరిన్ ద్వారా మీ ఆత్మజ్ఞాన పరిపూర్ణత గురించి మరియు బంధవిముక్తులుకావటానికి ఇంకా కొన్ని విషయాలు తెలియజేస్తాను.

10

మీకు నేను ఇచ్చిన ఆదేశాలను, నేను మీకోసం రూపొందించిన ప్రణాళికలను ఉత్సాహంతో చేపట్టే సమయం ఆసన్నమయింది. సమయం వృధా చేయడం కుదరదు. మీపై సదా ఆత్మప్రేమ ప్రదర్శిస్తూ మీ నుండి ఏమీ ఆశించకుండా అనాదిగా ఈ పరమాత్మ రూపము, ఆత్మ అయిన మీలో రూపుదిద్దిన క్షణం నుండీ నిరామయంగా నిర్మలంగా అలౌకిక వాత్సల్యంతో మిమ్మల్ని ఏ నిబంధనలు లేకుండా ప్రేమిస్తున్న మీ దైవంతో హృదయంలోనుండి ఆత్మగా లీనంకావటానికి సర్వదా మీరు ప్రయత్నించాలి.

11

మీతో నేను సంభాషిస్తూనే ఉంటున్నాను ఎందువలననగా మీ అంతరాత్మ లోతులో నాతో మోక్షపరంగా విలీనం కావాలి అనే తీవ్రమైన కోరిక అంతర్గతంగా నిక్షిప్తమై ఉన్నదని నేను గ్రహించాను కనుక నేను మీకు అవకాశమిస్తున్నాను. మనసు అందుకు సహకరించలేకపోయినా ఆ మనసును నియంత్రించటానికి తగిన శిక్షణ నిచ్చి మీ కోరికను నేరవేర్చుటకు ప్రయత్నించాలి. మీరు ముందుగా పరమాత్మనైన నాతో హృదయంలోనుండి ఆత్మగా లీనం కావటానికి ఏమి చేయాలో తెలుసుకోవాలి. మీ శ్రేయస్సు కోరి చేసే బోధనలను నిబద్ధతతో ఆచరిస్తాను అని ముందుగా సంకల్పం కావించుకోవాలి. మీ దైవంతో విలీనం అవటానికి మరియు మనసును ఆధీనంలో ఉంచుటకు కావాలసిన మార్గాలను వివరిస్తాను. మనస్సు మీకు అత్యంత సన్నిహిత మిత్రుడుగానూ మరియు ఆపదలు కలిగించే శత్రువుగా కూడా వ్యవహరించే సామర్థ్యము కలదని ముందుగా మీరు తెలుసుకోవలసిన అవసరం ఉంది. మీ ఆత్మశోధనలో పరిపూర్ణత సాధించుటకు అవరోధం కల్పించిన యెడల అది మీకు శత్రువు అని తెలుసుకోవాలి. మీరు ఈ జన్మలో ఆత్మపరిపూర్ణత సాధించటం కోసం మీ సద్గురువు, దైవం అయిన సత్యసాయిబాబా వారు కృషి చేస్తున్నారు అని మనస్సును ఒప్పించేందుకు ప్రయత్నించాలి. మీరు ఈ సందేశాలను చదివినప్పుడు మీ ధోరణి ఒక మోస్తరుగా ఉండడం నేను గమనిస్తున్నాను. మీ శ్రేయస్సు కోరి ఆత్మ పరిపూర్ణత

సాధించడం కోసం మార్గం నిర్దేశిస్తూ శాశ్వత ఆనందం ఆత్మగా అనుభవించవచ్చునని తెలియచేస్తున్నాకూడా మీలో ఉత్సాహం కనిపించటం లేదు. మీరు నా మాటలు వింటున్నా, నా బోధనలను చదువుతున్నా, నా దర్శనం చేసుకున్నా నాపై ప్రేమతో, మీ జీవితంలో అన్నింటి కన్నా నా సాంగత్యం మాత్రమే మీకుముఖ్యం అన్నట్లుగా ఉండడం లేదు. మీరు ప్రయత్నం చేసినట్లైతే ఇప్పటికే మీ హృదయంలో నివసిస్తున్న నాకు మీ దాహార్తి గురించి తెలిసేది.

12

మీ సద్గురువు మరియు దేవునితో విలీనం కావడానికి పూర్తి నిబద్ధతతో ఇంకా దృఢ సంకల్పం చేసుకోవాలని ఈ విషయమును బహిర్గతం చేస్తున్నాను. సూక్ష్మశరీరంలో ఉన్న ఈ కొద్ది కాలంలో ఎంతో ఆసక్తితో ఆత్మశోధనలో పరిపూర్ణత సాధించి, భగవంతునిలో విలీనం అవడానికి ప్రతి క్షణం ఇదే ఆలోచనలతో ప్రయత్నిస్తున్న భక్తుల కోరికలు తీర్చడానికి నా సమయం వెచ్చిస్తున్నాను అని మీకు తెలియ చేస్తున్నాను.

13

మీ స్వీయ పరిపూర్ణత మరియు విమోచనం కొరకు మీ సద్గురు దైవం అయిన సత్యసాయిబాబా వారు బోధించిన విధానాలను ఆచరణ పెట్టుటలో మీమనస్సును ఒప్పించలేకపోతే నేను మీ నుండి దూరం గావింపబడతాను. అంతే కాకుండా మీకు ఇబ్బంది కలిగించను అని మాట ఇస్తున్నాను. మీరు మీ జీవన విధానంలో ఏ మార్గానపయనించదలచుకున్నారో మీరే నిర్ణయించుకోండి. మీరు నాతో కలిసి నడుద్దామనా లేక మీ ఇష్టానుసారంగా మనసును అనుసరించాలనా! ఏవిధంగా కొనసాగించాలని అనుకున్నా మీ సద్గురువు మరియు దైవం అయిన సత్యసాయిబాబా వారు మిమ్మల్ని ఎప్పుడూ ప్రేమిస్తూ, మీ మంచికోరి ఆశీర్వదిస్తారు అని తెలియచేస్తున్నాను.

14

మీరు నా నామార్గాన్ని అనుసరించటానికి లేక మీ స్వంత మార్గంలో పయనించటానికి మీరు తీసుకోవలసిన నిర్ణయం గురించి ఎదురుచూస్తున్నాను. మీకు నచ్చిన మార్గంలో జీవితం కొనసాగించుటకు ప్రయత్నిస్తే ఒక గొప్ప అవకాశం కోల్పోయినవాళ్ళు అవుతారు. పునర్జన్మ లేకుండా ఆత్మశోధనలో పరిపూర్ణత సాధించి బంధ విముక్తులు అయ్యే అవకాశం ఎన్నో జన్మలకు గాని మళ్ళీ తిరిగిరాదు. కనుక వేరేవిధంగా ఆలోచించి స్వయంనిర్ణయం తీసుకోదలచినట్లైతే చేజిక్కిన సదవకాశం కోల్పోతారు అని తెలియచేస్తున్నాను.

15

మీకు ఆత్మ శోధనలో పరిపూర్ణత సాధించాలి అన్న కోరిక బలంగా ఉందో లేదో అని పునరాలోచించుకోవలసిన సమయం ఆసన్నమయింది. ఈనిర్ణయం మీరు మాత్రమే తీసుకొనగలరు. నేను తీసుకోవడం జరగదు ఎందువలన అనగా మీ జీవనవిధానం ఎలా ఉండాలో నిర్ణయించుకునే స్వేచ్ఛను మీకు ఇచ్చాను. ఇది మీరు గమనిస్తున్నారా? మీరు ఏమి చేయాలి అనుకుంటున్నారో! మీ స్వంత నిర్ణయాలను అంగీకరిస్తాను. మీరు జాగ్రత్తపడి త్వరగా నిర్ణయం తీసుకోండి. ఈ ఆరు సంవత్సరాలలో ఆత్మ పరిపూర్ణత సాధించుటకు చాలా తక్కువ సమయం ఉంది.

16

లార్డ్ సత్యసాయి బాబా స్పీక్స్ ఫ్రం లైట్ బాడీలో పొందుపరచిన బోధనలను, పద్ధతులను ఆచరణలో పెట్టుటకు నిర్ణయం తీసుకున్న భక్తులకు తెలియచేస్తున్నాను. మీరు మీ సాధన చెప్పిన విధంగా, యధాతథంగా పాటించిన యెడల నేను సాధనలో అడ్డుపడను. మీరు దేనికీ చింతించవలసిన అవసరం ఉండదు.

17

రాబోయే కాలంలో ప్రేమసాయి అవతారం కోసం ముద్దనహళ్ళి మరియు ప్రపంచంలో అనేక ప్రాంతాలలో మౌళిక సదుపాయాలు, కట్టడం నిర్మించడంలో నా సమయం అంతా వినియోగింపబడుతుంది. అటులనే ఆత్మశోధనలో పరిపూర్ణత సాధించడానికి, ఆత్మ విమోచనంకొరకు భక్తుల కోసం సహాయపడుతున్నాను. ఆత్మపరిపూర్ణతకు సంబంధించని విషయాలతో నా సమయమును వృధా చేయవద్దు అని తెలియచేస్తున్నాను. మీ ప్రయత్నాలు ఈ సాధన విషయంలో తీవ్రంగా ఉన్నాయో లేదో అని ఎల్లప్పుడూ గమనిస్తూనే ఉన్నాను. మీరు సరిగ్గా ఆచరించని యెడల అనేక రకాలుగా నా అసంతృప్తిని తెలియచేస్తూ ఉంటాను.

18

నేను మీ సాధనతో అసంతృప్తితో ఉన్నప్పుడు మీ స్వంత బాటకు మిమ్మల్ని వదిలి మీ నుండి దూరంగా వెళ్ళే ఆలోచన పరిగణనలోకి తీసుకున్నాను. నా నిజమైన శిష్యులపై దృష్టి సారించదలుచుకున్నాను. మీరు మంచి శిష్యులుగా ఉండదలుచుకుంటే మీరు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఈ బోధనలను ఆచరణలో పెట్టుటకు ప్రయత్నించాలి.

19

నేను మీ నుంచి చాలా ఎక్కువ ఆశిస్తున్నాను అని మీరు గనుక భావిస్తే మీరు మంచి శిష్యులుగా అర్హత కోల్పోతారు అటులనే మీరు సిద్ధం ఆయ్యే వరకు వేచి ఉండే సమయం నా దగ్గర లేదు అని వివరిస్తున్నాను.

20

నా బోధనలోని అంతరార్థం మీకు విశదపరచాను కనుక మీరు ఈ విషయం ఒకటి అర్థం చేసుకోవటానికి ప్రయత్నించాలి. ఆత్మజ్ఞాన పరిపూర్ణతసాధించగలిగేందుకు హృదయాంతరాలలోనుండి ఒక్క సద్గురువు మరియు ఆత్మజ్ఞాని మాత్రమే శిష్యులకు బోధించగలడు.

21

మీ హృదయాంతరాలలో నేను రూపొందించే మార్గ దర్శక సూత్రాల గురించి కొన్ని విషయాలు ఇక్కడ తెలియచేస్తున్నాను. మీరు తరచుగా నాఅంతర్వాణిని విని నాతో సంభాషించడం మొదలుపెడతారు. మన ఇద్దరి హృదయసంబంధం ప్రత్యేకంగా ఉంటుంది మరియు ప్రతిభక్తునికి కూడా వేరుగా ఉంటుంది. ఈ కారణంగా మన హృదయాంతర సంభాషణలను ఇతరులతో చర్చించవద్దు. వారు తప్పుగా అర్థం చేసుకొని నిరాకరించవచ్చును. ప్రతిభక్తునికి నా ఆత్మయందు సమానంగా ప్రవేశం ఉంటుంది. కనుక మన సంభాషణలను ఇతరులకు తెలియచేయవలసిన ఆవశ్యకత లేదు. వారి వారి సాధన బట్టి వారికి అంతర్వాణి వినే అవకాశం దొరుకుతుంది.

22

సృష్టికర్త అయిన భగవంతుని అవ్యాజ ప్రేమ గురించి మరియు మీరు నా నుంచి ఎట్టి షరతులూ లేని ప్రేమను ఎలా పొందవచ్చునో ఇప్పుడు తెలియచేస్తున్నాను. అవ్యాజ ప్రేమ అనగా మీరు అడిగిన కోరికలు అన్నీ నేను యధాతథంగా నీవుకోరిన విధంగా తీర్చడం కాదు అటులనే మీ సద్గురువు మరియు దైవం ఆదేశించిన వెనువెంటనే ఆచరణలో పెట్టే ఉత్తమ శిష్యులుగా మీరు ఉండాలి. ఇది మీకు అన్యాయంగా గోచరించవచ్చును. కాని మీ సద్గురువుతో సంపూర్ణ శరణాగతికి ఇది చాలా అవసరం.

23

మీ సద్గురువు మరియు దైవం అయిన సత్యసాయిబాబాని పరిపూర్ణంగా విశ్వసించకపోతే మీరు భగవంతునితో ఏకత్వం అనుభవించి వారితో విలీనం ఆయ్యే అవకాశం కోల్పోతారు. మీరు భగవంతునికి శరణాగతి చేయటం లేదు. మీరు మన ఇద్దరిఆత్మల ఏకత్వం అన్న విషయం అర్థం చేసుకొనుటకు ప్రయత్నించి నేను మీ ఈ సాధనకు సహాయపడుతున్నాను అన్న నమ్మకం కలిగి ఉండాలి.

24

భగవంతుని యొక్క అవ్యాజప్రేమ గురించి ఇప్పుడు తెలియచేస్తాను. ఇది ఈ భూప్రపంచంలో మానవులు అనుభవించే ప్రేమ వంటిది కాదు. భగవంతుని ప్రేమ తన ఉనికి కోసం ఎవరి మీదా ఆధారపడేది కాదు మరియు ప్రతిష్టకు భంగం కలిగి మారేటటువంటిది కాదు. కాబట్టి భక్తుల హృదయాంతరాలలో నా సంభాషణలు ఏ పరిస్థితులలోనూ మార్పుచెందవు మరియు ఆ హృదయ సంభాషణలు నిర్మలమైనవి. నేను మీకు ఈ విషయం వివరిస్తున్నాను కనుక ఇతరులు నా బోధనల గురించి చేసే విమర్శలు మీసద్గురువుకి ఏ మాత్రం అంటవు అని మీరు తెలుసుకోవాలి.

25

మీ సద్గురువు హృదయాంతరాలలో మీతో సంభాషిస్తూ, మీ సూక్ష్మ అహంకారం తొలగించి, సంపూర్ణ శరణాగతికి ఏ విధంగా సహాయపడుతున్నారో అవగతమవుతుంది అని మీకు ఇప్పుడు ఆశాజనకంగా ఉండవచ్చును. భగవంతుని యొక్క అవ్యాజప్రేమ గురించి ఇంకొక విషయం ఇక్కడ తెలియచేస్తున్నాను. ఇది మనస్సు మరియు మేధస్సుకు అసలు అందదు. భగవంతుని అవ్యాజప్రేమ అనుభవించితే తప్ప అర్థం అయేది కాదు. అంతేకానీ ఎవరో చెప్పిన వివరణల వలన అర్థం అయే విషయం కాదు. మీ

హృదయం నాపై పరిపూర్ణ శరణాగతితో నిండిన యెడల మీ సద్గురువు మరియు దైవం అయిన సత్యసాయిబాబా అవ్యాజ ప్రేమకు పాత్రులవుతారు.

26

భగవంతుని అవ్యాజప్రేమ మధురంగా, నిర్మలంగా మరియు నిశ్శబ్దంగా ఉంటుంది. మీరు నిరాశచెందవద్దు ఇంతేనా ఈ భగవంతుని అవ్యాజప్రేమ అనంటే అని. ఇది మీరు ఊహించినదానికంటే మీ ఆత్మకి ఎక్కువ సంతృప్తిని కలిగిస్తుంది.

27

భగవంతుని అవ్యాజప్రేమ ఎల్లప్పుడూ ఒకే విధంగా ఉంటుంది. భౌతిక ప్రేమ మాదిరి ఇది ఎప్పుడూ మార్పుచెందదు అని మీరు గుర్తించాలి. మీరు ఈ నిశ్శబ్దమైన, మధురమైన మరియు నిర్మలమైన ప్రేమను కోరకపోతే నాకు తెలియచేయండి.

28

భగవంతుని అవ్యాజప్రేమ ఎన్నటికి తరగనిది, అంతులేనిది మరియు ఎల్లప్పుడూ విస్తరిస్తూ ఉంటుంది అని తెలియచేస్తున్నాను. మీరు మీ చైతన్యం వృద్ధి చేసుకున్నట్లైతే మీరు ఈఅవ్యాజప్రేమను అనుభవించవచ్చును.

29

భగవంతుని అవ్యాజప్రేమ ఎల్లప్పుడూ స్వచ్ఛంగా, నిర్మలంగా ఆద్యంతరహితంగా ఉంటుంది. దీనిని ఎవ్వరూ మలినం గావించలేరు మరియు ఇది ఎన్నటికి తరగనిది కూడా.

30

నా ఈ బోధనలు ముగింపుకి వస్తున్నాయి కనుక కొన్నివిషయాలు ఇక్కడ ప్రస్తావిస్తున్నాను. దీని వలన మీరు భగవంతుని దగ్గరగా అనుభూతి చెంది, సంపూర్ణ శరణాగతి కోసం కృషి చేయడానికి ప్రయత్నిస్తారు అని ఆశిస్తున్నాను. మిమ్మల్ని అమితంగా ప్రేమిస్తున్నాను మరియు మీరు నా బోధనలు, మార్గ నిర్దేశాలను ఆచరణలో పెట్టి స్వీయ పరిపూర్ణత కోసం ప్రయత్నిస్తారు కావున నాకు చాలా ఆనందంగా ఉంది. మన హృదయాంతరాలలో ఆత్మ, పరమాత్మల సంగమం గురించి మరింత తెలుసుకుందాం.





# 6

# నా భక్తులతో హృదయసంబంధ బాంధవ్యం



1

ఇప్పుడు మీరు మీ సద్గురువు మరియు దైవం అయిన సత్యసాయిబాబా ద్వారా ఆత్మశోధనలో, సాధనలో ఏవిధముగా పరిపూర్ణత సాధించవచ్చునో గ్రహించగలిగినారు. అంతేకాక స్వామి సారథ్యంలో హృదయాంతరాలలో నుండి విలీనమయే విధానాల గురించి తద్వారా మోక్షం సంపాదించడం గురించి తెలుసుకున్నారు. ఇప్పుడు నేను మీ హృదయంలో ఉన్నాను కనుక తదుపరి మీరు నానుంచి ఏమి ఆశించాలో తెలియచేస్తాను. నేను భక్తులతో హృదయాంతరాలలో ఏవిధంగా సంభాషిస్తానో ఇప్పుడు వివరిస్తాను. నేను ఎప్పుడూ కాలం వృధా చేయను అనునది మీరు మొట్టమొదట గ్రహించవలసిన విషయం. నేను మీకు ఏవిషయం గురించి బోధించినా మీరు తక్షణమే ఆచరణలో పెట్టుటకు ప్రయత్నం చేయాలి. మితిమీరిన జాప్యం చేయకుండా మీ ఆత్మశోధన, సాధన కోసం ప్రయత్నం చేయాలి. నేను మీ సామర్థ్యం, నా సమయం మరియు వాక్కులకు చాలా ప్రాధాన్యత ఇస్తాను. కావున మీరు వీటిని ఎన్నడూ దుర్వినియోగం చేయవద్దు. మీరు ఇప్పటికే దశాబ్దాల కొలది కాలం వృధాచేసారు. మీ ఆత్మ సాధన పరిపూర్ణత కోసం పొందవలసిన సత్యసదృశమైన అమూల్యమైన జ్ఞానోదయాన్ని ఇప్పటివరకు సాధించలేకపోయారు అని తెలియజేస్తున్నాను.

2

కొన్నిసార్లు నాభక్తులను సరిదిద్దుటకు నిశ్శబ్దంపాటిస్తాను. ఆసమయంలో నా భక్తులు వాళ్ళు చేసిన తప్పులను గ్రహించుటకు హృదయాంతరాలలో ప్రయత్నంచేయాలి. చేసిన తప్పులను క్షమించమని వేడుకుంటూ మరలా ఇటువంటి తప్పులు జరగకుండా ఉండేటట్లు ప్రయత్నం చేయాలి. ఈవిధంగా నాభక్తులకు నాకు ఏది సంతోషం కలిగిస్తుందో, ఏది కష్టంకలిగిస్తుందో తెలియచేసి వాళ్ళు ఆత్మపరిపూర్ణత త్వరితగతిన సాధించుటకు సహాయపడతాను.

3

మీ సద్గురువు మరియు దైవం అయిన సత్యసాయిబాబావారిపట్ల మీ వైఖరి గురించి తెలియచేస్తున్నాను. నాకు మీరు చేసే ప్రతి ఆలోచన ఎరుకలోనే ఉంటుంది. అంతేకాకుండా నేను చాలా సున్నిత స్వభావం కలిగిఉంటాను. నా మార్గదర్శకత్వంపై మీరు వ్యతిరేకభావనలు కలిగి ఉండడం నాకు సంతోషం కలిగించదు. మీ వైఖరి నా పట్ల సరిగ్గాలేదని మీకు తెలియచేస్తాను. కొన్నిసమయాలలో పరిస్థితులకు అనుగుణంగా మిమ్మల్ని శిక్షించవచ్చు. మీకు నామార్గం అసాధారణంగా గోచరించవచ్చు. కానీ మీరు మానవజన్మ ఎత్తిన క్షణంనుంచి మీజీవితంలో జరిగే ప్రతిఅంశం గురించి నాకు బాగా తెలుసు. సందర్భానుసారంగా మీతప్పులను సరిచేస్తూ మీరు మీ ఆత్మపరిపూర్ణత సాధించుటకు నావైపు పయనం సాగించేటట్లు చూసుకుంటాను.

4

నేను ఉపయోగించే మరొక పద్ధతి ఏమిటంటే నేను భక్తులకు కొన్ని పనులు ఆదేశిస్తాను. కొన్నిసార్లు నేను చెప్పినట్లు జరగదు. వారునావాక్కులపై ఎంత విశ్వాసంతో ఉన్నారో తెలుసుకోవడం కోసం ఆ సమయాలలో నాభక్తులను పరీక్షలకు గురిచేస్తాను. వారు ఆత్మసాధన పరిపూర్ణతకి ఎంతవరకు కట్టుబడి విశ్వాసంతో పనిచేస్తున్నారో అందువలన అర్థం అవుతుంది.

5

నా భక్తులను గంటల కొలదీ నామస్మరణ మరియు భజనలతో కాలం గడపమని నేను విజ్ఞప్తి చేస్తూ ఉంటాను. ఈపద్ధతి మీ మనస్సు, భావోద్వేగాలు మరియు స్పృహను శుభ్రం చేయటానికి చాలా సహాయపడుతుంది. ఆత్మపరిపూర్ణతసాధనలో నాలో విలీనం అవడానికి ఇదే నా ప్రాథమిక పద్ధతి.

6

నా భక్తులు వారిజీవితంలో జరిగే ప్రతి చిన్న విషయం నుండి పెద్ద పెద్దవిషయాల వరకూ అన్నీ నాతో హృదయాంతరాలలో పంచుకొనడం అలవాటు చేసుకొనమని నొక్కి వక్కాణించి తెలియచేస్తున్నాను. మీరు ఈ విధంగా సాధన చేయని యెడల మీరు దేహాత్మభావం మరియు అహంకారం వదులుకోలేదని అర్థం.

7

మీరు అన్నివేళలా నాచైతన్యశక్తితో మమేకమైఉన్నారని మననం చేసుకుంటూ ఉండాలి. స్పృహపరంగా మనం ఇద్దరం ఒక్కటే అని మీరు గుర్తించాలి. మీరు బాహ్యప్రపంచంలో ఉన్న వస్తువులమీద దృష్టి ఉంచినచో ఆత్మపరిపూర్ణత సాధించుటకు అవకాశం ఎలా ఉంటుంది? మీరు ఆత్మ శుద్ధచైతన్యం అని గుర్తుంచుకొన్నప్పుడు మాత్రమే ఆత్మశోధన సాధనలో పరిపూర్ణులు అవుతారు.

8

మీ సద్గురువు అయిన సత్యసాయిబాబావారిని విమర్శించే స్నేహితులు మరియు బంధువుల నుంచి దూరంగా ఉండండి. వారి వాక్కు మరియు శక్తి, సంకల్పం వలన మీరు నా భాగస్వామ్యం నుంచి వేరు కావడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది. దీనివలన మీ ఆత్మపరిపూర్ణత సాధన ఆలస్యం అవుతుంది కనుక మీరు జాగరూకతతో ఉండమని హెచ్చరిస్తున్నాను.

9

నా ప్రియమ్కైన భక్తులు ఆత్మజ్ఞాన పరిపూర్ణతకోసం ఈపుస్తకం **"లార్డ్ సత్యసాయిబాబా స్పీక్స్ ఫ్రమ్ లైట్ బాడీ"** లోని బోధనలను తక్షణమే ఆచరణలో పెట్టినా చాలా తొందరగా పురోగతి సాధిస్తారు. ఈవిధంగా నాభక్తులకు ఆత్మానందం కలుగచేస్తూ ఉంటాను. ఎప్పటికప్పుడు వారు ఆధ్యాత్మిక పురోగతి సాధిస్తునప్పుడు వారు నాలో విలీనం కావడం కోసం చేస్తున్న ప్రయత్నాలకు స్పందిస్తూ ఆనందంగా వారికి ఆత్మానుభూతి కలిగిస్తాను.

10

భక్తులు వారి ప్రాపంచిక కోరికలను తీర్చమని నిరంతరం అడుగుతూనే ఉంటున్నారు. నేను భగవంతుడిని. అన్నికోరికలూ తీర్చగల సమర్థత ఉన్నప్పటికి నేను అవతరించినది మీ లౌకికమైన కోరికలు తీర్చడానికి కాదు అని అనేక సార్లు ఎరుకపర్చినప్పటికీ మీరు అర్థం చేసుకొనటం లేదు. మీరు దయ చేసి ప్రాపంచిక కోరికలు తీర్చమని అడగవద్దు.

11

మీరు అంతర్గత మరియు బహిర్గత మౌనం అలవరుచుకున్నప్పుడు నా దయకు పాత్రులవుతారు. మీరు మౌనంగా ఉన్నప్పుడు మీ హృదయాంతరాలలో నా అంతర్వాణిని వినుటకు అవకాశం ఉంటుంది. నా మార్గదర్శకత్వంతో మీరు ఆధ్యాత్మిక పురోగతి సాధించడం వీలు అవుతుంది. మీరు మౌనం పాటించకపోయినట్లయితే ఆ ధ్వనిలో నా అంతర్వాణిని వినే అవకాశం కోల్పోతారు.

12

భక్తుల ప్రతి కోరిక నాకు తెలిసినదే అయినప్పటికీ, నా భక్తులను పరిత్యజించడం అన్నది లేదు. వారి మంచి కోరి కొన్ని సందర్భాలలో అలా చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. నా బోధనలను మీరు ఆచరణలో అమలు చేసినప్పుడు ఆందోళన చెందవలసిన అవసరం లేదు.

13

లక్షలాది భక్తులు వారి ప్రార్థనల ద్వారా నా దయకు పాత్రులవుతున్నారు. భక్తుల ప్రతికోరిక తెలిసినదే అయినప్పటికీ, నేను మాత్రం ప్రేమతో కూడిన ప్రార్థనల వైపు మొగ్గుతాను అంతే కానీ స్వార్థపూరితమైన ప్రార్థనలకు కాదు. నేను వారి ప్రార్థనలకు స్పందించినట్లైతే అది వారి ఆధ్యాత్మిక పురోగతికి ఏమాత్రం ఉపయోగకరంగా ఉండదు. వారి దృష్టి అంతా లౌకిక విషయ వాసనలపైన మాత్రమే ఉంటుంది.

14

మీ ప్రార్థనలను నేను పట్టించుకుంటాను. మీలో చాలామంది భక్తులకు భగవంతుని నుంచి ఏమి ఆశించాలో తెలియదు. మీరు ఏ విధంగా ప్రార్థించాలో ఇప్పుడు తెలియచేస్తున్నాను. నాకు మీ జీవన విధానంలో జరుగుతున్న అన్నివిషయాలు తెలుసు కనుక నిజంగా మీరు సమస్యల గురించి వేడుకొనవలసిన అవసరం లేదు. ఈ విషయాలు తెలుసుకున్న భక్తులు, సమస్యల గురించి కాకుండా హృదయాంతరాలలో నా వాణిని వినుటకు ప్రయత్నిస్తూ ఉంటారు.

15

మీరు ప్రార్థన చేసే విధానం నాకు చాలా ముఖ్యం. నేను ప్రతికూల భావనలతో చేసిన ప్రార్థనలకు స్పందించను. మీరు ప్రార్థన చేసేటప్పుడు గౌరవభావం కలిగి ఉండాలి.

16

మీరు ప్రార్థన చేసినప్పుడు మనస్ఫూర్తిగా నేను మీ శ్రేయస్సు కోరి అన్ని విషయాలలో నిర్ణయం తీసుకోవాలని కోరండి. మీరు నాపై పరిపూర్ణ విశ్వాసంతో ఉన్నప్పుడు సమయానుగుణంగా మీ కోరికలను తీరుస్తాను. మీరు ఈ విధంగా ప్రార్థన చేయడం నాకు ఆనందం కలిగి స్తుందని తెలియచేస్తున్నాను.

17

నేను స్పందన లేని నిర్దయుడైన భగవంతుడిని అని మీరు భావించకూడదు. సర్వాంతర్యామిని మరియు సర్వ వ్యాపకత్వం కలిగిన నేను అతి సున్నితమైన చైతన్య శక్తిని. నేను తెలియచేసిన ఈ విషయాలను మీరు గ్రహించి మీ స్వార్ధ ప్రయోజనాలకు నా శక్తిని దుర్వినియోగపరచవద్దు అని కోరుకుంటున్నాను.

18

నా భక్తుల యొక్క ఆధాత్మిక మార్గదర్శకత్వం కోసం హృదయాంతరాలలో నా అంతర్వాణిని వినుటకు ఒక పద్ధతి తెలియచేస్తున్నాను. మీరు నిరంతరం శుద్ధచైతన్యం మరియు శక్తి అని మననం చేసుకుంటూ ఉండాలి. మనం ఇద్దరం వేరు కాము అనే

భావనలో ఉండాలి. మీరు దీనిని అనుసరించినట్లైతే విచక్షణతో సత్యం నుంచి అసత్యమును వేరు చేయగల ప్రక్రియ తెలుసుకొని ఎప్పుడూ మీరు సత్యం అన్న ఉ నికిని మర్చిపోకుండా ఉండాలి.

19

నేను ఎల్లప్పుడూ నా భక్తుల యొక్క శ్రేయస్సును కోరుతూ వారు ఇప్పటి వరకు నేర్చుకున్న ఆధ్యాత్మిక అవగాహన కోల్పోకుండా ఉండాలని ఆశిస్తాను.

20

కొన్నిసార్లు నా భక్తులను కొన్ని విషయాల మూలంగా అనగా వారి మనసులో ఉన్న ఆలోచన లేక వారు ఉపయోగించే పదజాలం దృష్టిలో ఉంచుకొని, ప్రస్తుతం ఉన్న ప్రదేశం విడిచి దూరంగా వెళ్ళమని వారి మంచికోరి ఆదేశిస్తాను. నేను వారి మదిలోమెదిలే వ్యక్తుల విషయంలో లేక వారున్నస్థలంలో వారితోపాటుఉన్న వ్యక్తుల గురించి హెచ్చరిస్తాను మీరు అత్యంత శ్రద్ధతో నా అంతర్వాణిని వినుటకు ప్రయత్నించాలి.

21

కొన్నిసార్లు నా భక్తులను కొన్ని కార్యాలు చేపట్టాలని కోరుతూ ఉంటాను. నా భక్తులు వెంటనే నా ప్రశ్నకు స్పందించినయెడల వారి నుంచి నేను ఏమి ఆశించవచ్చునో నాకు తెలుస్తుంది.

22

నేను నా భక్తులను ప్రతిసారి జరగబోయే ప్రమాదం విషయంలో హెచ్చరిస్తూ ఉంటాను. ఈవిధంగా వారు తమను తాము రక్షించుకోవడానికి మరియు

అపాయం నుండి దూరంగా వెడలిపోవటానికి అవసరమైన చర్యలను చేపట్టడానికి వీలవుతుంది.

23

కొన్నిసార్లు నా భక్తులు ఏమీ ఆశించకుండా ఉన్నప్పుడు వారు ఊహించని విధంగా ఆనందం కలిగిస్తూ వారిని ఆశ్చర్యపరుస్తాను.

24

నేను చేసే ప్రతికార్యం భక్తుల యొక్క ఆధ్యాత్మిక పురోగతికి ఉపయోగపడటానికే కానీ మరే ఇతర కారణాలవలన నేను కార్యాచరణకు పూనుకోవటం అని మీరు తెలుసుకోవలెను.

25

మీ జీవితంలో జరుగుతున్న మంచి చెడు అంతా భగవంతుడు మీ మంచి కోసమే చేస్తున్నారు అన్న భావనతో నిశ్చింతగా ఉండడం అలవరచుకొనవలెను.

26

కొందరు భక్తులు నేను వారి పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తూ వారి కోర్కెలను తీర్చకుండా అన్యాయం చేస్తున్నానని భావిస్తూ ఉంటారు. నాకు ఇది అంతయూ పూర్తిగా ఎరుక కాని నా భక్తులు నాపై పరిపూర్ణ విశ్వాసంతో నా నిర్ణయం పట్ల నమ్మకం కలిగి ఉన్న యెడల వారికి ఉపయోగకరంగా ఉంటుంది.

27

మీలో చాలామంది మీ ప్రస్తుత వర్తమాన కాలంలో, మరియు భవిష్యత్తులో అవసరాలకు తగిన ధనం లేదు అని విచారిస్తూ జీవనం గడుపుతారు. మీకు నాపై పరిపూర్ణ విశ్వాసం ఉన్నయెడల మీకు కావలసిన అవసరాలను నేను చూసుకుంటాను కనుక నిశ్చింతగా ఉండండి అని తెలియచేస్తున్నాను.

28

మీరు నా బోధనల గురించి తెలుసుకున్నారు కావున వాటిని మీ సద్గురువు, దైవం అయిన సత్యసాయిబాబా వారితో ఆత్మ శోధనలో పరిపూర్ణత సాధించడానికి ఆచరణలోపెట్టే సమయం ఆసన్నమయింది. ఇంకొక విషయం ఇక్కడ తెలియచేస్తున్నాను. మీరు హృదయపూర్వకంగా ఈ బాటలో సంచరిస్తున్నప్పుడు మీకు లౌకిక సదుపాయాల యొక్క వినియోగం పరిమితంగా ఉంటుంది. మీరు అదనంగా మోస్తున్న బరువును తొలగించుకోవడానికి ప్రయత్నించాలి. మీరు నిద్రమేల్కొన్న దగ్గర నుంచి పడుకునే సమయం వరకు మీ మనసుని తొలిచివేస్తున్న అధనపు భారమును అనగా మీ ఆస్తులు, పెట్టుబడులు, వాహనాలను తగ్గించుకోవడానికి ప్రయత్నించాలి. మీరు వీటినన్నిటిని హృదయంలో ఉంచుకోవడం వలన మీ ఆత్మశోధన ఆలస్యం అవుతుంది.

29

మీరు ఆత్మ శోధనలో పరిపూర్ణత సాధించడం వలన నాకు స్వలాభం ఎమీ జరగదు కాని మీ వలన ప్రపంచానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది అని మీరు గ్రహించడం నేర్చుకోవాలి. మీరు నా పట్ల కృతజ్ఞతతో ఉండాలి, లేని యెడల మీకోసం ఇంత పాటుపడుతున్న నా పట్ల మీ వైఖరి స్వార్ధపూరితమైనదిగా ఉందని తెలుస్తుంది.

30

ఈ పుస్తకంలో వివరించిన పద్ధతులను చదివిన తరువాత కూడా మీలో చాలా మంది భక్తులు ఆత్మ శోధన సాధన కొరకు నేను స్వయంగా పూనుకొని చేయాలని ఆశిస్తూ ఉంటారు. మీరు ఇప్పటికైన నిద్ర నుంచి మేల్కొని నేను బోదించిన విషయాలను మరింత శ్రద్ధతో ఆచరిస్తారు అని ఆశిస్తున్నాను.

31

నా భక్తులు ఆత్మశోధన పరిపూర్ణత కొరకు నా బాటన ఉండటానికి నిర్ణయించుకుంటారో లేక స్వీయంకృషితో కొనసాగించడానికి ప్రయత్నించినా, నేను ఎల్లప్పుడూ నా భక్తుల మంచిని కోరుతూ వారికి సహాయపడతాను అని తెలియచేస్తున్నాను.

32

మీ మందకొడితనాన్ని నేను సహించను. నేను ఉత్సాహపూరితమైన సంసిద్ధత, సమర్ధతకు చాలా విలువిస్తాను అంతే కాని మీ మందకొడి తత్వం కోసం నేను కాలయాపన చేయను.

33

నాకు వాతావరణ పరిస్థితులు అనగా ఎండ, వాన, చలికాలం బాధించవు అని తెలియచేస్తున్నాను. మీరు నాతో హృదయాంతరాలలో జరిపే ఆత్మసోధన, సాధన విషయంలో ఇవి నాకు ఏమాత్రం ఇబ్బంది కలిగించవు అని వివరిస్తున్నాను.

34

నేను మీకు అనేక విషయాలు ఆత్మ శోధన సాధించడానికి కావలసిన మార్గదర్శక సూత్రాలను తెలియచేసాను. మీరు వాటిని సమీక్షించుకొని, అర్ధం చేసుకొని ఆచరణలో పెట్టుటకు ప్రయత్నించాలి.

35

కొన్నిసార్లు నేను చేసే బోధనలు మీకు వెంటనే అర్థం కాకపోవచ్చు కాని అవి మీ భవిష్యత్తు అవగాహన మరియు స్వీయ పరిపూర్ణత కోసం విత్తనాలు నాటడం కోసం చేస్తున్నాను. ఈ పద్ధతులు నాప్రణాళికలో ఒక బాగం, అంతరార్థం అని మీరు తెలుసుకోవాలి.

36

నా భక్తులు అందరకీ ఒకే విధంగా చికిత్స చేయను ఎందువలన అనగా వారి పూర్వ జన్మ వాసనలు, సూక్ష్మ అహంకారం నిర్మూలించడానికి అనేక ఇతర అంశాలను కూడా పరిగణలోనికి తీసుకోవలసి వస్తుంది. అంతే కాకుండా భక్తుని యొక్క భయాలు, మానసిక భావోద్వేగ స్థితి, మరియు సున్నిత విషయాల్ని కూడా పరిగణనలోకి తీసుకొని ఆత్మశోధన సాధన వైపు వారి దృష్టిని మళ్ళించేటట్లు చేస్తాను.

37

నేను ఇప్పటికే చాలా విషయాలు తెలియచేసాను. ఇంకా బోధించవలసిన విషయాలు ఎన్నో ఉన్నాయి. నా భక్తులు నన్ను మనస్ఫూర్తిగా, నిబద్ధతతో నాతో కలిసి నడుస్తానని మాట ఇచ్చిన వారిని ఎన్నటికి ఒంటరిగా వదిలేయను.

38

నా భక్తులు బాధలను అనుభవించడం నాకు నచ్చదు. నేను వాటిని నిరోధించవచ్చును కాని వారిలో విచక్షణ కలుగజేసి ఈ ప్రస్తుత పరిస్థితులకు కారణాలు మార్చడానికి వీలుకాని పరిస్థితులలో వాటిని ఏ విధంగా భరించాలో తెలియచేస్తూ శాంతంగా ఉంటూ సంయమనం పాటిస్తూ వీటికి అతీతంగా ఉండడటం నేర్పిస్తాను.

39

ఈ అధ్యాయం ఇంక ముగించే సమయంలో మన ఇద్దరి హృదయాంతరాల యొక్క సంబంధం గురించి తెలియచేస్తాను. మీకు తెలుసా నేను భూప్రపంచం మీదనే కాకుండా ఇతర గ్రహాంతరాలలో నివసించే భక్తులకు కూడా సహాయం చేస్తున్నాను అని? నేను ఇతర పాలపుంతలలో, ఇతర సౌర వ్యవస్థలోని ఇతర గ్రహాలపై నివసిస్తున్న అనేక ఇతర జీవ రూపాల సంరక్షణ నేను చూస్తున్నాను. నేను చేస్తున్న కార్యక్రమాలను చూసి మీరు ఆశ్చర్యచకితులు కావొచ్చు. మానవులే కాకుండా కూడా విశ్వంలో ఇతర ప్రదేశాల్లో ఇతర జీవరూపాలు యొక్క సంరక్షణకు, నా పథకాలు అన్నీ కార్యరూపం దాల్చడానికి కావల్సిన గొప్ప సహాయం అనేక రూపాలలో లభిస్తుంది.

40

మీరు ఆత్మ శోధనకోసం నేను చెప్పిన బోధనలను వెనువెంటనే ఆచరణలో పెట్టడానికి ప్రయత్నించిన యెడల మీ సద్గురువు అయిన సత్యసాయిబాబా వారికి మరింత అనందం కలిగించినవారు అవుతారు మరియు మీకు గొప్ప ప్రయోజనం కలుగుతుంది.

# 7

# మీరు నాతో ఆత్మ శోధన సాధనలో
# పరిపూర్ణత సాధించడానికి
# తెలుసుకొనవలసిన విషయాలు



1

నా భక్తులతో ఏ విధంగా హృదయాంతరాలలో పనిముట్టుగా పనిచేస్తానో మీ సద్గురువు మరియు దైవం నుండి ఏమి ఆశించవచ్చునో అన్న విషయములు ఇంకా తెలియచేయవలసిన ఆవశ్యకత ఉంది. నేను ఎక్కువ కాలం సూక్ష్మ శరీరంలో ఉండను కావున ఎంతో జాగ్రత్తగా, శ్రద్ధతో నా బోధనలను ఆచరణలో పెట్టుటకు ప్రయత్నించాలి. నేను ముందుచెప్పిన విధంగా, మీ అంతర్గత మరియూ బాహ్య శుభ్రత నాకు చాలా ముఖ్యమైనవి. మీకు నాతో రోజుకు అనేక సార్లు విలీనం అయ్యే అవకాశం ఉంటుంది. కనుక మీరు ప్రతిరోజు పరిశుభ్రంగా స్నానం ఆచరించి అదే విధంగా దంతాలను సుభ్రం చేసుకొని, నోటిని దుర్గంధం లేకుండా ఉండేటట్లు చూసుకోవాలి. ఈ పద్ధతులను పాటించినట్లైతే మీరు ఆత్మ పరిపూర్ణత సాధించడానికి నన్ను స్వాగతించినట్లుగా అనుభూతి కలుగుతుంది.

2

నేను అన్నింటికీ అతీతునిగా ఉన్నప్పటికీ మీ ఆధ్యాత్మిక సాధనకి నా బోధనలు ఉపయోగపడతాయి ఎందుకంటే మీహృదయాంతరాలలో, శరీరంలో మీతో అతి సన్నిహితంగా ఉంటాను కనుక మీరు నాబోధలను, సందేశాలను ఆచరణలో పెట్టినయెడల చాలా సంతోషిస్తాను.

3

మీరు ప్రతిరోజు పరిశుభ్ర వస్త్రధారణ చేయాలి. ప్రతికూల శక్తులు మరియు ఇతర వ్యతిరేక శక్తులు శ్వాస ద్వారా కానీ ఇంకొక విధంగా కానీ మీలోకి ప్రవేశించటం వలన మీ ఆధ్యాత్మిక స్వచ్చత విషయంలో అవి జోక్యం కలుగచేసుకోవచ్చును.

4

నాకు నచ్చిన తాజా పువ్వులు మరియు మంచి సువాసన కలిగిన అగరవత్తులు మీ నివాసంలో వాడటంవలన అక్కడ నా ఉనికి ఉంటుంది.

5

పవిత్రగ్రంధాలు, దైవభజనలతో కలగలసిన సంగీతం వినిపించే భక్తిమయ వాతావరణం మరియు అనుకూలశక్తులను విరజిమ్మే స్ఫటికలు ఉంచడం వలన కలిగే ఆధ్యాత్మిక ప్రకంపనలు మీ నివాసస్థలంలో అధికంగాఉండటంవలన మీ సద్గురువు, దైవం అయిన నాతో విలీనం అవడానికి మార్గం సుగమం అవుతుంది.

6

మీరు నివసించే ప్రదేశంలో ఎప్పుడూ పవిత్రత చిందించే భక్తిమయసంగీతం మ్రోగుతూ ఉంటే ఆధ్యాత్మిక భావనల ఉనికి అక్కడ కలగటం వలన నేను అక్కడ ఎక్కువ సమయం గడపటానికి వీలు అవుతుంది.

7

మీరు ఉన్న ప్రదేశంలో ఎల్లప్పుడూ నిశ్శబ్దం పాటించడానికి ప్రయత్నించాలి. అనవసరంగా టెలివిజన్ చూస్తూ, ఇంటెర్నెట్‌లో, ఫోన్ లో గంటల తరబడి సమయాన్ని వృధా చేయడం నాకు సంతోషం కలిగించదు. మీరు సంభాషిస్తున్నప్పుడు కానీ మరియు వినే సంభాషణలలో కానీ స్వచ్ఛమైన ఆధ్యాత్మిక భావం ఉండేటట్లు చూసుకోవాలి.

8

మీరు నా బోధనలను ఆచరణలో పెడుతూ నాతో ఆత్మలో విలీనం అవడానికి ప్రయత్నిస్తే నా పరిపూర్ణ కృపకు, దయకు పాత్రులవుతారు మరియు నాకు ఆనందం కలిగించే ఈ విషయం గురించి మీకు ఇప్పటికే ఎరుకపడి ఉంటుంది.

9

నా బోధనలను అర్థం చేసుకొని ఆచరణలో పెట్టి నా అస్థిత్వము మీ హృదయాంతరాలలో సత్యం, సౌందర్యం, మంచితనం రూపంలో ఉన్నాయని అన్ని వేళలా గుర్తిస్తారు అని ఆశపడుతున్నాను.

10

నా భక్తులు కొందరికి నా గురించి వివిధ అభిప్రాయాలు ఉన్నాయి. కాని నాకు మాత్రం తెలుసు నేను ఎవరు అని? నిజానికి ఇది చాలా విచిత్రం.నా మీద కలిగిన ఈ విభిన్న అభిప్రాయాలు అన్నీకూడా వివిధ మానవ మనస్సులలో నుండి నా మీద ఉన్న అంచనాల ఫలితంగానే అని తెలిసినా కూడా నేను ఎప్పుడూ ఒకే విధంగా మార్పుచెందకుండానే ఉంటున్నాను. నా భక్తులు వారి సద్గురుదేవుని మీద తమ స్వంత ఊహాత్మక ఆలోచనలు మానుకొని, తమ స్వీయ పరిపూర్ణత కోసం, నా స్వచ్ఛమైన ఆత్మలో విలీనం అవడానికి ప్రయత్నించాలి.

11

నా భక్తులు కొందరు నా ప్రణాళికలు అన్నీ వారికి తెలిసినట్లు అందరి దగ్గర తమకు తెలిసిన పరిమిత సమాచారంతో తమ అభిప్రాయాలను వ్యక్తంచేయటం నాకు భాధను

కలిగిస్తుంది. నా గురించి గాని, నా ప్రణాళికల గురించి గాని ఆఖరి క్షణం వరకు నేను తెలియచేసేవరకు మీకు ఎరుకపడదు అని తెలుసుకొని వినయంతో మసలుకోవాలి.

12

నా భక్తులు కొందరు వీధులలో అనవసరంగా తిరుగుతూ ప్రతికూల శక్తులను ఆకర్షించి వాటిని ఇంటికి తీసుకువస్తారు. అది నాకు బాధ కలిగిస్తుంది. వారు సమయాన్ని ఈ విధంగా వృధాచేసి మళ్ళీ నాతో ఆత్మశోధన సాధనలో పాల్గొనాలనిప్రయత్నిస్తారు. మీరు ఏ వస్తువు కొనుగోలు చేయడానికి వెళ్ళారో ఆ పని పూర్తి చేసుకొని వెంటనే వెను దిరిగి వచ్చేయాలి అంతే గాని ఊరికినే వీధుల వెంట తిరగరాదు.

13

నా భక్తులు బిగ్గరగా అరుస్తూ రెస్టారెంట్స్, బహిరంగ ప్రదేశాల్లో మాట్లాడటం నాకు నిరాశకలిగిస్తుంది. మీరు ఈ పద్ధతిని విడనాడి నేను బోధించిన విధంగా సౌమ్యంగా మాట్లాడటం నేర్చుకోవాలి.

14

నా భక్తులు బయటకు వెళ్ళినప్పుడు అందరితో ఎడతెరపి లేకుండా మాట్లాడుతూనే ఉండడం నన్ను బాధిస్తుంది. మీకు ఎంతో ఆనందం కలిగించే ఈ అలవాటును మానుకోవాలి ఎందువలన అనగా ఆత్మ శోధన పరిపూర్ణత కోసం ఉపయోగించవలసిన దివ్యశక్తిని మీరు ఎంతగానో వృధాచేస్తున్నారు. అందరినీ ప్రేమించు అని నేను చెప్పే బోధనలకు వ్యతిరేకంగా ఉన్నాయి ఈ ప్రబోధాలు అని కొంత మంది శంకించవచ్చును. కాని అటువంటిది ఏమీ జరగదు అని నేను ధృవపరుస్తున్నాను. మీరు నాతో ఆత్మశోధనలో పరిపూర్ణత సాధించాలంటే మీ గురువు, దైవం అయిన సత్యసాయిబాబా

దైవశక్తిని మీ మనసులలోకి ప్రసరింపజేసుకునేలా మనసును స్వచ్ఛంగా చేసుకొని హృదయనైర్మలతతో ప్రవర్తించటం ముఖ్యము.

15

నా భక్తులు ఇంకా ధూమపానం, మద్యపానం వంటి చెడుఅలవాటులకు బానిసలుగా ఉండడం నన్ను నిరాశపరుస్తుంది. మీకు ఆత్మశోధన సాధించుదామన్న కోరిక ఉన్నట్లైతే మీరు ఈవ్యసనాలను వెంటనే వదిలేయాలి.

16

భక్తుల వస్త్రధారణ ప్రకారం వారి అంతర్గత వ్యక్తిత్వాన్ని గుర్తించవచ్చు. మీరు నిజంగా దేవుడు, దేవత లేక కృష్ణుడు అని భావించినప్పుడు మీ వస్త్రధారణ దానికి అనుగుణంగానే ఉంటుంది. నా భక్తులు కృష్ణ చైతన్యం అనుభవించాలి అనుకుంటే వారు తగిన దుస్తులు ధరించాలి.

17

నా భక్తులలో కొందరు సంబంధం లేకుండా అశ్లీల, అసభ్యకర, అభ్యంతరకర ప్రవర్తన కలిగిఉంటున్నారు. ఈ విధంగా భారతీయ సంస్కృతికి అపకీర్తిని కలుగచేస్తున్నారు. మీ ఈ ప్రవర్తన మీ గురువైన నన్ను, మిమ్మలినీ కూడా అప్రతిష్టపాలు చేస్తున్నాయి.

18

నా భక్తులు నన్ను నిరుత్సాహపరిచే ఇంకొక విషయం తెలియచేస్తున్నాను. నా భక్తులు బయట తిరిగేటప్పుడు పర స్త్రీ, పురుషులతో కనపడుతూ సంఘం దృష్టిలో

పడుతున్నారు. మీ వైవాహిక భాగస్వామితో కాక అన్యులతో బయట తిరగడం శ్రేయస్కరం కాదు.

19

రాత్రి వేళల్లో అనేక రకాల ప్రతికూల శక్తులు తిరుగుతూ ఉంటాయి. చీకటి పడిన తరువాత కూడా నా భక్తులు కారణం లేకుండా బయట తిరుగుతూ ఉంటారు. నా భక్తులు నన్ను వారి చర్యల ద్వారా ఈ విధంగా నిరుత్సాహపరుస్తూ ఉంటారు.

20

నా భక్తులు నియమాలు అన్నింటిని బాగా తెలుసుకున్నప్పటికీ ఆచరణలో పెట్టకుండా ప్రవర్తిస్తూ ఉంటారు. ఉదాహరణ: పంక్తిలో అందరూ నిలిచి ఉండగా వీరు వారి అందరి కన్నా తరువాత వచ్చి ముందుస్థానంలో వెళ్ళి నిలబడడం జరుగుతోంది. అంతే గాని పంక్తి చివరకు వెళ్ళి ధర్మబద్ధంగా నిలబడదాము అనే ఆలోచన లేకపోవడం నాకు బాధ కలిగిస్తుంది.

21

నా భక్తులు నా ఆశ్రమ పలహారశాలలో తమ భోజనాన్ని తీసుకోవడం చేసినప్పుడు పక్కనున్న స్నేహితులతోఅనర్గళంగా మాట్లాడుతూ, ఆత్మ శోధన సాధనలో భాగంగా భుజిస్తున్న ఆహారమును నాకు సమర్పించాలి అనే భావన లేకుండా తినడం నాకు బాధకలిగిస్తుంది.

22

కొందరు భక్తులు వారి ఇష్టానుసారంగా అనాగరికప్రవర్తనతో ఎదుటివారి గురించి అలోచించకుండా నడుస్తున్నప్పుడు ముందు వారిని పట్టించుకోకుండా తోసుకొని వెళ్ళడం అటులనే క్రమంగా వెళ్ళకుండా అడ్డదారిని ప్రవర్తించడం నన్ను నిరుత్సాహపరుస్తుంది.

23

కొందరు భక్తులు వారి ఇష్టానుసారంగా నేను వాళ్ళ కోరికలు తీర్చాలని ఒత్తిడి చేస్తూ లేకపోతే నా బోధనలను, మార్గదర్శకసందేశాలను ఆచరణలో పెట్టమని బెదిరించేవాళ్ళు నన్ను నొప్పించినవారుగా మిగిలిపోతారు.

24

నా భక్తులు కొందరు ఈ ప్రపంచంలో జరిగిన, జరుగుతున్న, జరగబోయే అన్నివిషయాలు మీ గురువైన సత్యసాయివలనే జరుగుతున్నాయిఅని అందరితో చెప్పడం నాకు అసంతృప్తిని కలిగిస్తుంది. ఇది పూర్తిగా జరుగుతున్న తప్పుడు ప్రచారం. దీనిని నేను ఖండిస్తున్నాను. నేను నిష్పక్షపాతంగా సాక్షీభూతునిగా మాత్రమే అన్నిటా ఉంటాను. మీరు ఈ విధమైన ప్రచారం ఆపాలని ఆశిస్తున్నాను.

25

కొత్త సృజనాత్మక ఆలోచనలు వచ్చినప్పుడు నన్ను మీరు ఎల్లప్పుడూ తలచుకొనవలెను ఎందువలన అనగా ఆ నూతన సృజనాత్మక ఆలోచనలు అన్నీ నా నుండి

ఉద్భవించినవి కనుక సర్వోత్కృష్టమైన బుద్ధి, సృజనాత్మక ఆలోచన రూపంలో మీ చుట్టూ ఎప్పుడూ నేనుఆవరించి ఉన్నాను.

26

అనంతచైతన్యం ఒక్కటే సర్వోత్కృష్టమైన సత్యం అని మీరు నా బోధనల యొక్క సారాంశమును అర్ధం చేసుకోవాలి.

27

మీరు నేను చెప్పినవి అన్నీ నమ్మనక్కరలేదు కాని మీరు నన్ను మీ సద్గురువు, దైవంగా భావించినప్పుడు మీరు నమ్మినవి ఆచరణలో పెట్టమని ఆశిస్తున్నాను.

28

నిన్ను నీవు తెలుసుకున్న తరువాత ఎవ్వరికీ ఏదీ వివరించడానికి ఉండదు ఎందువలన అంటే వేరెవరూ ఇంక లేరనే సత్యాన్ని నీవు ఆత్మ శోధన ద్వారా తెలుసుకున్నావు కనుక.

# 8

# ఆత్మశోధన సాగించటానికి
# మరిన్నిమార్గాలు



1

మిమ్మల్ని నిద్ర నుంచి మేల్కొలపడానికి నేడు ఒక కొత్త రోజు. చాలా సమయం వృధా చేస్తూ ఆధ్యాత్మిక పురోగతి లేకుండా మీరంతా ఉన్నారు. అందుకే ఆత్మ శోధన, పరిపూర్ణత, బంధ విముక్తి గురించి తెలియచేస్తున్నాను. మీరు ప్రస్తుతం నమ్ముతున్న దానికన్నా చాలా నేర్చుకోవాలి అనే సత్యాన్ని మీరు తెలుసుకోవాలి. మీ గురువు, భగవంతుడైన శ్రీ సత్యసాయిబాబా వారు ఆత్మ శోధన గురించి చేయవలసిన సాధనలు బోధించడానికి వచ్చారు అని తెలుసుకోవాలి. నిరంతరం అంతర్గత నిశ్శబ్ద అభ్యాసం లేకుండా ఆత్మశోధన జరగదు అని మీరు గ్రహించాలి. నేను చెప్పే ఈ సందేశాలను మీరు పాటిస్తే మీ లక్ష్య సాధనకు ఉపయోగపడుతుంది.

2

మీ ఆత్మసాధన యొక్క పరిపూర్ణత కోసం నేను భోదించిన విషయాలను అనుసరించండి. మీరు నిరంతరం అంతర్గత మరియు బాహ్య నిశ్శబ్ద సాధన చేయలేకపోతే,పరిపూర్ణత సాధించడానికి అవకాశం కోల్పోతారు. మీ ఆత్మశోధన కోసం ఇంకొక విషయం తెలియచేస్తున్నాను. మీరు కలిసిన ప్రతీ ఒక్కరినీ సంతోషపెట్టడానికి ప్రయత్నించవద్దు. మీరు ఈ భూప్రపంచంలోకి నాతో కలిసి సహజీవనం చేస్తూ పరిపూర్ణత సాధించడానికి వచ్చారు అంతే గాని ఇతరులు మీకు ఆత్మ శోధనలో సహాయపడరు.

3

ఇతరులు మిమ్మల్ని దేని గురించి అయినా సహాయం అడిగితే మీరు వారిని సంతోషపెట్టడం ఆపండి. ఎందువలన అంటే వారికి కూడా భగవంతుడు మీకు ఇచ్చిన శక్తినే ఇచ్చాడు. మీరు వారిని ప్రోత్సహించి వారి పనులను స్వశక్తితో వారే

చేసుకునేటట్లు చూడాలి, ఇతరుల మీద ఆధారపడకూడదు అని తెలియచేయాలి. నా భక్తులు స్వతంత్రంగా బ్రతుకుతూ, సమయాన్ని వృధా చేయకుండా ఈ పుస్తకంలో వివరించిన పద్ధతులను సాధన చేయడానికి వినియోగించాలి.

4

మీరు బాహ్య ప్రపంచంలో జరుగుతున్న పరిస్థితులపట్ల అనాసక్తి కనపరచాలి. మీరు ఇప్పటికీ బాహ్యప్రపంచంలో సంభవించే సంఘటనలు మరియు పరిస్థితులకు ప్రభావితం అవుతున్నారు. మీరు బాహ్య పరిస్థితులకు నిరాశ, కోపం, బాధతో స్పందించకూడదు. మీకు స్వేచ్ఛ ఉన్నది. మీరు మీ అంతరంగంలో నుండి నాతో విలీనం అయితే ఈ బాధలు, బయట ప్రపంచం మిమ్మల్ని బాధించవు.

5

మీరు ప్రతిరోజు ఆత్మశోధన, ఆత్మసాధన పరిపూర్ణత కోసం సహాయం చేయమని నన్నువేడుకొన్నట్లైతే, ఆర్తితో నాబోధనకోసం ఎదురుచూస్తున్నట్లయితే నా నిత్యస్మరణ మీకు చాలా సహాయకరంగా ఉంటుంది.

7

మీకు తెలిసినా మరియు తెలియకపోయినా మీ ఆత్మశోధనలో నేను సహాయం చేసినప్పటికీ కూడా మీరు ముఖ్యమైనపాత్ర వహిస్తున్నారు అయితే మీ సంపూర్ణ సహకారం, ఒప్పందం లేకపోతే ఈ ఆత్మ శోధన పరిపూర్ణం కావటం జరగదు.

8

మీ సద్గురువు, భగవంతుడు హృదయాంతరాలలోనుండి ఈ జీవితంలో ఆత్మశోధన పరిపూర్ణతకు సంబంధించిన మార్గదర్శక నిర్దేశాలు సూచిస్తున్నారు అనే భావన పరిపూర్ణంగా ఉండడం చాలా అవసరం.

9

ప్రతి స్వామి భక్తుడు ఆత్మలోనుండి నేను స్వామి నిర్దేశించిన ఆత్మశోధన సాధన కావించాలి అని కోరుకుంటాడు. కానీ ఇటువంటిసాధన జరగటం సాధ్యం కాదు. ఎందువలన అంటే ప్రతి భక్తునికీ స్వేచ్ఛని కుడా నేనే ప్రసాదించాను. వారికి ఆత్మశోధన కావాలా లేక లౌకిక విషయములు కావలెనా అని నా భక్తులు నిర్ణయించుకోవాలి.

10

ఆత్మ శోధనలో పరిపూర్ణత సాధించుటకు సత్వర మార్గాలు ఏమీ లేవు. దీని కొరకు మీరు చాలా కృషి చేయాలి.

11

ప్రతి కర్మ మీరు చేస్తున్నారు అనే భావన వదిలి, అంతా భగవంతుడు లేక దైవశక్తి వలన జరుగుతుంది అనే నమ్మకం బలీయంగా ఉంటే మీ ఆత్మశోధన సాధన త్వరితగతిన పూర్తి అవుతుంది.

12

మీ సద్గురువు, భగవంతుడైన శ్రీ సత్యసాయిబాబాకు పరిపూర్ణ శరణాగతి చేసిన యెడల మీరు చేసేప్రతి చర్య (కర్మ) కూడా నేనే చేస్తున్నాను అని మీరు తెలుసుకోవాలి.

13

మీ ఆత్మశోధన పరిపూర్ణం అయిన తర్వాత కూడా మీరు అదృశ్యం అవరు అని మీకు తెలియజేస్తున్నాను. మీరు సాక్షీభూతులుగా ఉంటూ మీ చైతన్యాన్ని ఎల్లప్పుడూ పరిశీలిస్తూ ఉంటారు.

14

మీ సామర్థ్యాలను, నైపుణ్యాలను, జ్ఞానం, ఇతర వనరులను ఉపయోగిస్తూ మీరు నాతో కలిసి పనిచేస్తూ మానవత్వాన్ని ఆత్మచైతన్యసాధస దిశగా దివ్యస్థాయికి చేర్చడానికి సహకరిస్తే బాగుంటుంది.

15

మీరు ప్రతిరోజు నిద్రించేముందు పరమాత్మ ఐన నాలో హృదయంలోనుండి ఆత్మగా లీనమవాలని ప్రార్థించుకోవాలి.

16

మీరు మీ శరీరానికి స్నానం చేసి శుభ్రపరుస్తున్నప్పుడు కూడా మీలో మరియు మిమ్మల్ని ఆవరించి ఉన్న నా విశ్వవ్యాప్త భౌతికదేహాన్ని పరిశుభ్రపరుస్తున్నాను అని

గుర్తుంచుకోవాలి ఎందుకంటే మీరు నేను వేరు కాదు. ఉన్నది ఒక్కటి మాత్రమే అనునది సత్యం.

17

మీరు నా పట్ల పరిపూర్ణ శరణాగతి చేసిన యెడల మీ అడుగులు నా అడుగులుగా, మీ చేతులు నా చేతులుగా మరియు మీ వాక్కు నా వాక్కుగా మీకు గోచరమవుతుంది.

18

మీ ప్రవర్తన సరిగ్గా ఉన్నా పద్ధతిగా లేకపోయినా నేను నా భక్తులందరిని ఒకే విధంగా ప్రేమిస్తాను. ఇది మీరు గుర్తించినయెడల మీ ఆత్మ శోధనకు సహాయకరంగా ఉంటుంది.

19

మీరు, నేను కలిసి ఈ విశ్వమును సృష్టిస్తున్నాము అని తెలుసుకోండి.

20

మీరు చేసే ప్రతి కార్యంలో ఆది నుంచి భగవంతుడు ఉన్నాడనే సత్యాన్ని మీరు గ్రహించినా, గ్రహించకపోయినా నేను గుర్తుచేస్తున్నాను.

21

మీకు నాకు మధ్య ఏమీ భేదము లేదు. నా తరపు నుంచి ఉన్న విభేదం అంతా మీ తరపు నుంచి మాత్రమే అని మీకు తెలియచేస్తున్నాను.

22

మీరు నేను ఎల్లవేళలా ఒక్కటే. కాని మీరు, భగవంతుడు వేరు అనే భావన మీరు సృష్టించుకున్నారు అని తెలియచేస్తున్నాను.

23

నన్ను మీ మనసుతో, హృదయంతో మరియు ఆత్మతో కలిసి ప్రేమించినప్పుడు, కనిపించే ఈ మీరు, నేను, మరియు ఈ ప్రపంచం మొత్తం అంతా ఒక్క ఆత్మయే అని గోచరమవుతుంది.

24

మీరు నా చేయి పట్టుకొని మీ ప్రతి దినచర్యకు పూనుకున్నట్లైతే నాతో విలీనం కావడానికి సహాయకరంగా ఉంటుంది.

25

మీరు, నేను లేకుండా యావత్ప్రపంచమే లేదని తెలుసుకోవాలి.

26

మీ హృదయాంతరాలలో నాతో మాట్లాడుతూ, అన్ని విధములా మీ మనోభావాలు పంచుకుంటూ ఉంటే మీకు ఇప్పటికన్నా నాతో చాలా దగ్గరగా ఉన్నారు అనే అనుభూతి కలుగుతుంది.

27

సేద తీర్చే చల్లని పిల్లగాలిలో ఒక అపరిచితుడు మీకు మిఠాయిని పంచినప్పుడు అందులో కూడా మీరు నన్ను సర్వత్రా గుర్తించుటకు ప్రయత్నించాలి.

28

మీ ప్రవర్తన వలన నేను అసంతృప్తితో ఉన్నట్లైతే, మీరు మీ తప్పులను సరిదిద్దుకొనుటకు ప్రయత్నించడం చాలా అవసరం.

29

ఆపద సమయంలో ఎవరైనా మిమ్మల్ని సహాయం కోరిన యెడల మీ శక్తికొలది సంపూర్ణంగా సహకరించిన మీ ఆత్మశోధనకి అది ఉపయోగపడుతుంది.

30

మీరు సేవ చేస్తున్న ప్రతి ఒక్కరిలో నన్ను చూసుకుంటూ విధేయతతో సేవ చేసినట్లైతే మీకు ఒకే దేవుడు విశ్వం అంతటా వ్యాపించి ఉన్నాడు అన్న సత్యం గోచరమవుతుంది.

31

మీరు ప్రతి నిమిషం నన్ను తలంచినట్లైతే మీకు త్వరలోనే అన్నిచోట్లా నేనే ఉన్నానని ఎరుకపడి మీ ఆత్మశోధనకి దోహదపడుతుంది.

32

మీరు ఆత్మ శోధన పరిపూర్ణత కోసం కలిసిన ప్రతి ఒక్కరినీ గౌరవిస్తే వారిలో ఉన్న నన్ను మీరు గౌరవించినట్లే.

33

ఈ విశ్వంలో అన్నిటికన్నా నేను కావాలని కోరుకోవడం చాలాముఖ్యం.

34

మీరు ప్రతి ఒక్కరి యొక్క ఉన్నతిని కోరుకున్నట్లైతే అందరిలో నివసించే నేను, ప్రతి సంఘటన వారి ద్వారా అనుభవిస్తున్నాను అనే నమ్మకం మీకు కలిగి ఉండటం వలన మీరు నాతో ఆత్మలో ఐక్యం అవడానికి సహాయకరంగా ఉంటుంది.

35

నా చైతన్యం మరియు మీ చైతన్యంలో ఎక్కడా ఏమీ వ్యత్యాసం లేదు అని మీ ఆత్మశోధన వేగవంతం చేయడం కోసం తెలియచేస్తున్నాను.

36

నేను మీ కన్నా ఏమీ వేరు కాదు కాని నా చైతన్యం చాలా విస్తారంగా వ్యాపించి ఉంది అని మీరు గ్రహించాలి. అంతే తేడా.

37

నేను భగవంతుడను మరియు నీవు కుడా భగవంతుడవని తెలుసుకోవడం మీ ఆత్మశోధన కోసం చాలా శ్రేయస్కరం.

38

విశ్వంలో ఉన్న వివిధ జీవులలో మౌళికంగా ఏమీ వ్యత్యాసం లేదని మీరు గ్రహించాలి.

39

విశ్వంలో ఉన్న వివిధ జీవుల యొక్క భౌతిక రూపం మరియు గుణాలలో మాత్రమే వ్యత్యాసం ఉంటుంది.

40

విశ్వంలో ఉన్న అన్ని జీవుల యొక్క ఏకత్వం గురించి తెలుసుకున్నప్పుడే మీ ఆత్మశోధనకు ఉపయోగపడుతుంది.

41

మీకు నా ద్వారా లభించిన అనుగ్రహాన్ని వేరేవాళ్ళకి దొరికిన అనుగ్రహంతో పోల్చి చూడకూడదు.

42

మీరు ఇప్పటివరకు నివసించిన ప్రతి స్థానంలో నేను మీతోనే ఉన్నాను అని మీరు గుర్తించినప్పుడు నా ఆత్మసన్నిధిని అనుభూతమవడం చాలా సులభం అని తెలియచేస్తున్నాను.

43

నేను ఎల్లవేళలా మీ వెంటనే మీ హెచ్చుతగ్గులు, ఆనందం దుఃఖం మరియు మీ జీవితంలో జరిగిన ప్రతి ద్వైతభావనతో అనుసంధానమైన సంఘటనలో మీతో బాటు కలిసి సంచరిస్తున్నాను అని తెలుసుకున్నప్పుడు మీకు నాతో విలీనం అవడం చాలా సులభతరం.

44

మీరు నాకు సంపూర్ణ శరణాగతి చేసినప్పుడు మిమ్మల్ని మీ జీవితంలో జరిగిన ఏ సంఘటనయూ బాధించదు అని మీరు తెలుసుకుంటే చాలా సహాయకరంగా ఉంటుంది.

45

మీ ప్రతి అడుగుజాడలో నేను ఉన్నాను అని మీరు గుర్తించగలిగితే మీరు ఆత్మపూర్వకంగా నాతో ఐక్యం అవ్వడం చాలా సులభతరం.

46

మీ బంధువులు అందరి గురించి నాకు తెలుసు. ఎందుకంటే వాళ్ళ అందరిలో ఉన్నది నేనే అని మీరు తెలుసుకుంటే అది మీకు ఉపయోగకరంగా ఉంటుంది.

47

మీ ప్రతి జన్మ యొక్క పుట్టుక, మరణ సమయంలో నేను మీతో ఉన్నాను అని మీరు తెలుసుకున్నప్పుడు మాత్రమే మీకు నాతో ఐక్యం అవ్వడం చాలా సుగమం అవుతుంది.

48

నేను మీ ఆత్మను. మీరు ఎటువంటి పనులు చేసినప్పటికీ అన్ని జన్మలలో మిమ్మల్ని ఆత్మగా ప్రేమిస్తూనే ఉన్నాను.

49

సృష్టిలో ఉన్న ప్రతి ఒక్క దానిలో ఆది నుంచి ఉన్నది నేనే గనుకనాకు తెలియనిది ఏమీ లేదని మీ ఆత్మశోధన కోసం తెలియచేస్తున్నాను.

50

మీ శరీరంలోని కణం కణంలో నేను ఉన్నాను అని తెలుసుకోవడంవలన మీ ఆత్మశోధనకి చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

51

మీరంతా ఈ అనంత విశ్వంలో ఒక అంతర్భాగమే అని తెలుసుకోవడం వలన మీ ఆత్మశోధనకి చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

52

ఎవరూ నిజానికి అపరాధి కాదన్న సత్యం తెలుసుకోవడం మీ ఆత్మ శోధనకు ఉపయోగపడుతుంది.

53

మీరు ఆత్మపరంగా నాలో ఐక్యం అవడానికి నా కొలమానం ఏ విధంగా ఉంటుంది అంటే మీలో జరుగుతున్న సత్యసాధనను, మీలో రూపు దిద్దుకుంటున్న సద్గుణ సౌందర్యమును పరిగణనలోకి తీసుకొని అర్హతను నిర్ణయించటం జరుగుతుంది తప్ప లౌకిక విషయ సంబంధిత అంశాలకు విలువనీయటం అసంభవం అని తెలియజేస్తున్నాను.

54

నీవు మట్టి, దుమ్ము నుంచి కాక నా దివ్యచైతన్యం నుంచి ఉద్భవించావు అన్ననిజం తెలుసుకోవడంవలన నీఆత్మశోధన సాధనకు ఉపయోగపడుతుంది.

55

ప్రపంచంలో ఖ్యాతి గాంచిన ప్రముఖ వ్యక్తులందరూ నా అనంత సృష్టిలోని భాగమే అని మీరు తెలుసుకుంటే అది మీ ఆత్మశోధన సాధనకి ఉపయోగపడుతుంది.

56

నా అనంతసృష్టి అంతా చాలా ఆనందంగా ఉండాలని నా కోరిక. ఎందువలన అంటే మీరు నేను కూడా ప్రేమమూర్తులమే కదా.

57

విశ్వంలోఉన్న ఏకైక బలీయమైన శక్తి నేను అని మీరు తెలుసుకున్నప్పుడు మీ ఆత్మశోధనసాధనలో చాలా ఉపయోగపడుతుంది.





# 9

# ఆత్మసాధనలో, స్వాత్మశోధనలో ఇతర భక్తులకు సహాయపడవలసిన మార్గదర్శక విధానాలు



1

మీరు ఆత్మ జ్ఞాన శోధన, సాధనలో ఈ నూతన పద్ధతులు పాటించినప్పుడు సాధనకు ఏమైనా అవాంతరాలు కలిగినప్పుడు మనస్ఫూర్తిగా నన్ను ప్రార్థించండి.

2

మీరు ఈ నూతన విధానంలో మంచి నైపుణ్యం సాధించి ఇతర భక్తులు మిమ్మల్ని ఆదర్శంగా తీసుకునేటట్లు వ్యవహరించాలని నా కోరిక.

3

మీరు ఈ నూతన సాధనా విధానాలు పాటించినప్పుడు మీ ఆత్మజ్ఞాన శోధనకు, సాధనకు సహాయం చేయుటకు నేను ఎప్పుడూ సిద్ధంగా ఉన్నానని నా భక్తులకు తెలియచేస్తున్నాను.

4

నన్ను మీ హృదయాంతరాలలో గట్టిగా బంధించినప్పుడు మరియు మీరు ఇతరులకు ఈ ప్రక్రియ నేర్పించినప్పుడు నాకు చాలా సంతోషంగా ఉంటుంది.

5

ఈ పుస్తకంలో పొందుపరచిన నూతన సాధనావిధానాలు మరియు పద్ధతుల గురించి తెలుసుకున్నవారందరూ మీ సహాయం కోరితే వారికి సహకరించడం మీ తక్షణ కర్తవ్యం.

6

మీరు నాతో హృదయంలో విలీనం అవడానికి జరిపే ధ్యాన ప్రక్రియను ఇతర ఆధ్యాత్మిక సాధకులకు బోధించడం వలన వారికి ఎంతో లాభం కలుగుతుంది.

7

మీరు నాతో హృదయంలో విలీనం అవడానికి జరిపే ధ్యాన ప్రక్రియకు ముందు 21 సార్లు **"ఓం భగవాన్ శ్రీ సత్యసాయిబాబాయ నమః"** అని జపించడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

8

మీరు రోజుకు తొమ్మిది లేదా ఎక్కువ సార్లు నాతో హృదయంలో విలీనం అవడానికి ప్రయత్నించినా త్వరితగతిన ఈ ప్రక్రియలో నైపుణ్యం సాధిస్తారు.

9

మీరు ఎప్పుడైతే నా నామస్మరణలో నిమగ్నమై నాతో విలీనం అవడానికి ప్రయత్నిస్తారో, నేను అప్పుడు మీతోనే ఉంటున్నాను అని తెలియ చేస్తున్నాను.

10

మీరు నా సారథ్యంలో ఆత్మసాక్షాత్కారం సాధించుటకు ఇంకొక విషయం తెలియచేస్తున్నాను. నా కోరిక ఒకటి మీరు సదా గుర్తుంచుకోండి. మీకు వేరే వ్యక్తిగా ఇంకొక ఉనికి లేదు ఎందుకంటే ఇక్కడ ఉన్నది నేను మాత్రమే.

11

మీరు భౌతిక శరీరం, ఆలోచనలు లేదా భావోద్వేగాలు కాదు అని గుర్తుంచుకోవాలి అన్నది నా కోరిక.

12

మీరు ఎక్కడో నివసించటం లేదు ఎందుకంటే మీరు కూడా అనంత చైతన్యంలో ఒక భాగమే కనుక అన్నిచోట్లా ఉంటారు అన్న ఈ సత్యాన్ని ఒక్కటి మనస్సునందు నిలుపుకోవాలి.

13

మీరు నా అంతర్వాణిని వినడానికి చేసే ధ్యాన ప్రక్రియను ఇతరులకు బోధించుటకు ఈ క్రింది విధానమును అవలంబించాలని నా కోరిక. నా నామం **"ఓం భగవాన్ శ్రీ సత్యసాయిబాబాయ నమః"** అని 21 సార్లు స్మరించిన తరువాత మనస్సులో నా రూపమును తలచుకొని, 5 నిమిషములు నిశ్శబ్దంగా, అంతరంగంలో అదే నామస్మరణ చేస్తూ ఉండండి. తర్వాత 2 నిమిషములు మౌనంగా కూర్చొని **"ప్రియమైన బాబా నాతో మాట్లాడండి"** అని మనసులో నుండి నాతో సంభాషించండి. ఆత్మ నుండి ఆలోచనల రూపంలో వెలువడే నా మార్గదర్శకత్వ ఆదేశాలను వినుటకు ప్రయత్నించండి. మీరు నా వాణి వినినప్పుడు, నాతో సంభాషిస్తున్నాను అని గుర్తించండి. 5 నిమిషముల ప్రక్రియ మరియు రెండు నిమిషముల ప్రక్రియను రెండుసార్లు మళ్ళీ పునరావృతం చేయండి. తర్వాత ఓం శాంతి, శాంతి, శాంతిః అని 3 సార్లు పఠిస్తూ ధ్యానంతో ముగించండి. మీరు నా నుండి అందుకున్న మార్గదర్శకత్వమును గుర్తు తెచ్చుకుంటూ కొన్ని నిమిషములు మౌనంగా ఉండండి. ఎవరో ఒకరు ఈ 2 మరియు 5 నిమిషముల ప్రక్రియ మొదలు, అంతం ఎప్పుడు అవుతుందో చెప్పడానికి నాయకత్వం వహించాలి.

14

మీరు సామూహికంగా వారానికి 3 సార్లు నేను విశదీకరించినట్లు ధ్యానం అభ్యసించాలని నా కోరిక. అందువలన మీరు త్వరితగతిన నాలో విలీనం అవడం జరుగుతుంది.

15

మీరు **"లార్డ్ సత్య సాయి స్పీక్స్ ఫ్రం లైట్ బాడి వాల్యూం 1"**లో పొందుపరచిన ఆత్మజ్ఞాన సాధనకు కావలసిన ఈ నూతన సాధనలు, పద్ధతులు పాటించడం వలన మీరు నాతో విలీనం అవడం చాలా సులభ రీతిలో జరుగుతుందన్న విషయాన్ని ఇతర భక్తులకు తెలియచేయడం వలన నాకు ఆనందం కలుగుతుంది.

16

నేను ఇక్కడ ఇంకో విషయం తెలియచేయదలచుకున్నాను. మీరు సచిత్ర ఉపమానరీతిగా బాలవికాస్ మరియు గురువికాస్ తరగతులకు ఉపయోగపడే విధంగా నీతికధలు రచించిన బాగుంటుంది అని నా అభిమతం.

17

మీరు భగవంతుని తెలుసుకున్నాను అని మరియు ఆయన పేరు సత్యసాయిబాబా అని ప్రకటించినప్పుడు నేను చాలా ఆనందిస్తాను.

18

మీరు ఎవరితోనైనా సంభాషణలో దిగినప్పుడు నా గురించి స్తుతి చేస్తుంటే మీతో పాటు ఇతరుల ఆధ్యాత్మిక ఉన్నతికి ఉపయోగపడుతుంది.

19

మీరు ప్రతీ నిమిషం నన్ను గుర్తుంచుకోవడం వలన మీ ఆధ్యాత్మికసాధన ప్రయోజనకరంగా ఉంటుంది.

20

మీరు నా దైవ సంబధమైన వ్యక్తిత్వం గురించి పరిపూర్ణంగా తెలుసుకున్నప్పుడు మాత్రమే మీ ఆత్మజ్ఞాన సాధనలో ఉపయోగపడుతుంది.

21

నన్ను మరింత దగ్గరగా అంతరంగంలో తెలుసుకోవాలన్న కోరిక బలంగాఉన్నప్పుడు అది మీ ఆత్మజ్ఞాన సాధనకు దోహదపడుతుంది.

22

మీరు ఇతరులకు ఆత్మజ్ఞాన సాధనలో సహాయం చేస్తున్నప్పుడు నీ అన్నిచర్యలలో ప్రేరణగా నేను ఉన్నానని ముందుగా తెలుసుకోవాలి.

23

మీరు పరిపూర్ణత సాధించడానికి కావలసిన ఈ నూతన విధానాలను ఇతర భక్తుల యొక్క ఆత్మశోధనకి, ఇంకా వారి ఆత్మసాక్షాత్కార సాధనకి ఉపయోగించాలి అనేది నా అభిమతం.

24

ఈ పుస్తకంలో వ్రాయబడిన చిన్నచిన్న బోధనల వలన మీరు నాతో ఆత్మ శోధన పొందడానికి కావలసిన నూతన విధానం, పద్ధతులను తెలియచేసాను. ఈ పుస్తకం ముగింపులో మీకు ఒక విషయం తెలియజేయదలచుకున్నాను. మీరు నేను చెప్పిన విధంగా కట్టుబడి, నమ్మకం సడలకుండా ప్రయత్నిస్తే నేను మీకు ఆత్మ సాక్షాత్కార సాధనకు నా వంతు సహాయం చేస్తాను. మీరు నావైపు ఒక్క అడుగు వేస్తే నేను మీ వైపు నూరు అడుగులు వేస్తాను అనిమీకు ఇంతకు ముందే తెలియచేసానుకదా. మీరు విశ్వాసంతో, హృదయపూర్వకంగా పిలిచినప్పుడు నేను మీచెంత ఎల్లవేళలా ఉన్నానుకదా? మీరు పరిపూర్ణ విశ్వాసంతో నేను చెప్పినట్లు నిజాయితీగా సాధనచేసినప్పుడు నేను మీఆత్మసాక్షాత్కారంకొరకు సహాయంచేస్తాను. దీనిని గురించి మీరు అసలు శంకించవద్దు.

25

మీరు త్వరలోనే కాథరిన్ ద్వారా నా వాక్కులు వినబోతారు అని తెలియజేస్తున్నాను. నేను రాబోయే స్వర్ణయుగం గురించి మాట్లాడదలచుకున్నాను. ఆ యుగం వచ్చినప్పుడు ఎలా అనిపిస్తుంది? మీరు ఏమి ఆశించవచ్చును మరియు అటులనే మీరు నా సంకల్పంలో ఏవిధంగా పాల్గొని సంపూర్ణ కీర్తి కలిగించవచ్చోనో తెలియచేస్తాను. ఈ భూమండలంపై స్వర్ణయుగం ప్రోత్సహించుటకోసం నాతో పాటు నా భక్తులు కూడా కలిసి పనిచేయవలసివస్తుంది.

# శ్రీమతి కేథరిన్ కపాహి గురించి కొన్నివిషయాలు

కేథరిన్ కపాహి గారికి సత్యసాయిబాబా వారి మాధ్యమంగా ఒక అరుదైన గౌరవం ఇవ్వబడినది. 2011 లో స్వామి శరీరం మహాసమాధి తదుపరి ఆమెతో అనుదినం మాట్లాడుతూ ఉండేవారు. స్వామి పలికిన దివ్యవాణిని అంతా ఆమెను రికార్డ్ చేయమన్నారు. ఫలితంగా 2011-2014 మధ్య కాలంలో స్వామి పలికిన పలుకులు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి దివ్యసందేశాలుగా వెలువడినవని గ్రహించి ఆ సమయంలో జరిగిన స్వామి సంభాషణలు సమీకరించి దేవుని తెలుసుకోవడం అనే శీర్షికతో పది భాగాలుగా శ్రీమతి కేథరిన్ కపాహి వ్రాయడం జరిగినది.

ఆగస్ట్ 2015 నుంచి డిసెంబర్ 2015 వరకు స్వామి సూచనను అనుసరించి కేథరిన్ కపాహి గారు తన ద్వారా స్వామి ప్రసాదించిన అనుగ్రహ సంభాషణను సమగ్రంగా పొందుపరిచి **"లార్డ్ శ్రీ సత్యసాయి బాబా స్పీక్స్ ఫ్రమ్ లైట్ బాడీ"** అను గ్రంథ రచన ప్రారంభించి కపాహి గారి ముఖతః స్వామి అనుగ్రహించిన సందేశ సమాహార గ్రంథహారాలుగా ఆరు పుస్తకములను రచించడం జరిగినది. స్వామి వీరిని ఈ ఆరుపుస్తకరాజాలను జోడించి ఈ ఒక్క పుస్తకంగా ప్రచురించమని ఆదేశించారు.

2012 మరియు 2014 మధ్య ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి భక్తులు స్వామి భౌతికశరీరం విడిచి పెట్టిన తరువాత విచారగ్రస్తమై తమ ప్రియతమ భగవాన్ ఓదార్పు మరియు మార్గదర్శకత్వం కోరుతూ అడిగిన ప్రశ్నలకు స్వామి ఇచ్చిన సమాధానాలు వారికి తెలియజేస్తూ కేథరిన్ ఒక మాధ్యమంగా ఉన్నారు. 1987లో ప్రశాంతి నిలయంలో స్వామిని కలుసుకున్న తరువాత, ఆమె స్వామి ప్రేరణతో తన ఆధ్యాత్మిక అనుభవాలను రెండుపుస్తకాలుగా, మరియు స్వామి బోధనలు హిందూమతము ప్రబోధించే వేద వేదాంత సారాంశమును రెండు గ్రంథాలుగా రచించడం జరిగినది. రేకీమాస్టర్‌గా ప్రవీణురాలైన తదుపరి పెరూ నుంచి ఆమడ్యూస్ వైద్యంలో మెళకువలు నేర్చి అత్యుత్తమ శిక్షణ పొందిన తర్వాత, ఆమె అనేక సంవత్సరాలు హైయ్యర్ కాన్షస్‌నెస్‌ని ప్రతిబింబించే దివ్య సమాచార దర్పణంగా ఉండేవారు.

ఆమె లిటియోస్ లైట్ ప్రీస్టెస్‌గా ఉన్నతస్థాయిలో శిక్షణ పొందిన తరువాత దేవదూతలైన ఆర్కేంజిల్ మెటాట్రాన్ మరియు ఆర్కేంజిల్ మైకేల్, లార్డ్ సదానంద, లార్డ్ మెల్చిడెసిచ్‌తో

దివ్య స్థితిలో ఆధ్యాత్మిక సమావేశములు నిర్వహించి సూక్ష్మమైన ఆత్మసిద్ధాంతాలను విశ్లేషించి ఆధ్యాత్మికపథంలో ఉన్నత శిఖరాలను చేరుటకు ప్రతిబంధకాలైన ప్రతికూలభావాలను, నెగటివ్ ఎనర్జీని మానవ దేహం నుంచి నిర్మూలించడానికి కావలసిన శిక్షణ పొందారు. కేథరిన్ 2010లో, కెనడాలోని మాంట్రియల్‌లో గురుపౌర్ణమి రోజున సమగ్ర మానవ శాస్త్రపరిరక్షణ విభాగమైన అంతర్జాతీయసంస్థ ద్వారా థెరాప్యూటిక్ కౌన్సిలింగ్ (మనోశిక్షణ ప్రక్రియ సంబందిత సమావేశాలు) అను అంశంపై పిహెచ్‌డి పట్టాను అందుకున్నారు.